# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Seventieth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 24th February, 1968

The House met at Half-past Eight of the Clock.

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### REORGANISATION OF THE PANCHAYATI RAJ ADMINISTRATION

1186—

* 3254 Q —Sri Ch Rajeshwar Rao (Sircilla) —Will the hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether it is a fact that the study team on district adminis tration appointed by the Administrative Reforms Commission of Government of India, headed by Mr Takhatmal Jain had recommended for radical reorganisation of the system and the policy of the Panchayati Raj Administration, and

(b) if so, the steps taken by the State Government to apply the said recommendations in our State ?

The Minister for Panchayat raj (Sri T Ramaswamy),—(a) No such report has been received till now

(b) Does not arise

శ్రీ పి సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) —Report రాలేదు గాని, పంచాయతీ సమితులను re-organise చేసి, అంటె కొన్ని సమితులను, తాలూకా కొక సమితిగా చేసేటటువంటి ఆలోచన ఉన్నదా?

శ్రీ టి. రామస్వామి —అటువంటి ఆలోచన ప్రస్తుతం లేదు.

శ్రీ ఆర్ మహానంద (దర్శి) —ఇటీవల ఢిల్లీ గవర్నమెంటు నుంచి ఇటువంటి సలహాలు ఏమైనా వచ్చాయా? వీటిని reorganise చేసి సమితులను తగ్గించాలనే ఉద్దేశ్యంతో

శ్రీ టి రామస్వామి·—అటువంటి suggestions ఏమీ రాలేదండి.

శ్రీ ఎ మాధవరావు (నెల్లూరు) —Administrative Reforms Commission అనేది ఒకటి appoint చేశారా?

శ్రీ టి. రామస్వామి:—Appoint చేశారు

శ్రీ ఎ మాధవరావు —చేస్తే, ఆ recommendation ఏమిటండి

శ్రీ టి. రామస్వామి —రాలేదండి మేము వ్రాశాము కూడా

శ్రీ జి బి అప్పారావు (జామి) —పోనీ, పంచాయతీ సమితులను ఎత్తివేసే ఆలోచన ఉన్నదా?

శ్రీ టి. రామస్వామి:—లేదండి

శ్రీ కె ప్రభాకరరావు —పంచాయతీ సమితులను re-organise చేసే దానికి మన గవర్నమెంటు ఏమైనా ఆలోచిస్తున్నారా?

శ్రీ టి రామస్వామి:—ఆలోచించడం లేదండి

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) —పంచాయతీ రాజ్ fail అయిందని మంత్రిగారు బహిరంగసభలో చెప్పినట్లుగా పత్రికలలో వార్తలు వచ్చినాయి. తరువాత ఈ District Development Boards కూడా పెట్టారు. ఈ పద్ధతులలో పంచాయతీ రాజ్ అవసరం కన్పించడం లేదు కదా! కనుక వాటిని రద్దు చేస్తుందా ప్రభుత్వము? దానివల్ల దుబారా తగ్గిపోతుంది.

శ్రీ టి రామస్వామి:—నేను fail అయిందని అనలేదండి అనుకొన్నంత బాగా పని చేయడం లేదని చెప్పాను వాటిని రద్దు చేయడానికి ఆలోచన లేదండి

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) —ఏమి అనుకొన్నారు. ఏమి పని చేయలేదు.

మిస్టర్ స్పీకర్:—ఇప్పుడు మనము చాలా అనుకొంటున్నాము. ఒక టి కూడా జరగడం లేదు. We want everything to be perfect. Nothing can be perfect

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—బహుశా వాళ్లు అనుకొన్నది- ఇవి elections లో బాగా ఉపయోగ పడతాయని, వాటిలో అవినీతిని బాగా పెంచుతామని బహుశా అనికొన్నారేమో బహుశా అది fail అయినదని చెంగ భయపడుతున్నారేమో. నేను అడుగుతున్నాను పంచాయతీ ఆఫీసర్లు, teachers ను శిస్తులు వసూలు చేసే దానికి ఉపయోగిస్తున్నారా అండి! కలకర్తు B D O గారు ఒక circular పంపించారు నేను అసెంబ్లీలో కూడా చదివాను.

Mr Speaker —Please put a separate question. కల్వకుర్తి గురించి అడిగితే, how can he answer పంచాయతీ రాజ్ గురించి ఒక ప్రశ్న వచ్చినప్పుడు, దాన్నిగురించి, complete గా మీ ఇష్టమువచ్చినట్లు అడుగుతామంటె ఎట్లా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలు ఈ పంచాయతీ ఆఫీసర్సు ద్వారా గ్రామ శిస్తులు వసూలు చేసేదానికి వారిని, ఉపయోగిస్తున్నారా?

శ్రీ టి రామస్వామి —లేదండి.

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) —ఇప్పుడు, కొన్ని పంచాయతీ సమితులలో staff కు జీతాలు ఇవ్వడం లేదు ఇటువంటి పరిస్థితులలో, వీటిని re-organise చేయడానికి, లేక ఉన్నవాటిని కనీసం తగ్గించడానికి, ఏ కారణాల వల్ల మీరు ఆలోచించడం లేదో చెప్తారా?

శ్రీ టి రామస్వామి —ఇప్పుడు re-organisation proposals ఏమీ లేవండి ప్రభుత్వము దగ్గర.

Sri D Venkatesam (Kuppam) –When was the Reforms Committee constructed? Who are the Members?

శ్రీ టి రామస్వామి — అది India Government వారు appoint చేసినండి Sri Thakhatmal Jain is the Chairman of the Committee, మాకు ఆ report రాలేదండి వ్రాసినామండి కాపీలు పంపమని

శ్రీ డి వెంకటేశం —Commission report అడగలేదండి దాని యొక్క members ఎవరు? వివరాలు తెలుపమని.

శ్రీ టి రామస్వామి: —ఆ members ఎవరో నాకు తెలియదండి. తక్ మల్ జైన్, వారు Chairman అని మాత్రం తెలుసు

శ్రీ కె అంజనరెడ్డి (హిందూపూర్) —నాలుగు రోజులుగా బడ్జెట్ మీద చర్చ జరుగుతున్నది Majority సభ్యులు పంచాయతీ రాజ్ fail అయి పోయింది, సమితులను re-organise చేయాలని, లేక పూర్తిగా రద్దు చేయాలనే అభిప్రాయము చెప్పుతున్నారు దానిని దృష్టిలో పెట్టుకొని సమితులను రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి. —అది వారి ఉద్దేశమండి. Fail అయిందంటు, లేదని నేను అనుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు —ఈ Administrative Reforms Committee Chairman వచ్చినప్పుడు, మరి వారి క్షేమైన Panchayat Raj functions మీద report మన Government అందజేసిందా? అందజేస్తే అది మాకు copy ఇస్తారా?

శ్రీ టి రామస్వామి —ఈ commission కు ఏమీ అందజేసినట్లు లేదు

మిస్టర్ స్పీకర్ —మీరు వారిని కలుసుకొని మీకు ఏమైనా వారు report ఇచ్చారా?

శ్రీ టి రామస్వామి. —మేము ఏమీ ఇవ్వలేదండి

శ్రీమతి ఎం కస్తూరీదేవి (గుడివాడ) —ఈ పంచాయతీ సమితులకు సరియైన డబ్బు supply చేయడం జరుగుతున్నదా?

శ్రీ టి రామస్వామి —భూమిశిస్తులో భాగమునిస్తున్నారు, 25 P per head, ఆ జనాభాను బట్టి ఇస్తున్నాము

శ్రీమతి ఎం. కస్తూరిదేవి: —వాటికి సక్రమముగా డబ్బు supply చేస్తే, వాటియొక్క కర్తవ్యాన్ని అవి సక్రమంగా నిర్వర్తించడానికి అవకాశం ఉంటుంది.

కాబట్టి ఇకముందు పంచాయితీ సమితులకు డబ్బు సరిగా supply చేయవలసిందని కోరుతున్నాను

శ్రీ టి రామస్వామి — మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడితే ఇస్తాము

శ్రీ ఎ. వాసుదేవరావు (మహబూబ్‌నగర్) — ఇప్పుడు ఉన్న పంచాయితీలను group పంచాయితీలను పునర్విభజన చేసి Executive Officers ను నియమించే ఆలోచన ఉన్నదా? ఉంటే ఎప్పట్లో ఆ Executive Officers ను యేర్పాటు చేస్తారు?

శ్రీ టి రామస్వామి — ప్రభుత్వముదగ్గర అటువంటి proposal ఉన్నదండి, అది ఆలోచనలో ఉన్నదండి. అది ఏ రూపములోకి వస్తుందో తెలియదు

శ్రీ ప్రగడ కోటయ్య — అధ్యక్షా, మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, శాసనసభలో ఎక్కువమంది సభ్యులు పంచాయితీరాజ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు అంటె, అది వారి భావన అన్నారు అంటె సభ్యుల అభిప్రాయాన్ని తీసుకోవడం అనేది మన ప్రజాస్వామికంలో లేదంటారా?

శ్రీ టి రామస్వామి :— తప్పకుండా సభ్యుల అభిప్రాయాలు తీసుకొని, ఆలోచించి, నిర్ణయం తీసుకొంటామండి

శ్రీ ఎ భగవంతరావు (కూచినపూడి) — పంచాయితీరాజ్ మీద వచ్చిన విమర్శలను, సలహాలను దృష్టిలో పెట్టుకొని దానిని review చేసి reorganise చేయడానికి high level committee ఒకటి వేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి — ప్రస్తుతం ఆ ఆలోచన లేదండి

శ్రీ జి బి అప్పారావు :— పంచాయితీ సమితులు, ఈ పంచాయితీ set up బాగా పని చేస్తున్నదని మంత్రిగారి అభిప్రాయం అనుకొంటాను. అయితే, ఇప్పుడు పంచాయితీ సమితికి ఒక జీపు సరిపోదు, ఇంకొక జీపు, 500 litres petrol provide చేయడానికి అవకాశం ఉన్నది

శ్రీ టి. రామస్వామి — లేదండి

శ్రీ టి. సి రాజన్ — ఇప్పుడు ఈ పంచాయితీ సమితులను, 2, 3 తాలూకాలను కలిపి ఒక పంచాయితీ సమితి చేయడం జరిగింది అసెంబ్లీ సభ్యులు మూడు తాలూకాలు తిరగాలంటె కష్టము కాబట్టి తాలూకాకొకటిగాని, Constituency కి ఒకటిగాని సమితులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి రామస్వామి :— అదికూడా ఆలోచిస్తాము ఇప్పుడేమీ proposal లేదు

శ్రీ మునుస్వామి — పంచాయితీ సమితులలో పని చేసే ఉపాధ్యాయులను పన్నులు collect చేయమని సమితి ఆఫీసర్లు ఆదేశాలు ఇవ్వడం అనేది మంత్రిగారికి తెలుసునా?

శ్రీ టి. రామస్వామి — అటువంటి ఆదేశాలు యిస్తే అది పొరబాటండి.

శ్రీ టి సి. రాజన్ (పలమనేరు) :— కొన్నిచోట్ల ఒక తాలూకాకు ఒక సమితి ఉంది అటువంటి సమితి ఏరియాలో కొన్ని గ్రామాలు తీసివేసి ఇంకో

తాలూకాలో ఉన్న సమితికి చేర్చి ఉన్నారా? ఆ విధంగా చేర్చిన సమితులు ఏవైనా ఉంటే తెలియజేస్తారా? ఎందుకు ఆ విధంగా చేశారు?

శ్రీ టి రామస్వామి — అవి ఏవైనా నా దృష్టికి తీసుకువస్తే చెబుతాను.

ఒక గౌరవసభ్యుడు — అధ్యక్షా, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు సమితి సమావేశాలు జరుగుతుంటే శాసన సభ్యులు ఆ సమావేశాలకు హాజరు కావటానికి అవకాశం లేకుండా ఉంది కాబట్టి ఇక్కడ సమావేశాలు జరుగుతున్నప్పుడు సమితి సమావేశాలు లేకుండా చేస్తారా?

శ్రీ టి. రామస్వామి — సాధ్యమైనంతమట్టుకు వేయవద్దని వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది.

శ్రీ కె అంజనరెడ్డి — పంచాయితీ ఎన్నికలముందు — మూడు కిలోమీటర్ల దూరం ఉండి, 500, 1000 జనాభాపైన ఉండేవాటిని సెపరేట్ పంచాయితీ చేయమంటే చేస్తామన్నారు తర్వాత రద్దు చేశారు అది మళ్ళీ చేయటానికి దృష్టిలో పెట్టుకొంటారా?

శ్రీ టి రామస్వామి — అది వేరే ప్రశ్న.

శ్రీ పి గున్నయ్య (పాతపట్టణం) — అధ్యక్షా, పాతపట్నం పంచాయితీ సమితిలో నేను మెంబర్ని. నేను శాసనసభ్యుడినిగా ఎన్నుకోబడి సంవత్సరం అయినది నేను పంచాయితీ సమితి మీటింగ్‌లకు హాజరైతే పంచాయితీ సమితి తాలూకు ఆదర్శాలు నాకు తెలుస్తాయనే ఉద్దేశ్యంతో ఇంతవరకు నా చేత ప్రమాణ స్వీకారం కూడా చేయించలేదు అది నేను మంత్రిగారికి, బి డి ఓ గారికి, కలెక్టరుగారికి వ్రాశాను ముట్టినట్లు కలెక్టరునుండి కాగితంలేదు. మంత్రిగారి దగ్గరనుండి కాగితంలేదు ఇది ఎంతవరకు ప్రజాస్వామికము? అధ్యక్షా, ప్రభుత్వంమీద తమరు గట్టి చర్య తీసుకొని నా చేత ప్రమాణ స్వీకారం చేయించే ఏర్పాటు చేయించండి.

శ్రీ టి. రామస్వామి — వేరే ప్రశ్న వేయించండి.

శ్రీ పి గున్నయ్య — నేను మంత్రిగారికి వ్రాశాను, కలెక్టరుగారికి వ్రాశాను, నన్ను ప్రజలు ఎన్నుకొని సంవత్సరం అయింది. నేను రెండుసార్లు మీటింగ్‌కు అటెండ్ అయితే నా సంతకం కూడ తీసుకోలేదు ఇదేమి ప్రజాస్వామ్యము? వారి తాలూకు ఆదర్శాలు నాకు తెలుస్తాయనే ఉద్దేశ్యంతో నన్ను మీటింగ్‌కు రానివ్వకుండా చేశారు ప్రభుత్వం దానిమీద గట్టి చర్యలు ఎందుకు తీసుకోలేదు?

శ్రీ టి రామస్వామి — అది వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ ఆర్ మహానంద — ఈ సమితులు రీ-ఆర్గనైజ్ కాకముందు లోగడ కొన్ని భవనాల నిర్మాణం ప్రారంభించారు మేజర్ భాగం పూర్తయింది. ఇంకా కొద్దిగా మిగిలి ఉంది. ఆ భవనాల నిర్మాణం పూర్తి చేయించి స్థానికంగా ఉన్న అవసరంబట్టి ఆ బిల్డింగ్స్ ట్రాన్స్‌ఫర్ చేయుటానికి పూనుకొంటారా?

శ్రీ టి రామస్వామి — అది వేరే ప్రశ్న వేస్తే చెబుతాను. ఏ సమితి ఏ బిల్డింగ్ గురించో — వారు ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ పి గున్నయ్య :— అధ్యక్షా, నేను కలెక్టరుకు, మంత్రిగారికి ఉత్తరం వ్రాశాను మంత్రిగారికి వ్రాసిన ఉత్తరం కాపీ కలెక్టర్‌కు ఇచ్చాను ఆ ఉత్తరం అందిందా? లేదా?

శ్రీ టి రామస్వామి — నేను ఇప్పుడు ఎట్లా చెప్పేది? ఈ క్వశ్చన్‌లో ఉత్తరం సంగతి లేదు. చూసి చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :—గున్నయ్యగారికి తగినటువంటి సమాధానం చెప్పకపోతే వారు కూర్చోటానికి సిద్ధంగా లేరు.

శ్రీ టి రామస్వామి — నేను చూసి, తప్పకుండా జవాబు వ్రాస్తాను

శ్రీ ప్రగడ కోటయ్య — ఈ శాసనసభ సమావేశాలు జరిగేటపుడు జిల్లా పరిషత్ పంచాయతీ సమితుల సమావేశాలు సాధ్యమైనంత మట్టుకు వేయకూడదని మంత్రిగారు ఉత్తరువు చేశారని చెబుతున్నారు సాధ్యమైనంతవరకు అంటే—వారికి తోచినట్లు మీటింగు వేసుకోవచ్చును— అనేది ప్రభుత్వ అభిప్రాయమా? లేక వారి ఉత్తరువులు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లు ఖాతరు చేయటం లేదా? మేము ఇక్కడ సమావేశంలో ఉంటున్నప్పుడు-అక్కడ వారు సమావేశం జరుపుకొంటూ మా మెంబర్‌షిప్ సీజ్ చేయించేదానికి కావలసినటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయంలో ఏమి చేశారు

శ్రీ టి రామస్వామి:—గత సెషన్‌లో దీనికి సంబంధించి కాల్ ఎటెన్షన్ మోషన్ వచ్చింది సాధ్యమైనంతమట్టుకు వేయవద్దని చెప్పాను వారు ఏమి చెబుతున్నారంటే—మేము యీ మార్చి నెలలో మీటింగ్ వేయకపోతే కొన్ని ఎమౌంట్స్ లాప్స్ అయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి మార్చి నెలలో మీటింగు వేయాలి, తప్పదు—అని వారు చెబుతున్నారు

శ్రీ ఎం. వెంకటనారాయణ (పలూరు) .— జిల్లా డెవలప్‌మెంటు కౌన్సిల్‌లో పరిషద్ ఛైర్మన్, కలెక్టరు ఇద్దరు ఉండటం తప్పు అని చెప్పాను. మా జిల్లాలో డెవలప్‌మెంట్ సమావేశం అయినట్లు ఉంది. జిల్లా మొత్తం అభివృద్ధి కార్యక్రమాలు వారికి తెలియవు. మా నియోజకవర్గంలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు వారికి చెప్పాలంటే, మేము ఇక్కడ ఉన్నప్పుడు వారు అక్కడ సమావేశం పెట్టడంవల్ల — మాకు ఆ అవకాశం లేకుండాపోతుంది. ఆ విషయంలో ప్రభుత్వం వారు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. రామస్వామి —ఇది జిల్లా డెవలప్‌మెంటు బోర్డు మీటింగు అనుకొంటాను. అదికూడ సాధ్యమైనంతమట్టుకు యీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు వేయవద్దని వ్రాస్తాను

శ్రీ కె.సి శ్రీరంగయ్యశెట్టి (సింగనమూల)·—పంచాయతీలలో, సమితులలో డబ్బు లేదని చెబుతున్నాము. బి.డి.ఒ లు జీపులు వృధాగా తిరగటానికి ఉపయోగిస్తున్నారు జీపులు వృధాగా ఉపయోగించకుండా చూస్తారా? ఆ జీపులు బందుచేయటానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి —పంచాయతీసమితిలో కార్యక్రమాలు పరిశీలించటానికి, స్కూల్స్ విజిట్ చేయటానికి జీప్స్ అవసరం ఉంటుంది కాబట్టి జీప్స్ తీసివేయవలసిన అవసరం ఉండదు

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :--అధ్యక్షా, ఇక్కడ అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పు డేఅక్కడ సమితి సమావేశాలు పెట్టటంవల్ల — మేము ఆ సమావేశాలకు వెళ్లి మాట్లాడలేక పోతున్నాము, ప్రజలకు మేలుచేయలేక పోతున్నాము. అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు సమితి, పరిషత్ మీటింగులు పెట్టకూడదని ఖచ్చితంగా ఉత్తరవులు ఇస్తారా? బి డి ఒ లు, సమితి ప్రెసిడెంట్ జీపులు వృధాగా యూజ్ చేస్తున్నారు. వారికి ఇవాళ ఉన్న పని ఏమిటి? చాలా పెట్రోలు వాడుతున్నారు ఎల్లారెడ్డినుండి సికిందాబాదుకు రోజూ జీపులో తిరుగుతూవుంటారు అక్కడ బిల్డింగ్ కట్టారు. 10 వేల రు లు ఖర్చు పెట్టారు. ఎక్కడిపని అక్కడే ఆపుచేశారు. అవి వర్షాలకు కూలిపోతు న్నాయి ఈ విధంగా డబ్బు వృధా అవుతున్నది. ఈ విషయం గురించి మంత్రిగారు చెబుతారా?

(జవాబులేదు)

శ్రీమతి ఎం కస్తూరీదేవి :—సమితి ప్రెసిడెంట్స్‌కు బి డి ఒ. లకు జీప్స్ ఏర్పాటు చేసివున్నారు. ఆ జీపులు వారేతీసుకొనే దానికంటె అక్కడి ఎం ఎల్.ఏ లకు కూడ నెలకు నాలుగైదు రోజులు ఇస్తే బాగుంటుంది. ఇప్పుడు మేము చాలా యిబ్బందిపడుతున్నాం

మిస్టర్ స్పీకర్ —బి.డి ఒ. పంచాయతీసమితి ప్రెసిడెంట్ లకే కాకుండా ఎం ఎల్.ఏ లకు కూడ ఇవ్వమంటున్నారు.

శ్రీ టి రామస్వామి.—ఆ ముగ్గురు-వారిలో వారు తేల్చుకున్నారు.

శ్రీ ఎం.చిననాగయ్య(ప్రత్తిపాడు) —పంచాయతీసమితులలో దుబారా జరుగుతున్నదనే ఉద్దేశ్యంతో-జిల్లా డెవలప్ మెంట్ బోర్డ్సు అని ఏర్పాటు చేశారు గదా, అపుడుకొన్ని సమితులలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ జరుపుతున్నారు కొన్నిసమితు లలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్‌కు ప్రిపోజల్స్ ఉన్నవి మీరు యీ సమితుల విషయంలో కొత్త నిర్ణయం తీసుకొనేవరకు ఆ బిల్డింగు కన్‌స్ట్రక్షన్ నిలుపుదల చేయటానికి ఉత్తరువులిస్తారా?

శ్రీ టి. రామస్వామి —అటువంటి ఆలోచనలేదండి.

శ్రీ పి. వెంకటరెడ్డి(కనిగిరి) — అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు సమితి సమావేశాలు జరుపకూడదని గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ పంచాయతీరాజ్ సెక్రటరీ గారు ఇచ్చినట్లులేదు మన అసెంబ్లీ మొన్న 12 వ తేదీన సమావేశమైతే, సరిగా అదే రోజున నెల్లూరుజిల్లా పరిషత్ జనరల్ బాడీ మీటింగు వేశారు మళ్లీ మనం 19 వ తేదీన సమావేశమవుతుంటే, అదే రోజున స్టాండింగు కమిటీ మీటింగు వేశారు. అది మూడవ మీటింగు కాబట్టి-మేము యీ సమావేశం వదలి తప్పనిసరిగా ఆ సమావేశానికి వెళ్లవలసివస్తుంది వారి సమావేశాలు ఒక రోజు ముందు పెట్టుకోవచ్చుగదా వారికిగట్టిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి అట్లాజరగ కుండా చేస్తారా?

శ్రీ టి. రామస్వామి —సాధ్యమైనమట్టుకు వేయవద్దని గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరిగింది. పార్లమెంటు 7 మాసాలు మీట్ అవుతుంది పార్లమెంట్

ఉన్నప్పుడు కూడ వేయవద్దని అంటే అసలు మీటింగులు వేయటానికి కష్టమయి పోతుంది.

శ్రీ పి వెంకటరెడ్డి —12 వ తేదీ మొదటి సారిగా మన అసెంబ్లీ meet అవుతూ ఉంటే అదే రోజున వేశారు ముందుగా తెలుసు గదా అసెంబ్లీ ఉండేది. అలాంటప్పుడు 11 వ తేది పెట్టుకొన్నా బాధ లేదు అదే విధంగా 19 వ తేది Standing Committee వేసుకోకపోతే 16, 17 వేసుకొన్నా బాధ లేదు. తెలిసి కూడ సెక్రటరీలు గాని, Z P Staff కాని ఖాతరు చేయడం లేదు దయచేసి గట్టిగా instructions యివ్వమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ టి రామస్వామి — ఎందుకు వేసినారో వారిని అడిగి తెలుసు కుంటాను

శ్రీ కె ప్రభాకరరావు (అమలాపురం) —వారికి చెప్పినా లాభం లేదు instructions యిచ్చినా లాభం లేదు ఇది మంచి పని అని తోస్తే సవరణ రూపంలో చట్టానికి తీసుకువస్తే తప్ప ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను

శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట) —మూడు సార్లు సమావేశానికి హాజరు కాకపోతే సభ్యుల సభ్యత్వం పోతుంది అట్లా పోకుండా మంత్రిగారు చట్టానికి సవరణ తెస్తారా ?

శ్రీ టి. రామస్వామి —అటువంటి సవరణ తీసుకురావాలనే ఉద్దేశ్యం లేదు.

ఒక గౌరవ సభ్యుడు — పార్వతీపురం సమితి అధ్యక్షులు M L A లు M. L C లు స్థాయీ సంఘాలలో పాల్గొనడానికి వీలులేదని notice యిచ్చి ఉన్నారు. అది ఎంతవరకు నిజం ?

శ్రీ టి రామస్వామి —ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు. Notice యిస్తే enquire చేస్తాము.

శ్రీ ప్రగడ కోటయ్య —ఇక్కడ శాసన సభ సమావేశాలు జరుగుతూ ఉండగా పంచాయితీ సమితి సమావేశాలు నిలుపుదల చేయడానికి మంత్రిగారికి ఉద్దేశ్యం లేదు. మూడు సమావేశాలకు హాజరు కాకపోతే సభ్యత్వం పోకుండా, Continue కావడానికి చట్టంలో మార్పు చేయడానికి ఉద్దేశ్యం లేదు అంటే ఈ శాసన సభా సభ్యులు పంచాయితీ సమితులలో పాల్గొన కూడదనేది పరోక్షంగా ఈ ప్రభుత్వం తాలూకు అభిప్రాయమా ?

శ్రీ టి రామస్వామి —అ ఉద్దేశ్యం కాదు. 6 మాసాలలో మూడు మీటింగులకు attend అవకపోతే cease అవుతారు. ఒక meeting కు attend కాకపోతే cease అవరు మార్చి నెలలో మేము meeting వేయాలి అని వారు చెపుతున్నారు. అందుచేత ఈ విధంగా amendment తీసుకురావడానికి అవకాశం లేదు అని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య —క్రిందటి జూలైలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. తిరిగి యిక్కడ శాసన సభ సమావేశం అయిన తరువాత ఒక సమావేశం ఏర్పాటు చేశారు. మళ్ళీ రేపు మార్చి ఆఖరులోగా ఒక సమావేశం

ఏర్పాటు చేస్తారు. కాబట్టి మూడు సమావేశాలలో సభ్యుడు హాజరు కావడానికి వీలులేదు

ఒక గౌరవ సభ్యుడు -- Assembly సమావేశం ఫలాన తేదీన అని paper లో ప్రకటించిన తరువాత కూడ వారు యిటువంటి ఏర్పాట్లు చేయడం ఏమిటో నాకు అర్థం కాకుండా ఉన్నది మా సమితిలో ముగ్గురు M L A లము ఉన్నాము ముగ్గురము ఒక్కడే ఉన్నాము. ఈ పరిస్థితులలో యిప్పుడు సమితి meeting పెట్టారు -ది ఎటువంటి అన్యాయాక్రాంతమో మీరు బాగా ఆలోచించండి. మేము ఉంటే వారు చేసే పనులకు అడ్డు వస్తామనే ఉద్దేశ్యంతోనే ఆ పని చేశారు గాని మరొకటి కాదని తెలియచేస్తున్నాను

శ్రీ టి రామస్వామి --అటువంటిది ఏదైన నా దృష్టికి తెస్తే, ఎందుకు చేశారో చెప్పకుండా వారిని అడుగుతాము.

శ్రీ ప్రగడ కోటయ్య :--అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము వ్రాశాము వ్రాసిన తరువాత మీటింగులు అయిపోయిన తరువాత ఒక reference వస్తుంది. వెనుక టి circular జారీ చేస్తూ సాధ్యమైనంతవరకు మీటింగులు వేయకూడదు అని సమితి వాళ్ళకు మేము ఉత్తరువులు జారీ చేశాము అని ఆ సెక్రటరీగారు నెల రోజులకు ఒక సమాధానం పంపిస్తారు.

శ్రీ పి. గున్నయ్య --- మంత్రులు దృష్టికి తేవాలి, దృష్టికి తేవాలి అంటారు ఇది శాసన సభ. ఎన్నో గ్రామలు పడి లక్షా 50 వేల మందితో ఎన్నుకోబడి వస్తున్నాము నేను చెప్పిన మాటను గుర్తు పెట్టుకొని, note చేసుకొని ఆ పని జరిగిందా లేదా అని మంత్రిగారు కనుక్కోవాలి గాని వేరే ఒక కాగితం మీద యిదంతా వ్రాసి. మళ్ళీ అయిదు రూపాయలు taxi కట్టుకొని వెళ్ళి వారితో చెప్పమంటారా లేక House లో చెప్పినటువంటిది నిజమైన మాట అని వారి మీద గట్టి చర్య తీసుకుంటారా ? లేనప్పుడు House లో ఎందుకు చెప్పడం ?

శ్రీ టి రామస్వామి --- Enquiry చేసి అవసరం అయితే చర్య తీసుకుంటాము

ఒక గౌరవ సభ్యుడు ---నా ప్రశ్నకు సమాధానం రాలేదు. శాసన సభ్యులు స్థానిక సంస్థలలో పాల్గొనాలా. పాల్గొన కూడదా అని ప్రశ్న. సమితి ప్రెసిడెంటు పాల్గొన కూడదు అని చెపుతున్నారు. అది మంత్రిగారు తెలవిస్తారా ?

శ్రీ టి. రామస్వామి ---అది వేరే ప్రశ్న వేస్తే చెపుతాను. ఇది ఏదో report ను గురించిన ప్రశ్న.

శ్రీ జి వి. అప్పారావు ---పార్వతీపురం సమితి ప్రెసిడెంటు శాసన సభ్యులు సమావేశంలో పాల్గొనడానికి వీలులేదని తాఖీదు పంపించారట అది మీ శాసనంలో ఉన్నదా లేదా ? దయచేసి తెలవివ్వండి. దానికి వేరే ప్రశ్న ఎందుకు ?

శ్రీ టి. రామస్వామి — శాసనం చెపుతాను శాసనం అంతా నా బుర్రలో ఉన్నది అంటారా ?

శ్రీ వి బి అప్పారావు — శాసనం కూడ తెలియదా మంత్రిగారికి. మంత్రిగారు తయారు చేసిన శాసనం మంత్రిగారికే తెలియదా ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) — సభ్యులంతా పంచాయతీరాజ్ లో పెడుతున్న డబ్బుఅంతా దుర్వినియోగం అంటున్నారు. అటువంటి పరిస్థితులలో మేము ఎన్నికైన ప్రతినిధులము ఉన్నాము 3, 4 వేల vehicles గవర్నమెంటులో ఉన్నాయిగదా, 100 కి ఒక vehicle తీసి ఒక్కొక్క సభ్యునికి యిస్తే అది దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అవుతుందని భావిస్తున్నాను ఇది ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

మిస్టర్ స్పీకర్ — పంచాయతీరాజ్ లో ఖర్చుపెట్టే డబ్బు అంతా మీకు అందచేస్తే మీరు ఖర్చు పెడతారనా చెప్పేది వాళ్ళ ద్వారా wastage కాకుండా మీ ద్వారా wastage కానివ్వండి అనా మీరు చెప్పేది ?

శ్రీ పి. గోవర్ధన రెడ్డి — మాది ఎట్లా wastage అవుతుంది మేము ప్రజలతో ఎన్నుకోబడ్డాము కాబట్టి ప్రజలదాకా చేరడానికైనా అవకాశం కల్పిస్తారా అని అడుగుతున్నాను

శ్రీ టి రామస్వామి — దానికి సమాధానం చెప్పనక్కరలేదు

ఒక గౌరవసభ్యుడు — నరిసీపట్నం సమితిలో 29 వ తేదీ జరగబోయే meeting ను ఆపుదల చేయించడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా ?

శ్రీ టి రామస్వామి : — ఆపుచేయడానికి ప్రభుత్వానికి అధికారం లేదు

శ్రీ ఆర్. మహానంద — Non-Official Chairman గా ఉన్నటువంటి వారు నెలకు ఒకసారి రెండుసార్లు meeting జరపక పోతే disqualification అన్నారు చట్టాన్ని మార్చడానికి వీలులేదు అంటున్నారు Standing Committees, Ex-officio Chairman గా ఉన్న దానిలో కూడ వీలు ఉన్నంత వరకు యిలాంటి యిబ్బందులు లేకుండా postpone చేయమనే దానిని. Collector కూడ ఖాతరు చేయకుండా గవర్నమెంటు ఉత్తరువు ఉంటున్నది, కారణం ఏమిటి ? దీని మీద ఏమైన చర్య తీసుకుంటారా ?

శ్రీ టి రామస్వామి — ఖాతరు చేయక పోవడం కాదు. డబ్బు lapse అయ్యేటప్పుడు మాత్రమే meeting వేస్తున్నాము సాధారణంగా వేయడం లేదని చెపుతున్నారు. దానికి విరుద్ధంగా వేస్తే మా దృష్టికి తీసుకురండి. తప్పకుండా action తీసుకోవాలంటే తీసుకుంటాము

శ్రీ ఆర్ మహానంద — ఎన్ని సార్లు తీసుకు వచ్చినా ఫలితం లేకుండా పోయింది lapse అయ్యేటటువంటి పరిస్థితిలో మార్చిలో జరిగేటటువంటి దానికి exception తమరు చెపితే చెప్పవచ్చుగాని మిగతా 11 మాసాల స్థితి ఏమిటి అనే విషయం మంత్రిగారు తెలవిస్తారా ?

శ్రీ టి రామస్వామి —ఆ instruction యివ్వడం జరిగింది సాధారణంగా వేయవద్దు, ఏదైన extraordinary గా ఉంటే వేయమని instructions యివ్వడం జరిగింది దానికి విరుద్ధంగా ఏదైన వేసినట్లయితే నా దృష్టికి తీసుకువస్తే ఎందుకు వేసినారు అని అడిగి action తీసుకుంటాము

శ్రీ వి సి కేశవరావు —ఇక్కడ సభ్యులు అనేకసార్లు ఈ department సరిగా పని చేయడం లేదని చెప్పారు. అదే మంత్రిగారు public meeting లో Panchayati Raj పని చేయడం లేదని చెప్పారు. అటువంటప్పుడు ఈ department ను పూర్తిగా ఎత్తివేయడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు

శ్రీ టి రామస్వామి —ఆ ప్రశ్నకు మొట్టమొదట సమాధానం చెప్పినాను. మనం ఆశించిన విధంగా లేదని చెప్పినాను అంతేగాని ఏమి పని చేయడం లేదని చెప్పలేదు

శ్రీమతి ఎం కస్తూరిదేవి —పంచాయతి సమితి ప్రెసిడెంటుల గురించి 'సిలువుదోపిడి' అనే picture లో చాల అగౌరవంగా చూపించడం జరిగింది. Censor Board వారు ఎందుకు దానిని విడుదల చేయనిచ్చారో నాకు అర్థం కావడం లేదు దానికి ప్రభుత్వం ఏమైన action తీసుకుంటుందా ?

శ్రీ పి సుబ్బయ్య —వాస్తవం చెప్పవచ్చుగదా! వాస్తవం చెప్పారు వాస్తవం చెప్పడం తప్పేమి కాదు వాస్తవాన్ని చిత్రించారు.

శ్రీ జి బి అప్పారావు —పంచాయితి ప్రెసిడెంటులమీద అమార్యాద కరంగా ఉంటే అది ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చినదో నాకు అర్థం కాలేదు

శ్రీ టి. రామస్వామి —ఏమి action తీసుకోవలసిన necessity లేదు, ఏదో వారు వ్యంగ్యంగా ఫిలిం తీశారు నేను కూడ చూచాను. ఇది ఎవరి మీద ఉద్దేశించినది కాదు అని కూడ ముందుగా చెప్పారు.

శ్రీ ఆర్ రాజగోపాల్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) — మన సభ్యులు పంచాయితీరాజ్ ఆశించినంత ఫలితాలు యివ్వలేదు కాబట్టి ఎత్తివేయమంటున్నారు. అలాగే కొంత మంది ప్రజలు ప్రభుత్వం కూడా ఆశించినంత బాగా పని చేయడం లేదనుకుంటున్నారు ప్రభుత్వాన్ని కూడా ఎత్తివేయమంటారు అప్పుడు ప్రభుత్వాన్ని ఎత్తివేస్తారా ?

శ్రీ టి రామస్వామి — ప్రభుత్వాన్ని ఎత్తివేస్తే అధికారం నాకు లేదు.

### REMOVAL OF SARPANCHAS

1187—

* 2506 Q - Sri S. Vemayya (Sarvepalli) —Will the hon Minister for Panchayati Raj be pleased to state,

(a) No. of Sarpanchas removed from the office from 1-1-1965 to 31-7-1967 in Nellore District, and

(b) the names of Sarpanchas, whose powers of drawing money from treasuries, have been withdrawn due to misuse of powers or otherwise in Nellore District ?

Sri T Ramaswamy —(a) Non, Sir

(b) A statement showing the names of the concerned Sarpanchas is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE.

Statement showing the names of Sarpanchas in Nellore District whose powers of drawing moneys from Treasuries were withdrawn during the period from 1-1 65 to 31-7-67 (Vide answer to Clause (b) of L A Q No 2506 (* 1187)

| Sl No | Name of the Gram Panchayat | | Name of the Sarpanch |
|---|---|---|---|
| 1 | Kondayapalem | Sri | D V Subba Reddy |
| 2 | Ambapuram | ,, | Inukurthi Venkataswamy Naidu |
| 3 | Darsi | ,, | Kanakam Venkaiah |
| 4 | Kurucherlapadu | ,, | Vadlamudi Venkataiah |
| 5 | Mopur | ,, | Bandi Narayana Reddy |
| 6 | Sydapuram | ,, | M Siddaiah |
| 7 | Pidathapolur | ,, | N Narasa Reddy |
| 8 | Kondur | ,, | M C Venkataratnam |
| 9 | Nandigunta | ,, | V Narapa Reddy |
| 10 | Vindoor | ,, | A Radhakrishna Murthy |
| 11 | Idimepalli | , | P Venugopala Reddy |
| 12 | Kanupurpalli | ,, | Palakonda Rami Reddy |
| 13 | Kanupur Bit I | | L Venkatasubbaiah |
| 14 | Degapudi | | P Kamakshi Naidu |
| 15 | Kummarakondur | | Nalluru Kondaiah Chetty |
| 16 | Vidavalur | | Devaram Rami Reddi |
| 17 | Thamminapatnam | | A Radhakrishnaiah |
| 18 | Thallpurpadu | | D Venugopal Reddy |
| 19 | Baddevolu | | Tadaparеddy Venku Reddy |
| 20 | Ponnalur | | P Anjaiah |
| 21 | Padamatinaidupalli | | Manne Obul Reddy |
| 22 | Varigonda | | K Dasaratha Rami Reddi |
| 23 | Leguntapadu | | Gunupati Ramachandra Reddi |

శ్రీ పి సుబ్బయ్య — ప్రశ్నలోని (బి) పార్టులో drawing money from treasuries have been withdrawn due to misuse of powers or otherwise in Nellore District అన్నప్పుడు పేర్లు యిచ్చామన్నారు. వారు మిస్‌యూజ్ చేశారా, చేస్తే వారిపై ఏమి యాక్షన్ తీసుకున్నారు? వారు ఎట్లా మిస్ యూజ్ చేశారు ?

శ్రీ టి. రామస్వామి — ఇందులో చాలా మంది కంప్లైయింట్సు వచ్చి నప్పుడు బుక్స్ ప్రొడ్యూస్ చేయమంటే బుక్స్ ప్రొడ్యూస్ చేయలేదు మిస్ యూజ్ చేస్తున్నారని కంప్లైయింట్స్ వచ్చాయి. అందుచేత, యికముందు కూడ మిస్ చేయకుండా వుండడం కొరకు అతని అధికారం తీసివేసి, ప్రక్కన వున్న

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కో ఆ అధికారం యివ్వబడింది తరువాత, విచారించి అవసరమైతే, కేసు వుంటే అతన్ని రిమూవ్ చేస్తారు. లేక పోతే విడిచి పెట్టేస్తారు

శ్రీ ఆర్ మహానంద — మంత్రిగారు చెప్పినదానిలో వీరందరికి అసలు నోటీస్ చేశారు కాని వెంటనే మళ్ళీ విచారణ దరిమిలా, వారికి యివ్వడం గాని, కనిపెట్టిన తప్పులకు తీసుకున్న చర్యలు ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ టి రామస్వామి — కొన్ని కేసులలో మళ్ళీ వారికి యిచ్చారు వారు పుస్తకాలు చూపించిన తరువాత. సక్రమంగా వుంటే యిచ్చారు కొన్ని కేసులలో యింకా విచారణ జరుగుతున్నది.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నక్రేకల్).— ఒక వైపున మిస్‌యూజ్ చేసిన వారు అని యీ ప్రశ్నలో మంత్రిగారు అంగీకరిస్తూ ఆ పేర్లు యిచ్చారు మిస్ యూజ్ చేసినందుకు వారిపై తీసుకున్న యాక్షన్, ట్రెజరీ నుండి డబ్బు తీసుకోవడం అవడమేనా ? ఇంకా ఏమైనా చర్యలు తీసుకున్నారా ?

శ్రీ టి రామస్వామి.— ఎంక్వయిరీ చేసిన తరువాత, అవసరమైతే రిమూవ చేయడంగాని, ప్రొసిక్యూట్ చేయడంగాని చేస్తారు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి — ఇంతవరకు చేశారా ?

శ్రీ టి. రామస్వామి — ఇంతవరకు, అంటే యీ టైములో లేదు.

శ్రీ టి నాగిరెడ్డి — కంప్లైయింట్స్ వచ్చాయి కాబట్టి వారి నుండి పవర్స్ విత్‌డ్రా చేశారు అని ప్రభుత్వం చెబుతున్నది. కంప్లైయింట్స్ ఎవరివద్ద నుండి వచ్చాయి? ఎప్పుడు వచ్చాయి? వస్తూనే యీ పవర్స్ విత్‌డ్రా చేయడానికి ముందు ప్రభుత్వం జరిపిన విచారణ ఏమిటి ? ఆ విచారణలో తేలిన విషయాలేమిటి ?

శ్రీ టి. రామస్వామి — ఈ విత్‌డ్రావల్ ఆఫ్ ది పవర్స్ ఆఫ్ చెక్ డ్రాయింగు... . కొన్ని కేసులు చదువుతాను Since he is evading to produce the records .

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం) — నేను అడిగిన ప్రశ్నకు డైరెక్టుగా సమాధానం యిస్తే మంచిది నేను అడిగింది వారిపై కంప్లైయింట్స్ ఎప్పుడు వచ్చాయి ? ఈ పవర్స్ విత్‌డ్రా చేయడానికి ముందు మీరు ఎప్పుడు విచారించారు ? విచారించిన తరువాత విత్‌డ్రా చేశారా పవర్స్ ? విత్‌డ్రా చేయడం 7–67 ఆ ప్రాంతంలో అంతే, దాదాపు తొమ్మిది నెలలు అవుతున్నది. ఆ తరువాత మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ? ఆ డేట్స్ వరుస క్రమంగా యిస్తే మంచిది.

శ్రీ టి. రామస్వామి — ఇది చాలా మంది గురించి—వరుసగా చదువుతాను కొయిసాపాలెం, డి. వి సుబ్బారెడ్డి

శ్రీ టి. నాగిరెడ్డి:— ఆ నేమ్స్ యిచ్చారు లిస్టు యివ్వలేదు

Sri T Rama Swamy -"The Divisional Panchayat Officer Nellore has since reported that the Sarpanch produced records on 5-9-67 and that no serious irregularities are noticed during the present term.

With regard to the irregularities relating to the previous term they are referred to the Superintendent of Police for investigation' ఇది ఒక రిగురించి. ప్రివెంటివ్‌గా ముందు మీ నుండి చెక్ డ్రాయింగ్ పవర్స్ ఎందుకు విత్‌డ్రా చేయకూడదు? అని షోకాజ్ నోటీసు యిస్తారు. వారి రిప్లయి వచ్చిన తరువాత వారి చెక్ డ్రాయింగ్ పవర్ విత్‌డ్రా చేయడంగాని, డ్రాప్ చేయడంగాని జరుగుతుంది.

శ్రీ టి నాగిరెడ్డి — నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు క్షమించాలి, పవర్స్ విత్‌డ్రా చేయకముందు వారికి ఒక నోటీసు యివ్వాలి. నోటీసుకు రిప్లయి తెప్పించుకోవాలి, దానిపై విచారణ జరపాలి. మీరు యిక్కడ చెప్పిన ఫస్ట్ ఇన్‌స్టెన్స్‌ను బట్టి చూస్తే ప్రీవియస్ టర్మ్‌లో చేసిన కొన్ని యిర్రెగ్యులారిటీస్‌కు యీ టర్మ్‌లో బాధ్యత తీసుకున్నట్లుగా, దానిపై విత్‌డ్రాయల్ పవర్స్ యిచ్చినట్లుగా కనబడుతున్నది అందుచేత యీ ప్రశ్న అడుగుతున్నాను When did it come to your notice that he is not using his powers properly? When did you give him notice? When did he give a reply? On what basis did you remove his name from the powers of drawing money? ఆ డీటెయిల్స్ వరుసక్రమంగా యిస్తే మంచిది. I will be able to understand the problem

శ్రీ టి రామస్వామి:— అధ్యక్షా, ఇది ప్రివెంటివ్ అండీ. ఇక ముందు మిస్‌యూజ్ చేయకుండా వుండడంకోరకు ప్రివెంటివ్‌గా యీ యాక్షన్ తీసుకుంటారు. 'When there is a report from the Divisional Panchayat Officer or an Extension Officer, Panchayat that he is misapplying or misusing the funds, preventive

ప్రివెంటివ్‌గా ఏమి చేస్తారంటే—వద్దనుండి యీ పవర్స్ ఎందుకు తీసి వేయకూడదు? అని నోటీసు యిచ్చి తరువాత తీసివేస్తారు. ఎంక్వయిరీలో మిస్‌యూజ్ చేయలేదని వస్తే రెస్టోర్ చేస్తారు, లేకపోతే సీరియస్ యాక్షన్ తీసుకుంటారు

Mr Speaker - Mr Nagi Reddy wants information in the case of every Sarpanch as to when the complaint was received, when show-cause notice was issued to him and when finally the matter was disposed of? He wants that information with reference to every Panchayat President

శ్రీ తోట రామస్వామి : —అది కష్టం. నా దగ్గర లేదు

Sri T Nagi Reddy —There is a reason for it The very answer gives me an indication that without a proper enquiry they have been suspended from those powers and after certain enquiries have been made later on—after suspending those powers they found that suspension was wrong and therefore the powers have been reinstated. The very fact in the case of Sri D V Subba Reddy which he read out—I do not know the person, I do not know the village--from the reply he gave I came to the conclusion that without an enquiry being made he was suspended from powers and after proper enuiry was made, it was found that suspension was wrong and therefore it was reinstated

Sri T Ramaswamy —There is nothing wrong in it

Mr Speaker —According to the Act certain procedure has got to be followed before cheque drawing powers are withdrawn Under the Act, I do not know whether it is the Divisional Panchayat Officer

or who does it—he has to necessarily give notice ordering withdrawal of powers It is only after his explanation is received, then he can take a decision As against that, an appeal lies to the Collector, if I remember correct

Sri T Ramaswamy —An appeal lies to Collector

Sri T Nagi Reddy —That is true, Sir ఆయన చెప్పిన దానిని బట్టి చూస్తే ఎంక్వయిరీ యీ ప్రివియస్ టర్మ్‌లో, యిట్లా చేశాడు అని వచ్చింది

Mr Speaker —If any such irregularity was committed in the case of a particular Sarpanch, that Sarpanch could have certainly appealed to the Collector saying that he has not been given an opportunity to explain the position

Sri T Nagi Reddy —I agree The Minister here should give us a reply which will be useful for us to understand the problem What is the use of saying that he does not have the dates and yet he was suspended and later the suspension was removed and since we found that the charges are against the previous term and not this term—that is the answer which the Minister should not give

శ్రీ టి. రామస్వామి — చెప్పానుగదండి When there was a report that he has misused the fund he has evaded to produce the record In order to prevent his further misuse this order was passed after giving notice to him He had a right to appeal to the Collector also

Sri T Nagi Reddy .—That is why, why does he not give us the dates?

Sri T Ramaswamy —I do not have

Sri T Nagi Reddy —Why does not the Minister have the dates here? When a question is put on the question of withdrawal of power, Mr Speaker, does not the Minister know that whether a notice was given will be asked immediately? Is he not aware that a supplementary question to the effect that when did he give notice, when was the answer received and what was the final decision of the Government is the immediate question that will come and the Minister says that he does not come with answers Then I am surprised even after experience of one and half years .

Sri T Ramaswamy '—I have got the reasons for .

Sri T Nagi Reddy —What is the use of the reasons withont dates?

Sri T Ramaswamy —What is it?

Mr Speaker —If he has got any information with regad to a particular Sarpach that the procedure laid down under the rules has not been followed, that of course, the officer who withdrew, the powers or who misuired his powers of abused his powers,then certainly he you can put a question to the concerned Minister saying whether it is a fact that irregularity has been committed Now here, I do not know the names of Sarpanches whose powers have been withdrawn-nearly about 20 or 30

శ్రీ టి. రామస్వామి —28 కేసెస్ వున్నాయండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — వారి దగ్గర నుంచి జవాబు రావలసిన అవసరం లేకుండానే తీసేశాము అన్నారు మేము ఆ స్టేటుమెంట్ మీద ఆధారపడ్డాము.

Mr Speaker —Some reasonable time is given to the Sarpanch to offer an explanation If within that time he does not offer an explanation, the officer concerned is at liberty to take any decision he thinks desirable

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య —తనకు ట్రిగ్గర్-హ్యాపీయంగా వుంటుందని ఎక్స్‌ప్లనేషను యిస్తున్నారు వారు ఇర్రెగ్యులర్‌గా చేశారు. అది వారు చెబుతున్నారు ఇందాక వారు స్టేటుమెంటు యిచ్చారు. వారికి చెప్పి మళ్లా జవాబు రాకుండానే తీసేశామని చెప్పారు. అది తప్పా, రైటా?

శ్రీ టి రామస్వామి ·— నేను అట్లా చెప్పలేదు

Sri T Nagi Reddy — After all, it is a very easy matter for him——

Sri Vavilala Gopalakrishnaiah —I am raising a question of privilege Did he say that word or not? Please check up from the record.

Mr Speaker —We all have been following the proceedings As far as I know, the Minister never stated that even before the explanation of the Sarpanch was received, the cheque drawing powers were withdrawn Now, if he says that he has not said like that, I think, we can think of further proceedings, that is a different matter altogether. As far as I remember, he never stated that even before the explanation of the Sarpanch was received, the cheque-drawing powers were withdrawn

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ·—ఇందాక వారు చెప్పారు మళ్లీ చూడండి.

Mr Speaker ·—I will get the record if he wants

శ్రీ టి. నాగిరెడ్డి — ఆయన జనరల్ థీరీ యిస్తున్నారు ప్రొసెస్ చెబుతున్నారు, ఇట్లా వుంటుంది, ముందు నోటీసు యిస్తాము అని కాని నాకు కావలసినది జనరల్ ప్రాసెస్ కాదు మంత్రిగారు చెప్పినదాంట్లో వచ్చిన దేమంటే—ఎంక్వయిరీ తరువాత ప్రీవియస్ టరం ఆఫ్ ఆఫీసులో చేసినదికాబట్టి, యీ టరం ఆఫ్ ఆఫీసులో చేయలేదుకాబట్టి పవర్ రిస్టోర్ చేశాము అని ఎక్స్‌ప్లనేషనులో చెప్పారు, అయితే, ప్రీవియస్ టరం ఆఫ్ ఆఫీసుకు సంబంధించి నోటీసు యిచ్చారా, లేక యీ టరం ఆఫ్ ఆఫీసు గురించి యిచ్చారా? వారు ఆ డేట్సు యిచ్చినప్పుడే నాకు జవాబు వస్తుంది. Naturally, the most important point for the Minister to answer is the dates I am surprised at the fact that the Minister comes here just trying to escape the answer by refusing to bring the dates, That is most essential

Sri T Ramaswamy ,—They have put a specific question about a particular——

Sri T Nagi Reddy,— The question is he did not bring the dates. Why ?

శ్రీ టి రామస్వామి:— వారు ఏదైనా ప్రత్యేక కేసుగురించి అడిగితే నేను డిటైల్సు అన్నీ ఇవ్వవలసివుంటుంది,

శ్రీ ఎ మాధవరావు:— అది నెల్లూరుజిల్లాలో జరిగినది. ప్రతి కేసులో కూడ 65 వ సం నుంచి 67 వ సంవత్సరం వరకుకూడ పంచాయతి ఆఫీసరు వెళ్ళి ఎంత మిస్‌యూజ్ జరుగుతున్నది, ఎంత మిస్‌అప్రోప్రియేషను జరుగుతున్నదీ అని— యీనాడు 60 నుంచి నోటీసులు యిస్తున్నారు. 65 నుంచి జరుగుతూ వుంటే యాక్షను ఎందువల్ల తీసుకోలేదు ? ప్రాసెక్యూషన్సు ఏమీ జరగలేదు. వారిని పదవులనుంచి తొలగించలేదు. ఇందులో ఒక కేసు ఎక్స్‌ప్లనేషను, ఇంకొకటి ఎక్స్‌ప్లనేషను లేదు అని లేదు

మిస్టర్ స్పీకర్ — వీరంతా ఘనమైనవారు, ఒకరికంటె మించినవారు యింకొకరు అంటున్నారు Not only cheque-drawing powers should have been withdrawn, but people should have been—

Sri T Nagi Reddy —It is not a question of 'Not should have been' On the basis of the answers, we will decide whether it is proper to withdraw that The question is for getting information We want the information to reach proper conclusions But when the Minister refuses to give proper information, what is the use of drawing conclusions?

Mr Speaker —He has given the information This is not the first time That seems to be his method of answering

Sri T Ramaswamy —I have given all the information that I have

శ్రీ ఎ. మాధవరావు:—ఎప్పుడెప్పుడు డెప్యూటీ పంచాయతి ఆఫీసరు యిన్‌స్పెక్షను చేశాడో, మిస్‌అప్రోప్రియేషను ఎప్పుడెప్పుడు ఎంత జరిగిందో, ఏమి యాక్షను తీసుకున్నారో—యీ వివరాలన్నీ యీ సమావేశం అయిపోయే లోపల మంత్రిగారు తెప్పించి యిస్తారా ?

Sri T Ramaswamy :—If the House wants, I shall get all the information and place it on the Table of the House.

శ్రీ సి. వి కె రావు.—ఈ 23 మందిలో ఎంతమంది సర్పంచిలు మంత్రి గారు పార్టీకి చెందినవారున్నారు ?

శ్రీ టి రామస్వామి —వారు ఎవ్వరో నాకు తెలియదు 23 మందిలో ఒక్కరుకూడ నాకు తెలియదు

శ్రీ జి. బి. అప్పారావు:—ఇందులో రాజకీయ ప్రమేయం ఏమీ లేదని ఒప్పుకుంటారా ? హోల్ సేల్ వ్యాపారం జరిగింది కదా, సహేతుకమైన కారణాలు లేకుండా సస్పెండు చేసినప్పుడు ఇందులో రాజకీయ ప్రమేయం ఏమీ లేదని చెప్పగలరా ?

Mr. Speaker —It is unfortunate that members should be making very serious allegations like this without any basis for it We do not know who those people are, to which party they belong and if they have got any information that a particular man was

trying to help him or shelter him because of party, they can certainly ask There is no point in simply making wild allegations

Why should they presume things and put a question? Supposing, he is a non-Congress party man, then they will say, because he is a non-Congress party man, they have taken action against him, We do not know who they are He has got information that the powers of cheque drawing have been withdrawn from them That is all Nobody knows to which party they belong

శ్రీ పి సుబ్బయ్య — మంత్రిగారు ప్రివెంటివ్ స్టెప్‌గా విత్‌డ్రా చేశాము అన్నారు మిస్‌యూజ్ కాకుండా వుండడానికి ప్రివెంటివ్ స్టెప్ తీసుకున్నామన్నారు. ఇప్పుడు మీరు చెప్పిన ప్రొసీజరు అంతా వున్నట డి పి ఓ., కలెక్టరు ఆ ప్రొసీజరంతా వుంది రెండవ వ్యవహారం—నోటీసు యిచ్చారు ఆ తరువాత వారికి విత్‌డ్రా అయిపోయాయి ఆ 23 మంది దగ్గర కార్యక్రమాలు కొనసాగడానికి డబ్బులేకుండా రెండువిధాల దెబ్బతగిలింది కాబట్టి దీని మీద తీవ్రమైన చర్య తీసుకోవడం— తరువాత ఆ డేట్సు వగైరాలు ఎప్పుడు, ఏమిటి అనేది యిచ్చినట్లయితే ఎంతవరకు మిస్‌యూజ్ జరిగినది, అధికారుల మిస్‌యూజ్ ఎంత, వారిది ఎంత అనేది తెలుసుకోడానికి వీలుంటుంది. మంత్రిగారు ఆ డేట్సు ప్రొడ్యూస్ చేసినట్లయితే యదార్థం బయటపడుతుంది కాబట్టి ఆ విధంగా చేస్తారా ?

శ్రీ టి రామస్వామి — పవర్స్ విత్‌డ్రా చేయడంవల్ల నష్టంరాకుండా—ఇదివరకే మనవిచేశాను ఆ ప్రక్కనవుండే ఎక్జిక్యూటివ్ ఆఫీసరుకు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులకు డెలిగేట్ చేశారు, చెక్ డ్రాయింగ్ పవరు, మనీ డిస్‌బర్సుమెంటుకు సంబంధించి ఈ డేట్సు అనేది జనరల్ క్వశ్చను 23 మంది విషయంలో ఎప్పుడు విచారణచేశారు, ఏమిటి అనేది ప్రతీది చెప్పాలంటే కష్టము. If the House wants, Sir, I will certainly get it and place it on the Table of the House before this Assembly

శ్రీ పి వెంకటరెడ్డి — ఫండ్సు మిస్‌యూజ్ చేస్తున్నారన్నప్పుడు చెక్ డ్రాయింగ్ పవరు విత్‌డ్రా చేయడం మంచిదే కాని ఆ పవరుకూడ మిస్‌యూజ్ చేయడం జరుగుతోంది కారణం, ఇనిషియేట్‌చేసి యాక్షను తీసుకోడానికి అవకాశం లేకపోతే 2-3 సం లు అయినా అట్లాగే విత్‌డ్రా చేసి వుంచుతున్నారు విత్‌డ్రా చేసినతరువాత మూడు నెలలో, 6 నెలలో టైము పెట్టి ఆలోపల యాక్షను తీసుకొని వదిలేయడం మంచిది పత్రపాతంతో 2, 3, 4 సం లు కూడ అట్లాగే పెట్టుతున్నారు. ఆ పవరు మిస్‌యూజ్ చేయకుండా టైము లిమిటు పెట్టితే బాగుంటుంది దానిని గురించి మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ టి రామస్వామి.— రూల్సులో టైము పెట్టడానికి ఆలోచిస్తాను.

శ్రీ ఆర్. మహానంద — ఈ పవర్స్ విత్‌డ్రా చేసి ప్రక్కనవుండే ఎక్జిక్యూటివ్ ఆఫీసరులకు యిస్తామంటున్నారు. అది మేజరు పంచాయతులకు. కాని మైనరు పంచాయతులలో అట్లా చేయడానికి చట్టప్రకారం అవకాశంలేదు,

శ్రీ టి. రామస్వామి — అక్కడ సర్పంచి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, ఎక్స్టెన్షన్ ఆఫీసరుగాని, ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగాని యున్నారు?

శ్రీ ఆర్. మహానంద — ఈ వివరాలన్నీ యివ్వకపోతే చాల చిక్కులు వచ్చేట్లున్నాయి. దర్శి పంచాయతి గురించి క్రితం నాలుగైదు సంవత్సరాల నుంచి 40-50 వేల రూపాయలు మిస్అప్రోప్రియేషను అయినది. నాకంటె ముందుండే ఎం. ఎల్. ఏ. గారుకూడ చెబుతుండేవారు. యీ విషయం 3 సం. ల నుంచి విచారించేసు పవర్స్ విత్‌డ్రా చేశారు, మళ్ళా రెండు నెలల్లోనే యిచ్చారు. యిలాంటివాటికి వివరమైన ఫిగర్సు యివ్వకపోతే న్యాయం జరగడానికి అవకాశం వుండదు. మంత్రిగారు ఆ ఫిగర్సు యిస్తారా?

శ్రీ టి. రామస్వామి — దర్శి గురించి నావద్దఉన్న information చదువుతాను.

The panchayat has been notified for the appointment of a wholetime Executive Officer. The E. O. has been posted to the panchayat in this office in No. so and so dated 8-6-1965. The prohibitory orders were removed and the E. O. has been authorised to operate the funds of the panchayat.

శ్రీ అహమ్మద్ హుసేన్ (సీతారాంబాగ్) — గౌరవ మంత్రిగారు పంచాయతీరాజ్ పోర్టుఫోలియో తీసుకున్నప్పటినుంచి దాని గౌరవం పోయిందని ఒప్పుకుంటారా?

*Mr. Speaker* :—That is too much. The Members should also behave in such a manner that the dignity of the House is kept up. Questions put by Members should be consistent with the dignity of the House.

### AUDIT OF RENIGUNTA PANCHAYAT ACCOUNTS

1188—

*1632-Q.—Sarvasri A. Eswara Reddy (Tirupathi) and M. Veeraraghava Rao (Prathipadu) :—Will the hon. Minister for panchayat Raj be pleased to state :

(a) whether the audit of the Accounts of the Renigunta Panchayat in Chittoor District have been taken up ; and

(b) if not, whether the Government will depute a special auditor to audit the accounts of the above said Panchayat from 1956 onwards ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir. Completed upto 31-3-1967.

(b) Does not arise.

### ENQUIRY INTO ST. GABRIELS SCHOOL, KAZIPET

1189—

* 2696 (U) Q.—Dr. T. S. Murthy (Warangal) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the enquiry into the affairs of the St. Gabriels High School, Kazipet is completed ;

(b) whether authorities of School have agreed to re-open the Boys's Hostel ;

(c) if not, what action does Government propose to take in this regard ; and

(d) whether a copy of report will be placed on the Table of the House ?

The Minister for Education (Sri T V Raghavulu) (a) Yes, Sir.

(b) No, Sir.

(c) No action is proposed to be taken, as the hostel is a private one run by a private management without receiving any "AID" from the Government

(d) A copy of the enquiry report is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO PART d) OF L A Q No 2696-U (STARRED) (* 1189)

On receipt of the D O letter Dated 19th July from Government I started to Warangal and drove straight to the Collector's residence, and met the Collector there (Sri M A Haleem I A S ,) at 6-30 p m and was with him upto 9-0' Clock to get the necessary information The Collector told me whatever is contained in the Police report

The Principal of the Medical College was not at the Headquarters and therefore the Collector phoned to the Vice-Principal to go over to his residence The Vice-Principal came to the Collector's residence while I was with the Collector In the morning I went to the Medical College The Principal was not there Therefore I met the Vice-Principal The Vice-Principal took me to the Professor of Forensic Department and gave me attested copies pertaining to the case (          ) at 11-0' clock He also told me that this was the case of natural death and not of starvation or poisoning and there was no external injuries From there I went to the Collector and desired by him to get the material what ever be available with him. He made searching enquiries from the Office and asked to see him later in the evening However the Collector told me that there is no report regarding the institution indulging in Anti Nation and Anti Social activities From there I went to the Superintendent of Police and met him He gave me (attested copies fleg (B) pertaining to the case, after getting them typed at 5 p m. on my 4th visit and told me that the Police has closed the case. The Superintendent of Police also told me that with regard to Anti National and Anti Social activities of the institution nothing has come to his knowledge From there I went straight to the Principal, St Gabriel High School and met the Principal there at 1 p m today 2oth July It was an optional holiday and the School was closed, and therefore no boy was present there I enquired the principal and requested him to produce all the papers on the subject. The principal told me that after the death of the boy the matter was reported to the Police and no letter on the subject was issued to the District Educational Officer After the scrutiny of the school records by the Principal in my presence it is established that the institution did not send any communication to the District Educational Officer But however he says that the District Educational Officer was verbally informed And he was later told by the Ex-Principal tha the District Educational Officer had been to his institution on 18th and 19th. As he was engaged

"That the members of this House do proceed to elect in the manner required by sub-rule (1) of rule 185 of the rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly eighteen members from among their number to be members of the Committee on Estimates for the financial year 1968-69"

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to be on the Committee on Estimates, of this House for the financial year 1968-69"

Mr Speaker — Motions moved

(Pause)

Mr Speaker — The question is .

"That the members of this House do proceed to elect in the manner required by sub rules (1) of rule 185 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, eighteen members from among their number to be members of the Committee on estimates for the financial year 1968-69

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate six members from Legislative Council to b on the Committee on Estimates, of this House for the financial year 1968-69"

The motions adopted

(Pause)

Mr Speaker —In accordance with the Regulations made by me for the conduct of elections according to the principle of proportionate representation by means of single transferable vote, I fix 12 noon on 20th March 1968 as the date on or before which notice of nominations for election to the Public Accounts Committee, Privileges Committee and the Estimates Committee should reach the Secretary, Legislature The last date for withdrawal is 22nd March 1968 If the number of candidates nominated for each committee exceeds the number of vacancies, there will be an election on 26th March 1968"

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH CIVIL SERVICES (DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL) AMENDMENT BILL, 1968

Sri K Brahmananda Reddy — I beg leave of the House to introduce the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Amendment Bill, 1968

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker :—The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Amendment Bill, 1968"

The motion was adopted

### THE ANDHRA PRADESH OBJECTIONABLE PERFORMANCES PROHIBITION (AMENDMENT) BILL, 1968

Sri K Brahmananda Reddy — I beg to leave of the House to introduce the Andhra Pradesh Objectionable Performances Prohibition (Amendment) Bill, 1968

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker — The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Objectionable Performances Prohibition (Amendment) Bill, 1968"

The motion was adopted.

THE ANDHRA PRADESH LAND ENCROACHMENT (AMENDMENT) BILL 1968.

Sri V B Raju — I beg leave of the House to introduce the Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1968.

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker — The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1968 "

The motion was adopted.

THE ANDHRA PRADESH (TELANGANA AREA) LAND REVENUE (AMENDMENT) BILL, 1968

Sri V B Raju — I beg leave of the House to introduce the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker ,—The question is .

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 "

The motion was adopted

THE INDIAN PORTS (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1968

Sri V. B Raju — Sir, on behalf of the Minister for Communications

I beg leave of the House to introduce the Indian Ports (Andhra Pradesh Amendment) Bill, 1968 "

Mr Speaker — Motion moved

(Pause)

Mr. Speaker —The question is

"That leave be granted to introduce the Indian Ports (Andhra Pradesh Amendment) Bill, 1968 "

The motion was adopted

THE ANDHRA PRADESH OUT-PORTS LANDING AND SHIPPING FEES (AMENDMENT) BILL, 1968

Sri V B Raju — I also beg leave of the House to introduce the Andhra Pradesh Out-Ports Landing and Shipping Fees (Amendment) Bill, 1968 "

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker — The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Out-Ports Landing and Shipping Fees (Amendment) Bill, 1968."

The motion was adopted

## THE INDUSTRIAL EMPLOYMENT (STANDING ORDERS) (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1968

The Janasambanda Sramika Shakha Mantri, (Sri Konda Lakshman Bapuji) I beg leave of the house to introduce the Industrial Employment (Standing Orders) (Andhra Pradesh Amendment) Bill, 1968."

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker — The question is

"That leave be granted to introduce the Industrial Employment (Standing Orders) (Andhra Pradesh Amendment) Bill, 1968."

The motion was adopted

## THE PAYMENT OF WAGES (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1968

Sri Konda Lakshman Bapuji — I beg leave of the House to introduce the Payment of Wages (Andhra Pradesh Amendment) Bill, 1968

Mr Speaker — Motion moved.

(Pause)

Mr Speaker .— The question is

"That leave be granted to introduce the Payment of Wages (Andhra Pradesh Amendment) Bill, 1968."

The motion was adopted

## THE ANDHRA PRADESH MUNICIPALITIES (POSTPONEMENT OF ELECTIONS) AMENDMENT BILL 1968

Sri V B Raju — Sir, on behalf of the Minister for Municipal administration I beg leave of the house to introduce the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Amendment Bill, 1968

Mr Speaker — Motion moved

(Pause)

Mr Speaker — The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Postponement of Elections) Amendment Bill, 1968."

The motion was adopted

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1968-69. (GENERAL DISCUSSION)

శ్రీ కె. గోవిందరావు — అధ్యక్షా, ఈ బడ్జెటు చర్చల సందర్భంలో అన్ని పార్టీల సభ్యులు ఈ రోజు మనం ఒక తీవ్రమైన పరిస్థితిలో వున్నామని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని వున్నామని, దానినుండి బయట పడకపోతే ముందు అతి తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని తమ ఆందోళన వ్యక్తపరిచారు. అయితే ముఖ్యమంత్రిగారు స్పీచ్ చూసినా వారు కూడా క్రైసెస్ అనేది మనలను విడిచిపెట్టలేదు. ఇట్ ఈజ్ నాట్ ఎవేడెడ్ అని అన్నారు. కాని తరువాత సెన్టెన్స్‌లో రాబోయే పంట బాగా వుండవచ్చు, ధరల పరిస్థితి కూడ అదుపులోకి వస్తున్నది, రాబి పంట బాగా వుండవచ్చు. క్రమంగా క్రైసిస్

పోవచ్చు అనే ధోరణిలో ఓవర్ సింప్లిఫై చేశారు. ఈనాడు మనదేశ, మన రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ఓవర్ సింప్లిఫై చేసి దిట్కా అతో దానిని పరిష్కరించ వచ్చు అనుకొంటే అది పొరపాటు అని నా ఉద్దేశం. ఇంతవరకు ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం వరస్ట్ ఇయర్ అని మనం అర్థం చేసుకోవలసివస్తున్నది. డివాల్యుయేషన్ జరిగినప్పటినుండి ఈ రెండు సంవత్సరాలలో రోజు రోజుకు మన ఆర్థిక సంక్షోభం విషమ పరిస్థితికి గురియైపోతున్నది. ఉదాహరణకు మన ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్‌కు సంబంధించి ఎంత ఇంపోర్ట్స్ వేసుకొన్నప్పటికి, ఎంత ఖర్చు పెట్టుచున్నప్పటికీ, మనం అనుకొన్న పద్ధతిలో పెరగడంలేదు. ఇండస్ట్రీస్‌ను కాపిటల్ ఔట్‌లే మూడున్నర కోట్లు పెట్టబోతున్నాము. కాని గత సంవత్సరం చూస్తే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, చిన్న చిన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. అనేక సెరిమిక్ సెంటర్స్, స్టోన్‌వేర్ అండ్ అయిరన్‌వేర్ సెంటర్స్ అన్నీ సిస్టమాటిక్‌గా మూసివేసిన సంగతి మనందరకూ తెలుసు. పెద్ద పరిశ్రమలు లేక పోతేమానె చిన్నవైనా మిగులుతాయని అనుకొంటే అవి కూడా కన్పించలేదు. జింక్ స్మెల్టర్ వెళ్లిపోయింది. ఏవిధంగా చూసినా మన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో రోజు రోజుకు వెనక్కు వెళుతున్నది. మన రాష్ట్రంలో ఈనాడు పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి అవకాశాలు లేవా అని నేను అడుగుతున్నాను. మనకు అపారమైన బొగ్గు వున్నా దానిని వినియోగించుకొనే స్థితిలో లేము. కోల్‌బేస్డ్ ఇండస్ట్రీ కాని, లో కార్బొనైజేషన్ ప్లాంట్ కాని వీటికి కోల్‌బేస్ ఉపయోగించుకోవడంలో మన ప్రభుత్వం విఫలం అయింది. మనకు బ్రహ్మాండమైన అటవీ సంపద వుంది. ఆ సంపదతో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరిని గత 20 సంవత్సరాలలో ఏర్పాటు చేసుకోలేకపోయాము. ఎలక్ట్రిసిటీకి సంబంధించి నంతవరకు వాలంటరి కంట్రిబ్యూషన్ కావాలని అడిగారు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి కావాలంటే మీరు ఎంత డబ్బు ఇస్తారు, అది కూడా ముందు ఇవ్వనక్కర లేదు, ప్రక్కన వున్న బాంకర్‌కు కమీషన్ ఇస్తేచాలు అనే పద్ధతి పెట్టి తప్పని సరిగా ఇస్తేనే అమలు జరుగుతుందనటంలో కేవలం బ్యాంకర్‌ను పోషించడానికి ఈ పద్ధతి తప్ప ప్రజలకు ఉపయోగపడటానికి కాదు. ఇక యిర్రిగేషన్ విషయాలు చూస్తే నాగార్జున సాగర్ విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. మైనర్ ఇర్రిగేషన్‌కు సంబంధించి 66–67లో స్కీములు తీసుకొంటే 114 స్కీములు ఆపేశారు. 394 స్కీములు స్లోడౌన్ చేశారు. కొన్ని ప్రదేశాలలో అసలు ప్రాజెక్టులు కాని కాలువలు కాని లేవు. మన పరిస్థితి చివరకు ఏ స్థితికి వచ్చిందంటే మలేరియా ఎరాడికేషన్ స్కీములో పనిచేసేవారికి జీతాలు లేవు, సమితులలో స్టాఫ్‌కు జీతాలు లేవు, టీచర్స్‌కు జీతాలు లేవు. దీనినిబట్టి మన ఆర్థిక పరిస్థితి లిక్విడేషన్ స్థితికి వచ్చినట్లు కన్పిస్తున్నది. ఈ సంక్షోభంనుండి, ఈ క్రైసిస్‌నుండి బయట పడేమార్గం ఏమిటి అనేది ఆలోచించాలి. అమెరికాపై డిపెండ్ అయి విపరీతంగా దిగుమతులు చేసుకోవడంవల్ల అయితేనేమి, వారి మనోపటితో ముడిపెసుకొన్న సంబంధంవల్ల అయితేనేమి ఈ రోజు వచ్చిన ఈ పరిస్థితినుండి బయటపడటానికి ప్రభుత్వం ఈ భారం అంతా ప్రజలపైకి నెట్టివేద్దాం అని ఆలోచిస్తున్నట్లు

కన్పిస్తున్నది ఒకప్రక్క ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి మరోప్రక్క పేదవారికి సంబంధించి వేజ్ కట్స్ అని అంటున్నారు టాక్సులు పెంచుతున్నారు మరోప్రక్క రిట్రెంచ్ చేస్తున్నారు ఇలా చేస్తూ ఈ క్రైసెస్ భారాన్ని ప్రజలమీదకు నెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది ప్రభుత్వోద్యోగులు డి ఎ 30 పాయింట్స్ పెరిగింది, ఇవ్వమని అడిగితే అది ఇవ్వటానికి వీలులేదని చీఫ్ సెక్రటరిగారు ఒక స్టేటుమెంటు ఇస్తూ రాష్ట్రంయొక్క పరిస్థితి బట్టి మీరు తగ్గివుండాలి, ధరలు పెరిగినప్పటికీ, ఇవ్వడం న్యాయం అయినప్పటికీ ఇచ్చే పరిస్థిలో లేము కనుక కొంచెం ఆగండి అన్నారు చీఫ్ సెక్రటరిగారికి వున్నపరిస్థితి, వారికి వున్న సంపద ఎన్ జి వోలందరకూ వుంటే ఫరవాలేదు ఫస్టున జీతం వస్తేకాని గడవని కుటుంబాలు వున్నాయి. ప్రైస్ లెవెల్‌కు అనుగుణంగా డి ఎ పెంచితే కాని వారి అవస్థలు తీరవు.

ఇక ఇంజనీర్స్ రిట్రెంచ్‌మెంట్ విషయంలో మీరు చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నామని చెబుతున్నారు వారి సమస్యలను పరిష్కరించడానికి కాంట్రాక్ట్సు ఇస్తే సరిపోతుందంటున్నారు కంట్రాక్ట్సుకు కావలసిన రిసోర్సెస్ ఎక్కడ వున్నాయి? రిసోర్సెస్ ఎక్కడ చూపినారు? అలా చూపిస్తే అసలు రిట్రెంచ్ చేయవలసిన అవసరం లేదుకదా ఇది చిట్కాలవల్ల పరిష్కారం అయ్యే సమస్యకాదు. డివాల్యుయేషన్‌వల్ల కాని, మోనోపలీస్ పెంచడంవల్ల మీరు తెసుకువచ్చిన సంక్షోభంతో మీరు ప్రజలనుకాని, కార్మికులనుకాని ఆటోమేషన్ పేరుతో కానివ్వండి, మోడరైజేషన్ రూపంలో కానివ్వండి, వేజ్‌ఫీస్ అనేపేరుతో కానివ్వండి, ఆ పేర్లు పెట్టి ప్రజలను ఎట్టాక్ చేసి లివింగ్ స్టాండర్డ్సును దెబ్బకొట్టటానికి చూస్తే మాత్రం ప్రజలు తప్పనిసరిగా ప్రతిఘటిస్తారని మనవి చేస్తున్నాను అయితే మీరు ఏమి అయినా అడగవచ్చు కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు స్పష్టంగా, చాలాకాలంనుంచి చెబుతున్నాం. ఆర్థిక సంక్షోభం సరిదిద్దాలి దీనిలోనుండి బైటపడాలంటే కొన్ని essential conditions ఉన్నాయి అన్నింటికంటె ప్రధానం అయినది బ్యాంకులను జాతీయం చేయటం ఇవి లేకపోతే మనకు Resources ఉండవు క్రొత్త ఫ్యాక్టరీలు పడవు పరిశ్రమలు అభివృద్ధిచేయాలంటే, డబ్బుకావాలి అది ఎక్కడనుండి వస్తుంది. ఒక ప్రాజెక్టు కావాలన్నా School కావాలన్నా డబ్బులేదంటే, ఈ గవర్నమెంటు ఎందుకని, అధికారపక్షంలో ఉన్నవారుకూడా అడిగేస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది. ఊరికెనే నీతిసూత్రాలు వల్లిస్తే Resources రావు పేదవాళ్లని పీడిస్తే Resources రావు 3 వేల కోట్ల రూపాయలు వాళ్ల చేతులలో పెట్టుకొని, పరిశ్రమలు పెంచుకొంటూ, వాళ్ల capitalను పెంచుకొంటూ, Monopoly సంపాదిస్తున్నారు ఈ బ్యాంకులను మీ చేతులలో పెట్టుకొంటేనే మీకు Resources వస్తాయి, క్రొత్త ఫ్యాక్టరీలు కట్టడానికి వీలవుతుంది Price level సరిఅయిన పద్ధతిలో పెట్టడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను

ఇక Insurance ఉంది Insurance ను nationalise చేయాలి గతసారి Chief Minister గారు Budget Speech లో చెప్పారు Crop insuanrce పెడతాం అన్నారు. కాని అది ఏమి అయిపోయిందో మనకు కనబడటం

లేదు డబ్బు ఎక్కడినుంచి తెస్తారు General Insurance nationalise చేస్తే Crop Insurance మొదలైనవి చేయడానికి వీలవుతుంది crop credit మనం ఎంత ఇస్తున్నాం 10, 15 % మించి మనం ఇవ్వటంలేదు. ఈ credit పేదవారికి ఇవ్వాలంటే ఎక్కడినుంచిఇస్తారు? కాబట్టి Nationalisation of Banks Nationalisation of General Insurance చేయుటయేగాకుండా మన దేశంలో ఎవరైతే పందికొక్కుల్లాగా, 3 ప్రణాళికలలో 25 వేలుకోట్లు ఖర్చు పెట్టిన తర్వాత, ఎవరైతేబాగుపడ్డారో, ఆ Monopoly capitalists యొక్క ఆస్తిపాస్తులు, వాళ్ల చేతులలో ఉన్న factory లను, ఎంతో కొంత interest వారికిచ్చి, స్వాధీనంచేసుకోమని చెబుతున్నాం. ఈ విధంగా resources సంపాదించాలి తప్ప పేదవారిదగ్గర pickpocket చేస్తే ఏమి resources వస్తాయి అది పొరపాటని మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు మీరు డబ్బులేదంటే, అనేకమంది సభ్యులు అనేకమైన సూచనలు చేశారు మేము ఇచ్చిన సూచనలను మీరు జాగ్రత్తగా పరిశీలించి, అనులుచేయడానికి సిద్ధపడుతున్నారా అంటే—లేదు

Prohibition గురించి చెప్పారు Legislative Council అనవసరం, తీసి వేయి అని అంటే—దాన్ని గురించి ఏమి మాట్లాడటంలేదు.

పంచాయితీరాజ్‌లో ఈనాడు ఏమిపని జరగటంలేదు. డబ్బులు లేవు పనులు లేవు. దీన్ని గురించి Minister గార్ని అడిగితే, దాన్ని గురించి అసలు ఆలోచనే లేదనే అంటున్నారు. Their minds are completely vacant. ఇది చాలా దురదృష్టం. ఈ పంచాయితీ సమితులు ఉండవలసిన అవసరంలేదు వీటిని తీసివేస్తే చాలా డబ్బు మిగులుతుంది. అలాగే Revenue Board గురించి చెప్పాం ఈ గవర్నర్లు అనవసరం అని ఎప్పటినుంచో చెబుతున్నాం ఇప్పుడు మరీ అనవసరం అని మరల చెబుతున్నాను. Chief Executive Officer గా పని చేస్తున్నటువంటి ఈ గవర్నర్లు ఎందుకు ఉండాలో, అసలు ఇన్ని లక్షలు ఎందుకు ఖర్చు పెట్టాలో నాకు అర్థం కావటంలేదు.

ఇంకో విషయం ఉంది మన రాష్ట్రంలో సుపరిపాలన ఉండాలంటే కొంత కాకపోతే కొంత అయినా, మన పరిపాలన బాగుపడాలంటే, కీలకమైన post లలో Honesty, integrity ఉన్నవాళ్లు ఉండటం చాలా అవసరం. ఈ మార్తనే Chief Secretary గా, M T రాజు గార్ని వేశారు వ్యక్తిగతంగా నాకు ఏమీ ద్వేషములేదు Seniority ప్రక్కకు పెట్టి, Chief Secretay post ప్రత్యేకంగా ఒక వ్యక్తికి ఇచ్చేటప్పుడు, దానికి ప్రధానమైన కారణం ఏమి అయినా ఉందా? Additional Qualifications ఏమి ఉన్నాయి నాకు తెలిసినంతవరకు. నాజిల్లా లో అనేక సందర్భాలలో, Revenue Board Member గా ఉండినా వారి పదవిని వినియోగించి, అనేకమైన kotete బంజర్లను, అనేక రూపాలలో వాటిని కాజేసిన విషయంమనందరకు తెలుసు. మీరు High Level Enquiry వేస్తె ప్రతి surveyNo లో దానిని ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని మనవి చేస్తున్నాను. Chief Secretary Level లోనే ఇట్లా ఉంటె, ఇక ఇతరుల సంగతి చెప్పవలసిన

పనిలేదు ఏకారణంవల్ల ఇదంతా చేశారు నాకు తెలియదు. వ్యక్తిగతంగా నాకు ఏమి తగాదా లేదు. Honesty, integrity, and efficiency చూశాం అని మీరు అనవచ్చు Efficiency, honesty and integrity ని తూకం వేసినప్పుడు. Honesty and integrity కి first place ఇవ్వవలసి ఉంటుంది అందుకని కీలకమైన post లలో సరిఅయినటువంటి వారిని వేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను అట్లాగే Anti-Corruption Bureau ఉంది. ఈ మధ్య ఒక వార్త వచ్చింది ఇద్దరు హాకీములను పట్టుకొన్నాం అని వార్త వచ్చింది ఏ అనుపత్రిలో నాకు జ్ఞాపకంలేదు బహుశా Hyderabad అనుకొంటా 1965 లో ఇద్దరు హాకీములను పట్టుకొని ఒక కేసు పెట్టారు A C B enquiry కి వెళ్ళి ఇన్ని సంవత్సరాలు అయినా, దానికి మూలకారకులు ఒక Co-operative sugar factory పెట్టి ప్రజల నుంచి కొన్ని లక్షల రూపాయలు కాజేసిన ఒక పెద్దమనిషి మొదలైనవారిని గురించి ఏమి విచారం చేశారు ఒక దొంగ లారీలో Rectified Spirit అని తీసుకువచ్చి, contraband గా పేరుపెట్టి లారీలో తీసుకువస్తూఉంటే హైదరాబాదు దగ్గర పట్టుకొన్నారు. Enquiry జరిపారు. నిజం అని ఋజువు అయింది కాని ఈరోజువరకు A C B వారు దాన్ని complete చేయటం లేదంటే చాలా విడ్డూరమైనటువంటి విషయం వారికి గవర్నమెంటు వారు ఏమిఅయినా సలహా ఇచ్చారో లేక వారే అంత అలశ్యం చేస్తున్నారో ? It is not my point నేను చెప్పేది ఏమిటంటే, మీ చేతిలో దొరికిన దొంగతనాన్ని, దొంగ దొరికిన తర్వాత, ఒక Non-official ఇంత అన్యాయం చేస్తున్నప్పుడు, వారిని పట్టుకోగలిగిన శక్తి లేనప్పుడు ఈ Anti-Corruption Bureau ఎందుకు అధ్యక్షా !

అగ్రికల్చరల్ డిపార్టుమెంటు గురించి అనేకమైనవి వింటున్నాం. ప్రతి ఒకటి ఋజువు చేయాలంటే సాధ్యంకాదు Last year, Madras Port నుంచి కాకినాడ Port నుంచి విశాఖపట్టణానికి fertilizer వస్తూఉంటే, Co-operative Banks కు కావలసిన stock Madras లో కైంకర్యం అయిపోతోంది అక్కడి కొంతమంది Agents కూర్చొని, అక్కడ ఎక్కువ భాగం అమ్మకం అయిపోగా మిగిలింది Central Co-operative Banks కుపంపిస్తున్నాం ఇదంతా లోలోన మీద జరుగుతున్నట్లు నాకు వార్తలు వస్తున్నాయి. పెద్ద పదవులలో ఉన్న వాళ్ళంతా దీనిలో involve అయిన సమస్య ఇది, దీనిని enquiry చేయించ డానికి ప్రభుత్వం పూనుకొంటుందా లేక కళ్ళు మూసుకొని జరిగేది జరిగిపో యింది ఊరుకొంటుందా అని అడుగుతున్నాను.

ఇక Forest Department ఉంది Forest Department కు సంబంధించి నంతవరకు problem create చేయటం ఎరుగుదుం గాని దాన్ని పరిష్కారం చేయటం తెలియదు 30, 40 గ్రామాలదాకా Reserve Forest లో కలిపారు ఏ కారణంచేత కలిపారన్నది వేరు విషయం. అక్కడ గ్రామాలు ఉన్నాయి ప్రజలు ఉన్నారు ఇండ్లు ఉన్నాయి విశాఖపట్టణంజిల్లా, చింతపల్లి తాలూకాలో 30, 40 గ్రామాలు ఏ కారణం చేతనో Reserve Forest లో కలిపారు ఆ Reserve చేసినదానిని De-Reserve చేసి, వాళ్లకి సౌకర్యం కలుగజేయాలి.

వాళ్లను బైటకు పొమ్మంటే ఎక్కడికి పోతారు వాళ్లకి Colonisation Scheme ఉండాలిగదా? Minister గాని, M L A గాని ఎవరైనాగాని, ఉన్న గ్రామం వదలి వెళ్ళిపొమ్మంటే ఎక్కడికి పోతారు వాళ్ళు. Where will they go, you show them an alternative scheme of colonisation అది ఏదీ లేకుండా ఉన్న సమస్యలనే మరింత పెద్దగా చేస్తే ఎల్లా? వాళ్ల బతుకు మీద వాళ్లని బ్రతకనివ్వండి. Tribal welfare కి 5 కోట్లు provide చేశారు ఏమి అయినా కనీసం వాళ్ల బ్రతుకులు అయినా వాళ్లని బ్రతకనివ్వమని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీమతి ఆర్ రత్నమ్మ (రామాయంపేట) — అధ్యక్షా, Chief Minister గారు ప్రవేశపెట్టిన Budget ను బలపరుస్తూ, మెదక్ జిల్లా గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో Electricity పొందిన గ్రామాలు 10 మాత్రమే ఉన్నాయి మెదక్ కు 10 మైళ్లు దూరంలో మాసారాం అనే గ్రామం ఉంది అక్కడ కమ్మవారు ఎక్కువగా ఉంటున్నారు అక్కడ కరెంటు కోసం ఎన్నో సంవత్సరాలనుండి ప్రయత్నం చేస్తే ఇప్పటికి దానికి Survey చేశారు కాని అక్కడ ఏమీ పని చేయకుండా వైర్లు ఎక్కడికో తీసుకుపోతున్నారు. గుంటూరు నుంచి కమ్మవారు ఎక్కువగా వచ్చి, స్థానికంగా అక్కడ స్థిరపడిపోయి, బావులు త్రవ్వుకొని వ్యవసాయం చేసుకొంటున్నారు బావులుకు అయినా కనీసం కరెంటు ఇవ్వమంటే, ఎవ్వరూ వినిపించుకోవటం లేదు మెదక్ జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు లేకపోయినా, నిజాం సాగర్ ప్రాజెక్టు ఒక్కటే ఉంది. అయినా మంచినీళ్లు మాకు దొరకటం లేదు. అసలు నీటి వసతే సరిగ్గా లేదు. ఆ ప్రాంతాలు కలెక్టరుగారు మొదలైనవారు పరీక్ష చేసి, వేరుశనగ వేసుకో వచ్చునని చెప్పారు కాని సరిగ్గా నీటి వసతిలేక పంటలు దెబ్బతిని, ఎన్నో కష్టాలకు గురి అవుతున్నారు. వారంతా కూడా బావుల ఆధారంగానే వ్యవసాయం చేసుకొంటున్నారు Electricity Board Chairman, నరసింహంగార్ని కలుసుకొని ఈ విషయం చెబితే, Electricity కి, ఒక్కొక్క గ్రామానికి లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. ఒక్కొక్క గ్రామానికి, ప్రజలకు 5 వేలు ఇవ్వమన్నారంటే చాలా కష్టం. వారు కడు బీద స్థితిలో ఉన్నారు మరి వీళ్లు వాళ్లు పూర్తి చేసుకోవాలంటే, మేము loans కట్టము, ఒకరు కట్టినప్పుడు మరి అందరము అదే విధముగా కలిసి చేసుకోవాలంటే వాళ్లు పాల్గొనకపోయినారు అందువలన చాలా దెబ్బ అని నేను అధ్యక్షులవారితో మనవి చేసుకొంటున్నాను దాని కష్టము ఏమీ లేదను కొంటాను, loans కట్టడంలో, నష్టము ఏమీ లేదని, కరెంటు తీరే వరకు మీరు బిల్లు అడగకపోయ్యేడిది, అది డబ్బు నష్టం లేదను కొంటాను వాళ్లు ఆ పరిస్థితులలో కొంచెము డబ్బు బాధ పడేది ఉన్నది. కొంత ఎక్కువ ఇస్తే వాళ్లు కరెంటు ఉపయోగించుకొంటూ మన దేశాభివృద్ధికై ప్రజలు బ్రతుకుతారు అని నేను మనవి చేస్తున్నాను. అంతేకాక, ఇక్కడనే కొంపల్లి అనే ఒక గ్రామం ఉన్నది ఆ గ్రామంలో రామరెడ్డిగారు ఒకరే ఇంజన్ ను అయిదేళ్లనుంచి ఉపయోగించుకొంటున్నారు. మెదక్ జిల్లాకు ఇచ్చినా మంటారు. ఇచ్చినా

మంటే, మరి మెదక్ జిల్లాలో ఎప్పుడూ ఉపయోగించుకొన్నది లేదు అది ఏ విధంగా ఉన్నదో, ఏ విధంగా లేదో కూడా నేను చూడలేదు మెదక్ జిల్లాలో 40 ఎకరాల భూమి కొరకు మూడు సంవత్సరాలనుంచి ఆ గ్రామ ప్రజలు బుల్‌డోజర్ ఇస్తే మేము భూములు దున్నుకొని ఉత్పత్తి చేసుకోగలుగుతామని మనవి చేస్తున్నారు ఆ భూములు అట్లాగే ఉన్నప్పటికి, ఏదో ఉత్పత్తి చేసుకోవచ్చులే అని పన్ను కడుతూనే ఉన్నారు తరువాత నా నియోజక వర్గంలో రామాయన్నపేట అనే గ్రామంలో బావుల కొరకు electricity ఇచ్చినారు దానికి Sub-station ముగించుకొన్నాము Sub-station అయినప్పటికీ, బావుల కొరకు ప్రత్యేకంగా నేను ప్రతి సంవత్సరము అడుగుతూనే ఉన్నాను సభ్యులందరికి తెలిసిన విషయమే ఈ సంవత్సరం ఈ విషయంలో జిల్లా కలెక్టరు శ్రద్ధ తీసుకొనగలరని ఆశిస్తున్నాను మొన్ననే నేను జిల్లా కలెక్టరు programme పెట్టించుకొని జిల్లాలో తిరిగి బావుల క్రింద వ్యవసాయము కొరకై బావుల విషయము ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలెనని కొన్ని కొన్ని గ్రామాలలో వారు programme పెట్టుకొని ప్రజలతో మనవి చేసి వచ్చినారు, కొంతకు కొంత గవర్నమెంటు భరించుకొంటుంది కొంత మీరు పెట్టుకోవాలి అంటె కొన్ని గ్రామాలలో ఒప్పుకొన్నారు అదేవిధంగా నేను ఇప్పుడు ముఖ్యమంత్రి గారితోకూడా ఇది మనవి చేసుకొంటున్నాను. మాబీద ప్రజలకు ఈ విధంగా సహాయము చేసి, వారు ఉత్పత్తి చేసుకొని బాగుపడేలాగున చేయవలసిందని కోరుతున్నాను, అంతే కాకుండా కొన్ని వెనకబడిన ప్రాంతాలలో పోరంబోకులు ఉన్నాయి ఆ బీద ప్రజలకు ఆ భూములలో పట్టాలు ఇవ్వవలెనని కోరడం జరిగింది పట్టాలు కొరకు దరఖాస్తు ఇచ్చుకొన్నప్పటికీ, కొందరికి పట్టాలు రావడం కొందరికి రాకపోవడం, అది ఇబ్బందిగానే ఉన్నది ఆ విషయంలో మనము శ్రద్ధ తీసుకొంటె, వాళ్లకు జీవనాధారము కలుగజేసిన వాళ్ళము అవుతాము అని మనవి చేస్తున్నాను అధ్యక్షు. వారితో. తరువాత రంగంపేట అనే పెద్ద గ్రామం ఉన్నది. ఆ గ్రామంలో ఏ కాలమునాడో పెద్దలు కట్టిన చెరువు ఉన్నది దానికి ఒక తూము ఉన్నది ఒక 4, 5 గ్రామాలకు అది ఆధారంగా ఉన్నది. అది పెద్ద చెరువు. దాని క్రింద 50, 60 వేల ఎకరాలు భూములు ఉన్నాయి P W D వారు మొన్న వచ్చి దాని కొలతలు తీసుకొన్నారు కాని ఆ చెరువు పని కొనా, మొదలు చేస్తాముగా అంతా పూర్తిగా చేయమని వారు ప్రజలతో చెప్పినారు. కాని, ప్రజలు అన్నారు అది పూర్తి చేసినట్లయితే అది ఒక లక్ష జనాభాకు, 8, 10 గ్రామాలకు ఉపయోగిస్తుందని మనవి చేసుకొన్నారు, కనుక ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఆ చెరువును బాగు చేయవలెనని మనవి చేస్తున్నాను దాని ద్వారా ఆ గ్రామాల వారికి జీవనాధారము కలిగించిన వాళ్లు అవుతామని మనవి చేస్తున్నాను అంతే గాక గుట్టక్రిందిపల్లి అని ఒక గ్రామం ఉన్నది. దానిలో ఒకకుంట మాత్రం ఉన్నది బావులు ఏమీ లేవు ఆ ప్రజలు ఆ కుంట మీదే ఆధారపడుతున్నారు అక్కడ బ్లాకు వారు ఆ కుంటను కొంత బాగు చేస్తారు. కాని పోయిన సంవత్సరం ఎక్కువ వర్షాలు వచ్చినందువల్ల తెగిపోయింది అందువల్ల మన P W D వారు శ్రద్ధ తీసుకొని

దానిని గట్టిగా చేసినట్లయితే చెడు లేకుండా ఉంటుందని దానిని ప్రభుత్వము దృష్టిని సరిగా తీసుకొనవలెనని అధ్యక్షుల ద్వారా నేను కోరుతూ సెలవు తీసుకొంటు న్నాను

శ్రీ జి. వెంకటరెడ్డి (పరమూరు) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన Budget ను సమర్థిస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచు కొన్నాను. ఆంధ్ర దేశము యొక్క ఆర్థిక పరిస్థితి వివిధంగా 1965 సంవత్సరం నుంచి గమనిస్తూ వస్తున్నది అందరికీ తెలిసినదే. 1965 లో 110 కోట్ల రూపాయలు, 1966, 67, 68 వచ్చేటప్పటికి central assistance 37, 39 కోట్లు కంటె ఎక్కువ ఇవ్వడానికి వీలులేదు. ఇదివరకే ఆంధ్రదేశము ఎక్కువగా 83 percent తీసుకొన్నదని Central Government చెప్పడమైనది. ఆంధ్రదేశ ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని నేను చెప్పనవసరం లేదు. కాని, ఇంతటి క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పటికిని దేశానికి సేవ చేయాలి. ప్రజలకు సౌకర్యాలు కలిగించాలి. ప్రజల అవసరాలు తీర్చాలి అనే ఉద్దేశంతోటి ముఖ్యమంత్రి గారు కొన్ని ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాల పట్ల శ్రద్ధ చూపిస్తూ ఈ బడ్జెట్ లో ప్రత్యేకమైన ఏర్పాటులు కలుగజేశారు. మొదటిది Free Secondary Education ఆంధ్ర దేశములో ఇదివరకే ఆడపిల్లలకు Free Secondary Education ఉన్నది. ఇప్పుడు మగ పిల్లలకు కూడా secondary education free గా కలుగజేసి నందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. తరువాత electricity కి సంబంధించి నంతవరకు, మనయొక్క difficult circumstances ఏమిటంటె, Electricity Board చాలా loss తో నడుస్తున్నది. అది Central Government loans float చేయాలని ప్రయత్నంచేసినప్పటికి కూడా, Reserve Bank చాలా అడ్డంకులు పెడుతూ ఉన్నది. నాలుగుకోట్లు loan float చేయాలని ప్రభుత్వానికి అభిప్రాయము ఉన్నప్పటికి కూడా, last year 1 1/2 crores కు permission ఇచ్చినప్పటికి కూడా Reserve Bank కొన్ని అడ్డంకులు పెట్టడం వలన మనము loan float చేయలేకుండా పోతున్నాము. సక్రమమైన పద్ధతిలో అన్ని గ్రామాలకు electricity supply చేయలేక పోతున్నాము. కాని గాను ఈ సంవత్సరం కొంత ఎక్కువగా కేటాయించి fields కు ఎక్కువగా electricity సరఫరా చేయాలనే ఉద్దేశం తోటి మన Budget లో provision పెట్టడం అనేది చాలా సంతోషించవలసిన విషయం. తరువాత హరిజనులకు ఎక్కువ కేటాయింపులు ఇచ్చి, వాళ్ళకు ఇళ్ళ స్థలాలతో పాటు వాళ్లు ఇళ్లు వంద రూపాయలు కూడా ఇచ్చేటటువంటి ఏర్పాటు చేశారు. ఈ విధంగా కట్టుకోడానికి ముఖ్యమైన, అభివృద్ధికరమైన, ప్రజలకు సౌకర్యము కలుగ చేసేటటువంటి పనులు చేసినందుకు నేను ముఖ్య మంత్రి గారిని హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. అయితే ఈనాడు మన ఆంధ్రదేశములో ప్రతివారు NGOs గురించి మాట్లాడుతున్నారు. కాని ఈనాడు దేశాన్ని పరిపాలిస్తున్న వారు, మంత్రులు కానివ్వండి, ఎవరైనా కానివ్వండి, ఈ 4 కోట్ల ప్రజానీకములో మహా ఉంటె 2½ లక్షలు, 3½ లక్షలు మంది ఉంటారు. వారి భుజస్కంధాల మీద ప్రభుత్వ విధానము అయితేనేమి, పద్ధతి అయితేనేమి,

ఆధారపడి ఉన్నది అనే విషయం అందరికి తెలిసిన విషయమే కాని నేను ఒకటే మనవి చేస్తున్నాను దాదాపు 180 కోట్లు, 190 కోట్లు బడ్జెటులో ఈనాడు 3 లక్షలు ప్రజానీకానికి 102 కోట్లు 100 కోట్లు ఖర్చు పెడుతున్నాము. తక్కిన ప్రజానీకానికి దాదాపు 3 కోట్ల 90 లక్షలు ప్రజానీకానికి రోడ్ల సౌకర్యం లేదు, వైద్య సౌకర్యం లేదు, విద్య సౌకర్యం లేదు మరి అనేక పేద వర్గాలు ఉన్నాయి. చాలా మంది ఆర్థికంగా వెనుకబడినవాళ్ళు ఉన్నారు అటువంటి వ్యాడ, వారి సమస్యలను పరిష్కరించడానికి మనము ఏ విధంగా కృషి చేయాలి అనేది ఆలోచించవలసిన విషయము మనము బయట కూర్చొని చెప్పవచ్చు. N,G Os కు జీతాలు చాలడం లేదు, teachers కు జీతాలు పెంచడం లేదు, ఇవ్వడంలేదు అని, మాకందరికి కూడా సానుభూతి ఉన్నది. వారందరిమీద, కాని మన ఆర్థిక పరిస్థితి ఏమిటి, మనము ఎంత రోడ్లకు ఖర్చు పెడుతున్నాము, ఎంత విద్యకు పెడుతున్నాము, వైద్యానికి ఎంత పెడుతున్నాము! ఇక వ్యవసాయదారుల విషయము మనము పట్టించుకోవడమే లేదు. మరి ఈ ప్రజానీకం యొక్క అవసరాలు ఏ విధంగా తీర్చాలో నాకు అర్థం కావడంలేదు మరి 20 points అని, 30 points అని, 40 points అని, cost of living index అంటున్నారు, నేను criticise చేయడం కాదు, కాని, ఈ Statistics Department లో ఒక సక్రమైన పద్ధతిలో లెక్క చెప్పడంలేదు, from top to bottom, from Chief Minister మొదలుకొని Prime Minister వరకు కూడా అని అందరు చెప్పుతున్నారు ఈ Cost of index ఏమిటో, ఈ points పెరగడం ఏమిటో ఈ తరుగు ఏమిటో ఎవరికి అర్థం కావడంలేదు 1951 లో రూపాయికి మూడు అరసోలల బియ్యం కొనుక్కొన్నాము. ఆనాటికంటె దీనపరిస్థితి యీనాడు లేదు. ఆ నాడు ఎన్ జి ఓ కు 70 రు వస్తే యీనాడు 180 రు.లు వస్తున్నది ఆ నాడు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 56 రు లు వస్తే యీనాడు 135 రు. జీతం వస్తున్నది. 1951 లో రూపాయికి మూడు అరసోలల బియ్యం కొనుక్కొన్నాము. ఈనాడు మూడు అరసోలల బియ్యం కొనుక్కొంటున్నాము. దాని విషయంలో విచక్షణ లేదు కాని తక్కిన అవసరాలు పెరిగాయి కొన్ని జీవితావసర వస్తువులు పెరిగాయి వాటి ధరలు కొంత పెరిగాయి. కాలం మారిపోయింది సివిలైజేషన్ మారిపోయింది కొన్ని లగ్జరీస్ అవసరము అయినవి. ఈ వాళ్ల లగ్జరీస్ నిత్యావసర వస్తువులైనవి ప్రజల అలవాట్లు పద్ధతులు మారిపోతున్నవి. కాని మన జీవన పరిస్థితి ఏమిటి, మన కుటుంబ ఆదాయ పరిస్థితి ఏమిటి, మన దేశ ఆర్థిక పరిస్థితి ఏమిటి అనేది కూడ ఆలోచించవలసివుంటుంది. అయితే మన దేశం బడ్జెట్ ఏమిటి? పన్నులు ఎంత అవసరము, మన ఆర్థిక పరిస్థితి ఏమిటి - అని ఆలోచింపగలిగిన శక్తి సామర్థ్యాలు గలవారు 4 కోట్ల జనాభాలో 50, 60 లక్షల మంది ఉన్నారు. వారు యీ దేశంయొక్క అవసరాలు, క్లిష్ట పరిస్థితులు తెలుసుకోగలిగిన శక్తి సామర్థ్యాలు కలవారు. వారే చదువుకొన్నవారు వారు యీనాడు దేశ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా తమకు జీతాలు పెంచమంటున్నారు. ప్రతి వర్గంలోను అసంతృప్తి క్రియేట్ చేయడానికి ప్రయత్నించటం మంచిది కాదు మన ఆంధ్రదేశంలో కరువు వచ్చింది మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు

మన రాష్ట్రంలో అనావృష్టివల్ల కరువు వచ్చింది గత సంవత్సరం అతివృష్టివల్ల కరువు వచ్చింది ఈ పరిస్థితిలోకూడ ప్రజలయొక్క అవసరాలు తీర్చటానికి, ప్రజలను సంతృప్తిపర్చటానికి ప్రభుత్వం ముందుకువచ్చి 50, 60 లక్షల రులు ఫ్రీగా ఇస్తున్నది నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద రైతులకు భూమి అభివృద్ధి కోసం లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులద్వారా లాంగ్‌టరమ్‌లోన్స్ ఇవ్వటానికి ప్రయత్నం చేయటం సంతోషించవలసిన విషయము. ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చటానికి పనిచేస్తున్నగనే విషయం ఆలోచించకుండా, అది లేదు, ఇది లేదు అని మాట్లాడటం సమంజసంగా లేదు ఎన్ జి ఒ లు మన రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవలసిఉంది ప్రభుత్వం ఎన్ జి ఒ లకు ప్రతి సంవత్సరం 10, 15 రు పెంచటం తిరిగి వారు స్ట్రయిక్ చేయటం, ముఖ్యమంత్రిగారు మళ్లీ 5 రు పెంచామని అనటం— ఇది ప్రతి సంవత్సరం అలవాటు అయినది ఇక యీ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుందో అర్థం కావటంలేదు ప్రతి మూడు నెలలకు ఎన్ జి ఒ లు స్ట్రయిక్ నోటీసులివ్వటం జరుగుతున్నది వారు స్ట్రయిక్ నోటీసులిస్తున్నప్పుడల్లా 5, 10 రు చొ న పెంచుకొంటూ పోతుంటే — మన ఆర్థికపరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించండి ఈనాడు ట్రేడ్ యూనియన్ మూవ్‌మెంట్‌లాగా ఎన్ జి ఒ అసోసియేషన్స్ తయారైనవి. ప్రభుత్వం ఎన్ జి ఓస్ అసోసియేషన్స్ కలిసి కూర్చుని— "మేము యీ నాలుగు సంవత్సరాలవరకు జీతాలు పెంచమని అడగము, మాకు యీ పది రులు ఇవ్వండి, యీ 15 రు లు ఇవ్వండి" అని ఎన్ జి.ఒ అసోసియేషన్స్ ప్రభుత్వాన్ని అడగటం ధర్మంకాని, ప్రతి నాలుగు నెలలకు స్ట్రయిక్‌చేసి, ప్రతిసారి అలవెన్స్ పెంచమని అడగటం అధర్మము, ఎగ్రికల్చరిస్ట్స్ గురించి ఎవరూ మాట్లాడటంలేదు మిర్చి క్వింటల్ 450 రు ఉన్నది యీనాడు 150 రులకు పడిపోయింది. వర్జీనియా పొగాకు, నాటు పొగాకు చాలా దెబ్బతినిపోయింది నాటు పొగాకు, మిర్చి ఫుడ్ కార్పొరేషన్ వచ్చి కొంటుందట అదేమిటో నాకు అర్థం కాలేదు ఫుడ్ కార్పొరేషన కొంటుంది, సెంట్రల్ గవర్నమెంట్ సహాయం చేస్తుంది అని మాట్లాడుతున్నారు కాని, సెంట్రల్ గవర్నమెంట్ వచ్చేదిలేదు భారత ప్రభుత్వం క్రింద ఎగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నట్లుగా మన ఆంధ్ర దేశంలో కూడ ఎగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టి దానికి రెండుమూడు కోట్ల షేర్ కేపిటల్ పెట్టి మధ్యవర్తులు, వ్యాపారస్తులు రైతులు పండించే పంటల ధరలు తగ్గించకుండా ఉండేటట్లు ప్రయత్నం చేయాలి ఇవాళ వ్యాపారస్తులు ధరలు కంట్రోలు చేస్తున్నారు మిర్చికి, పొగాకుకు ఇతర కమర్షియల్ క్రాప్స్‌కు కనీసధర నిర్ణయించాలి. ఇపుడు మిడిల్ పీపుల్, వ్యాపారస్థులు ఒక యూనియన్‌గా తయారై ధరలు తగ్గిస్తున్నారు కాబట్టి ప్రభుత్వమే మార్కెట్‌లో ప్రవేశించి కొనాలి అపుడు వ్యాపారస్థులు సరైన ధరలకు రైతులనుండి కమర్షియల్ క్రాప్స్ కొంటారు ఇవాళ అన్ని కులాలవారు బి.ఎ. ప్యాసై ఉద్యోగం కావాలంటున్నారు మంగలివృత్తి చేసేవారు బి ఎ. పాసై ఉద్యోగం కావాలంటున్నారు చాకలివృత్తి చేసుకొనేవారు బి.ఎ పాసై ఉద్యోగం కావాలంటున్నారు ఇది ఇవాళ ప్రపంచధోరణి అయిపోయింది ఇవాళ మన

దేశ జనాభా 50 కోట్లు ఉంది ఇందులో 16 కోట్లమంది బి.ఎ చదువుకొన్న వారు ఉన్నారు ఇంతమందికి ఎల్లా ఉద్యోగం ఇవ్వాలి ఇంజనీర్స్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా వచ్చింది. 5 సం॥ల కోర్సును 3 సం॥ల కోర్సుగా చేసి అనేకమంది ఇంజనీర్స్‌ను తయారుచేశాము వారి సంఖ్య పెరిగింది. వారికి ఉద్యోగం దొరకటంలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయితే ఇంకా కొంతమందికి నిరుద్యోగం ఏర్పడుతుంది వారికి ఏదో ఒకవిధంగా జీవనోపాధి కల్పించాలి ఈ ఇంజనీర్స్‌కు టెక్నికల్ నాలెడ్జి ఉంది కాబట్టి వారందరితో ఒక కార్పొరేషన్ లాంటిది పెట్టి, దానికి ఒక కోటి రూ.లు అప్పు ఇచ్చి వారికి కాంట్రాక్ట్ ఇస్తే—వారు చిత్తశుద్ధితో దేశభక్తితో యీ కాంట్రాక్ట్సు సామర్థ్యంగా శక్తిసామర్థ్యాలతో నిర్వహించగలుగుతారు వారు యీ విధంగా దేశసేవ చేసినట్లు అవుతుంది ఇవాళ ఎవరికో టెక్నికల్ నాలెడ్జి లేనివారికి కాంట్రాక్ట్సు ఇస్తుంటే—మళ్ళీ రివైజ్డు ఎస్టిమేట్స్ వస్తున్నవి కాబట్టి కాంట్రాక్టు యీ ఇంజనీర్స్‌తో కూడిన కార్పొరేషన్‌కు ఇస్తే అట్లాంటి ఇబ్బంది ఏర్పడదు. ఇపుడు రిట్రెంచ్ అయిన ఇంజనీర్స్‌కు అందరకు ఉద్యోగాలు చూపించటం అసంభవము There will be unemployment of 31 supervisors, engineers, etc Where is the opportunity to give employment to all when we are going to complete works-after completion there is no necessity for the engineers సివిల్ ఇంజనీర్స్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్, మెకానికల్ ఇంజనీర్స్‌కు సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉద్యోగాలు ఇచ్చే విషయంలో మనకు ఈక్వల్ రిప్రజెంటేషన్ కావాలని కోరుతున్నాను స్టేట్ ఫైనాన్షియల్ రిసోర్సెస్ విషయం వచ్చినపుడు మనం సెంట్రల్ గవర్నమెంట్‌కు చెబుతున్నాము ఎక్సైజ్ డ్యూటీలో మనకు న్యాయమైన షేర్ రావాలి. మనం పొగాకులో 100 కోట్ల రు.ల ఎక్సైజ్ డ్యూటీ కడుతున్నాము కమర్షియల్ క్రాప్స్‌కు ఎక్సైజ్ డ్యూటీ కడుతున్నాము మనకు దానికి తగిన ఈక్వల్ షేర్, ప్రపోర్షనేట్ షేర్ రావటంలేదు, అందుకు ముఖ్యమంత్రిగారు గట్టిగా కృషి చేయాలి. భాషావిషయంలో ముఖ్యమంత్రిగారు ఏవిధంగా అయితే దేశంలో యూనిటీ సాధించాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారో, అదే రీతిగా మన రిసోర్సెస్ పెంచుకోటానికి సెంట్రల్ గవర్నమెంట్‌తో పోట్లాడి రిసోర్సెస్ తీసుకురావటానికి ప్రయత్నంచేయాలని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏ సమస్యనైనా పరిష్కరించగలరు వారు సాధించలేని విషయం లేదు ప్రొహిబిషన్ గురించి అందరం మాట్లాడుతున్నాము డబ్బులేనికాలంలో మేము ఎం ఎల్ ఏ లము అయినాము. రోడ్ వేయాలంటే డబ్బులేదంటున్నారు. ఒక బ్రిడ్జి కట్టమంటే డబ్బులేదంటున్నారు ప్రజలు నాలుగోవంతు కంట్రిబ్యూషన్ ఇస్తామన్నా డబ్బులేని స్థితిలో ప్రభుత్వం ఉంది కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిజలింగప్పగారు తన స్టేటులో ప్రొహిబిషన్ ఎత్తివేశారు ఆయనను అడిగినవారు ఎవరూ లేరు. మొరార్జీగారు ఢిల్లీలో కూర్చుని ఉపన్యాసాలు చెబుతూ ఉంటారు మన రాష్ట్రానికి హెచ్చు డబ్బు ఇవ్వమంటే ఆలోచిస్తామంటారు. డబ్బును ప్రొవైడ్ చేయలేనప్పుడు నీతులుచెప్పి ప్రయోజనం లేదు కంప్లీట్‌గా ప్రొహిబిషన్‌ను ఎత్తివేయండి.

Let us scrap prohibition—that is the total demand of every Congress member, three-fourths of the Congress members are in favour of abolishing prohibition. Why should we have it? ఈనాడు చాలామంది త్రాగుతున్నారు. ఇలిసిట్ లిక్కర్ ఇచ్చి వారి ప్రాణాలు తీసేబదులు ఫ్యాక్టరీలో మంచిసారాయి తయారుచేసి సప్లయి చేస్తే బాగుంటుంది. మనం మొండిపట్టు పట్టుకొని కూర్చుని మొరార్జీ గారిని సంతృప్తి పర్చేటందుకోసం మనం స్టేటుఇంటరెస్ట్ పాడుచేసుకొంటాము. ప్రజల అవసరాలను నిర్లక్ష్యంచేయకుండా ఉండి, ప్రజలను ఇబ్బంది పెడతాము, అనే అభిప్రాయంతో ఉండటం మంచిది కాదు. వెంటనే జూన్ జులై లోపలే, ఈ బడ్జెటు సెషన్ లోపలే దీనిని వెంటనే రద్దుచేయాలని మనవి చేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) —అధ్యక్షా, గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఈ budget పై చర్చలు చూసినట్లయితే ప్రతిపక్షాల వారి కంటె ప్రభుత్వ పక్షంవారే ఈ ప్రభుత్వం యొక్క తీరుతెన్నులు తీవ్రంగా విమర్శించటం గమనార్హమై యున్నది. అంతేకాకుండా ప్రతి పక్ష సభ్యులలో కంటె వారిలోనే నిరుత్సాహం నిస్పృహ, ఎందుకురా ఈ శాసన సభా సభ్యునిగా ఎన్నికైనాను అనే బాధ వ్యక్తం చేస్తున్నట్లుగా కన్పిస్తూయున్నది. ఇది ఒక్కటే చాలు. ఇది ఒక బరోమీటర్. దీనినిబట్టి చూసినట్లయితే ఏ నియోజక వర్గం నుంచి వచ్చిన అభ్యర్థి అయినా సరే ఏ శాసన సభ్యుడు అయినా సరే తన నియోజకవర్గంలో కాని తన జిల్లాలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపట్ల గాని ఈ ప్రభుత్వం యొక్క దృష్టి ఏ రకంగా ఉన్నదో అర్థం అవుతున్నది. అక్కడ ప్రజలు పడుతున్న బాధలు ఇక్కడ మాట్లాడుతున్న సభ్యుల ముఖంలో నుంచి చూస్తునే ఉన్నాము. దీనిని బట్టి ఈ ప్రభుత్వం సంపూర్ణంగా తన విద్యుక్తధర్మాన్ని నిర్వహించడంలో విఫలం అయిందని చెప్పక తప్పదు. ఏ రంగంలో తీసుకున్నా సరే, ప్రతి రంగంలో కూడ ఒక విధమైన నిరాశ నిస్పృహ నిరంతరం నృత్యం చేస్తున్నటువంటి పరిస్థితి మనకు కళ్ల ఎదుట స్పష్టంగా కనబడుతున్నది. ఈ పరిస్థితులలో కర్తవ్యం ఏమిటి అని ఆలోచన చేసుకోవలసిన అవసరం అటు ప్రభుత్వానికి ఇటు ప్రతిపక్షానికి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితులలోనే కృపలానీ గారు పార్లమెంటులో సూచించిన సూచనను గమనించవలసిన అవసరం ఉన్నది. ఆర్థిక సంక్షోభం అనండి, ఆర్థిక మాంద్యం అనండి, ఆ పరిస్థితులలో పడికొట్టుకుపోతున్న సమయంలో అందరియొక్క సమిష్టి కృషి, సమిష్టి మేధస్సుశక్తి అవసరమని భావించవలసిన తరుణం ప్రస్తుతం ఆసన్నమైనది. ఏదో బలాన్ని చూసుకొని ఏదో ఒక రకంగా కఱ్ఱపెత్తనం ద్వారా ప్రభుత్వాన్ని నడిపించాలనే ధోరణితో ఈ ప్రభుత్వం ప్రజల యొక్క అవసరాలు గుర్తించకుండా అధోగతిపాలు చేయడానికి తలపెడుతున్నదని, స్వీయ అభిమానుల యొక్క అభివృద్ధికే ప్రయత్నం చేస్తున్నదని అనుకోవడంలో తప్పు ఏమి లేదని నేను భావిస్తున్నాను. ఏమిటి ఈ ఆర్థిక మాంద్యం, ఏ రకంగా వచ్చినదని ప్రశ్నించినట్లయితే, మనం ఖర్చు పెడుతున్న డబ్బు ప్రతి సంవత్సరం ఒక సంవత్సరానికి ఒక సంవత్సరం తక్కువ ఖర్చు పెడుతున్నామా, మన budget ఏ రకంగా ఉన్నదని పరిశీలన చేసినట్లయితే చాల విస్మయం కలుగుతుంది 1964-65

లో మన budget రు 150 కోట్లు 68—69 లో రు 199 కోట్లు budget వేసుకొన్నాము. రు. 150 నుంచి షుమారు 200 కోట్ల వరకు మన budget పెరిగింది. 50 కోట్ల రూపాయలు పెరిగినప్పటికీ ప్రజల కొలుకు సమస్యలు ఏవీ తీర్చలేని పరిస్థితిలో ఉన్నాము ప్రతిదీ కూడ వాయిదా ధోరణి కన్పిస్తున్నది గాని ఏ ఒక సమస్యను తీసుకొని సునిశితంగా పరిశీలన చేసి పరిష్కారం చేసే ప్రయత్నం మాత్రం కన్పించడంలేదు అందుకు విచారించవలసిన అవసరం ఉన్నది. అన్ని రంగాలకంటె వ్యవసాయ రంగంలో నిరాశ నిస్పృహ ఎక్కువ కన్పిస్తున్నది. వ్యవసాయదారుడికి కావలసిన విత్తనాల సరఫరా గాని నీటి వసతులు కల్పించటంలో గాని. ఎరువులు సరఫరాలో గాని మేలురకం పనిముట్లు సరఫరాలో గాని అశ్రద్ధ వహిస్తున్నది. ప్రభుత్వం పూర్తిగా అలక్ష్యం వహిస్తున్నదని చెప్పవచ్చు. 100కి 80 మంది ఉండి ఈ దేశం యొక్క ఆర్థిక సౌష్టవానికి ప్రధాన భాగంగా పరిగణించబడే వ్యవసాయ దారుని యొక్క పరిస్థితి చూచినట్లయితే చాలా ఘోరంగా ఉన్నది అందులో చాల మంది ఎరకంగా యిబ్బంది పడుతున్నారో వేరే చెప్పనవసరం లేదు ఆర్థికంగానేమి, సాంఘికంగానేమి, విద్యా విషయంలోనేమి, వైద్య విషయంలోనేమి అనేక రకాలుగా ఏటువంటి సహకారం లేకుండా ఈ రోజు గ్రామాలలోని ప్రజానీకం, రైతులుగాని, కూలీలు గాని చాల అగచాట్లు పడిపోతున్న విషయం నేను తమ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను వి బి రాజుగారు మా జిల్లాలో పర్యటన చేసి గ్రామాల వెంబడి వెళ్ళి ఏ రకమైన మనుష్యులను చూశారు అంటే—అర్ధ ఆకలితో మాడిపోతున్న వారు దిగంబరులైన వారు, తలకునూనె కూడ రాసుకోలేకుండా, జుట్టు ఎండిపోయి పీక్కుపోయిన కళ్ళతో బాధ పడిన ప్రజానీకాన్ని రాజుగారు స్వయంగా చూసి ఉన్నారు వారిని ఏ రకంగా ఆదుకోవాలి అనే పరిస్థితి వచ్చినప్పుడు, మనయొక్క budget యొక్క అంకెలు చూసుకొని క్రింద మీద తారుమారు అవుతున్నాము గాని వారికి ఏరకంగాను సమాధానం చెప్పలేని పరిస్థితిలో తయారై ఉన్నాము దీనికంతా కారణం ఎక్కడ ఉన్నది? 20 సంవత్సరాలుగా దేశాన్ని అచ్ఛిన్నంగా పరిపాలన చేస్తున్నప్పటికీ కూడ ఏ సమస్య పరిష్కారం చేసుకోని పరిస్థితిలో ఉన్నాము విద్యావిషయంలో ప్రపంచ దేశాలలో చాల వెనకబడి ఉన్నది మన భారతదేశం అని చెప్పుకుంటున్నాము ఈ నాటికి కూడ వెనకబడి ఉన్నది ఒక అంగుళం కూడ ముందుకు సాగలేదు. ఆ పరిస్థితిలో ఈ రోజున ఎటువంటి దౌర్భాగ్య పరిస్థితి మనకు వచ్చినది అంటే ఈ రోజు చదువుకోవడం మాకు ఒక పొరపాటుగా వచ్చినది ఈ నష్టం వారు ఎందుకు చదువుకోవాలి వీరందరు చదువుకొని ఉద్యోగాలకు ఎగబడితే ఏమి చేయాలి అంటే ప్రభుత్వం ఎందుకు? ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం చేయవలసిన కనీస ధర్మం బాధ్యత ప్రభుత్వం మీద లేదా? చదువుకోవడం తప్పా దోషమా, పాపమా? దేశంలోని మేధాశక్తిని పెంపొందింపజేసి వైజ్ఞానికంగా ప్రజలను ముందుకు తీసుకువచ్చి విద్యావంతులను చేసి వారికి తగిన ఉపాధి కల్పించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది అది విస్మరించి చదువుకోవడమే తప్పు అని భావించినట్లయితే అది మహాదోషం అని నేను భావిస్తున్నాను. ఇతర

దేశాలకు వెళ్ళిన ఏ విద్యావంతుడైనా, విదేశాల నుంచి మళ్ళీ మన దేశానికి రావడానికి యిష్టపడడం లేదు. మనకంటె అనేక రకాలుగా విద్యావిషయాలలో ఎంతో percent ముందుకు పోయిన విదేశాలవారు మన దేశంలో ఉన్న విద్యావంతులైన వారిని, యువకులను ఆకర్షించి ఎక్కువ జీతాలు యిచ్చి వారిని అక్కడ పెట్టుకొనే పరిస్థితిలోనే, ఈ స్వల్ప కాలంలో కూడ మనం వారికి తగిన ఉపాధి కల్పించలేక పోతున్నాము. దేశభక్తి కలిగియుండి వారియొక్క మేధస్సుతో దేశ సౌభాగ్యానికి కృషి చేద్దాము అనే సంకల్పంతో ఏ యువకుడు అయినా తిరిగి వస్తే అతను ఈ నాటి వరకు ఉద్యోగంలేని పరిస్థితిలో ఉన్నాడు. విశాఖపట్టణం జిల్లాలో ఎలమంచిలి తాలూకాలో M. A Pass అయి PHD అయి ఉద్యోగం దొరకక వ్యవసాయం చేసుకుంటూ కూర్చున్నాడు. ఇటువంటి పరిస్థితి దేశంలో కన్పిస్తున్నది. తమరు ఈ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. మనకు ఉన్న వనరులు పెంపొందింపచేసుకొని, సరైన అవకాశాలు కల్పించుకొని వాళ్ళందరికి ఆర్థిక సౌష్టవం చేకూర్చేదానికి ప్రభుత్వం సంకల్పం చేసుకోవలసిన అవసరం ఉన్నది. మనదృష్టి అంతా పెద్దపెద్ద విషయాల మీద పరుగెడుతుంది. నాగార్జునసాగర్ కట్టాముగాదు, మరొక ఒట్ట కట్టాముగాదు అని అనుకుంటాము గాని తాత్కాలికంగా త్వరితంగా ప్రజలకు ఉపయోగపడే చిన్న తరగతి, మధ్య తరగతి నీటి వనరుల విషయంలోనే ప్రభుత్వం చిన్నచూపు చూడడం దీనికి ప్రధానమైన కారణంగా కన్పిస్తున్నది. వ్యవసాయాభివృద్ధి మీద ఎంత ధనాన్ని వెచ్చిస్తూ ఉన్నది, వ్యవసాయాభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నది, పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత ధనాన్ని ఖర్చుచేస్తున్నదని, ఆ అంకెలు చూసినట్లయితే మనకు చాల నిస్పృహ కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను. నా దగ్గర 61, 63, 64 లెక్కలు ఉన్నాయి. దానిలో చూసినట్లయితే industries మీద ప్రభుత్వం 59.2% ఖర్చుపెట్టినట్లయితే, agriculture మీద 3%, 4% ఖర్చు పెడుతున్నది. ఇంత వ్యత్యాసంతో agriculture ఉన్నట్లయితే దేశంలో అన్నం చాలడం లేదు, తిండి చాలడం లేదు, ఈ కొరత ఎలా నివారించడం అనే ప్రశ్నకు ఎవరు సమాధానం చెపుతారు. మనం ఏర్పాటు చేసుకొన్న ప్రణాళిక విధానం లోనే దోషం ఉన్నది. 20 సంవత్సరాల రాజ్య పరిపాలనలో ప్రజలతాలూకు సమస్యలు ఎక్కడివక్కడ త్రోసి పారేసి వాళ్ళందరినీ యివ్వాళ అర్థ ఆకలితో మాడ్చి చంపుతుందో అటువంటి ప్రణాళిక వ్యవస్థ మాత్రం మన దేశానికి అక్కరలేదు అని యీ నాడు గుర్తించడం చాల అవసరం అని మనవిచేస్తున్నాను. Allot చేయడంలోనే ఈ దోషం అంతా ఉన్నది. ఏది ప్రధానం, ఏది అప్రధానం, ఏది ముందు తీసుకోవాలి, ఏవి వెనుక తీసుకోవాలి, దేనికి ఎంత బరువు యివ్వాలి, ఈ రకంగా పరిష్కారం చేసుకోవాలి అని ఢిల్లీలో కూర్చున్న పెద్దలు ఈ సమస్యలతో సంబంధం లేని పెద్దలు వారు అక్కడ నుంచి గీతలుగీసి, ఈ గీతలు దాటకూడదు అని వారు అంటే మనం ఆ రకంగా తయారైనాము. ఆ విషయాన్నే ముఖ్యమంత్రిగారు budget లో కూడ చెప్పారు. మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మన వనరులను దృష్టిలో పెట్టుకొని ఏరకంగా ప్రజానీకానికి అవకాశాలు కల్పించాలి అనే విషయం మనం

చూసుకోవడం మానివేసి వారి పెత్తనానికి, ఆ కొరడా ఝుళిపింపుకు మనం యిక్కడ గీతలు గీసి వ్యవహారం చేస్తున్నాము అంటే ఈ రాష్ట్రంలో ప్రజల యొక్క అవసరాలను సంపూర్ణంగా ప్రభుత్వమే అశ్రద్ధ చేస్తున్నదని తమద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను అది చాల అక్రమమైన విషయం కేంద్రం ఎప్పుడూ కూడ ఆంధ్రమీద సవతి తల్లిప్రేమే చూపిస్తున్నది ఆంధ్ర తాలూకు ఏ విషయం అయినాసరే వారు చిన్న చూపు చూస్తున్నారు. ఇటీవల తమకు అందరికీ తెలిసే ఉంటుంది All India Radio ప్రసారాలలోని కాలవ్యవధిని కుదింపు చేశారు ఆ కుదింపు ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌కే వర్తించింది పొదుపు అనే పేరు పెట్టి మనకు పని చేసే Hours ను తగ్గించివేశారు ఇది మద్రాసుకు వర్తించలేదు మద్రాసులో A కేంద్రం గం 12 40 ని లు పని చేస్తే హైదరాబాద్ మాత్రం గం 8 15 ని లు పని చేస్తున్నది అక్కడ కోత లేదు ఇక్కడే కోత వచ్చినది అదే రకంగా వివిధ భారతి relay లో కూడ మనకు అన్యాయం జరుగుతున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి ఆకాశవాణి కేంద్రం ద్వారా ఆంధ్రులకు అన్యాయం జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వం వెంటనే గమనించి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి మనకు అన్యాయం జరగకుండా, కోతపడకుండా మన తెలుగు సంస్కృతిని, తెలుగు భాష, తెలుగు వారి యొక్క జీవన వికాసం పెంపొందింప చేయడానికి ఆకాశవాణి ప్రసారాలలో ప్రముఖమైన స్థానం కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వి. బి. రాజుగారు మా జిల్లాకు వచ్చినప్పుడు హృదయ విదారకమైన అన్ని పరిస్థితులు చూశారు హృదయాలు చల్లపడేటట్లుగా అక్కడ మాట్లాడి యిక్కడికి వచ్చారు ఇక్కడకు వచ్చిన తరువాత జిల్లాకు 10 లక్షల రూపాయలు కరువు నివారణ పథకాలకు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు ఈ పదిలక్షలూ ఎటూచాలనివి కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆలోచించి కనీసం ఒక కోటి రూపాయిలైనా యిస్తేగాని విశాఖ జిల్లాలో కరువు ప్రాంతాలను ఆదుకోవడానికి అవకాశం వుండదని మనవి చేస్తున్నాను మరొక విషయం చెప్పి ముగిస్తాను మంచినీటి విషయంలోనూ జిల్లాలో చాలా తాలూకాలలో నవంబరు నెలలో కూడా 40 అడుగుల లోతు త్రవ్వి నూతులలో నీళ్లుపడక చాలా బాధలకు గురిఅవుతున్నారు అక్కడ కూడా యిప్పుడు యిస్తున్న డబ్బు ఏమాత్రం చాలదు అధికంగా కేటాయించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తూ, యీ విషయాలన్నింటికి దృష్టిలోకి తీసుకోవలసినదిగా మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

شری احمد حسین — مسٹر اسپیکر سر - آج پانچ روز سے اس ایوان میں بجٹ پر بحث جاری ہے - مقاصد کے اعتبار سے اپوزیشن کے ساتھ ساتھ اس کانگریسی حضرات بھی تبصرہ کرتے ہیں - سنہ ۶۸-۶۹ء کا بجٹ کروڑوں روپیہ کے خسارے کے ساتھ ایوان میں پیش کیا گیا ہے - ٹیکس کے اضافے کے باوجود بجٹ خسارے میں ہے - حکومت اب جبکہ راشننگ کو نافذ کرکے آگے بڑھی ہے حیدرآباد میں جب راشننگ نہیں تھی اوسوقت ۳۸ پیسے کیلو چاول بک رہا تھا - جو اناج ۳۸

سستے میں مل رہا تھا افسوس کہ وہی اناج اسوقت ۹۲ پیسے میں مل رہا ہے ۔ عوامی حکومت کی خلافت والے جمہوریت کا دعوی کرنے والے عوام کو خوشحال نہیں رکھ سکے ۔ جس دور کو عوام غلامی کے دور سے تعبیر کیا کرتے تھے اسوقت ۶ سیر فی روپیہ اناج ملا کرتا تھا ۔ اور آج اناج کی قلت ہے ۔ طلبا کیلئے تعلیم حاصل کرنا دشوار ہے ۔ وہ والدین جو پیٹ و نیم پیٹ کرکے فاقہ کشی کرکے اپنے بچوں کو تعلیم دلانا چاہتے ہیں جو اپنے بچوں کو انجینیر و ڈاکٹر بنانا چاہتے ہیں ۔ جسکے لئے زور دیا جاتا تھا کہ ملک کو قوم کو انجینیروں اور ڈاکٹروں کی ضرورت ہے آج یہ حالت ہے کہ طلباء تعلیم پانے کیلئے کالجس اور یونیورسٹیز کا دروازہ کھٹکھٹا رہے ہیں اور انکو اڈمیشن نہیں ملتا ہے ۔ انکی تعلیم کا بندوبست نہیں ہوتا ہے ۔ عوام کی خدمت کرنے کی بجائے آر کمڈ سس اسپیشل اسورٹڈ گارڈوں میں بھر رہے ہیں ۔ بانگ بلند دعوی کرتے ہیں ۔ صرف دکھانے کیلئے بیانات دیتے ہیں اور آر کمڈیس گارڈوں میں بھرتے ہیں عوام کی پریشانیوں پر غور نہیں کرتے

ضلع پریشد اور پنچایت راج کے تعلق سے میں کہونگا کہ اس سے کوئی فائدہ نہیں ہے ۔ میں کہونگا کہ ضلع پریشد اور پنچایت راج کو تحلیل کیا جائے تو عوام خوشحال رہیں گے ۔ ضلع پریشد کی وجہ سے ملک کا کروڑوں روپیہ بیکار خرچ ہو رہا ہے ۔ پنچایت راج صرف ایک بہانہ اور ڈھکوسلا ہے ۔ میں بھی پنچایت سمیتی اور ضلع پریشد کا ممبر ہوں ۔ اضلاع کی حالت یہ ہے کہ پانی کے قطرے قطرے کے لئے عوام ترستے ہیں اب موسم گرما آرہا ہے ۔ لیکن انکو پانی سربراہ کرنے کا کوئی خاطر خواہ انتظام نہیں ہے ۔ ایسے پنچایت راج کی عوام کو ضرورت نہیں ہے ۔ ڈائرکٹ حکومت چلائیے ۔ جتنے خانے جتنا اضافہ ہونگے اتنا ہی خراب نظم و نسق ہوگا ۔

دوسرے یہ کہ ہوم گارڈز میں زیادہ تر آر ۔ ایس ایس کے لوگ جمع ہوگئے ہیں ۔ اس ہوم گارڈ کو تحلیل کردیا جائے ۔

تیسرے یہ کہ تلنگانہ اور آندھرا کے بیان سے جو ڈھنڈورا پیٹا گیا تھا وہ غلط ثابت ہوا اور تلنگانے کے حقوق کو تلف کیا گیا ۔ تلنگانہ کا کروڑوں روپیہ حکومت کے پاس ہے ۔ تلنگانے سے جو وعدے کئے گئے تھے انکو پایہ تکمیل تک نہیں پہنچایا گیا ۔

Smt B Sarojini Devi —How can the hon Member say that only R S S people are being recruited into Home Guards

شری احمد حسین ۔ بالکل وثوق کے ساتھ کہا جاسکتا ہے ۔ ثبوت دیا جاسکتا ہے کہ آر ۔ ایس ۔ ایس کے شامل ہیں ۔

مسٹر ڈپٹی اسپیکر ۔ وہ یہ پوچھ رہے ہیں کہ کیسے تعداد انکی زیادہ ہے

شری احمد حسین ۔ یہ حکومت کا فریضہ ہے کہ انکی تعداد معلوم کرے

Smt B Sarojini Devi —Vague allegations should not be made here in the House

شری احمد حسین ۔ میں سمجھتا ہوں کہ آر۔ ایس۔ ایس کے نام سے متعدد جانوں کو تکلیف ہو رہی ہے ۔ جنائی نوسیدہ نہیں رہ سکے ۔ متعدد جانوں تحقیقات کرینگی تو معلوم ہوگا کہ فسادات کے پیچھے انہیں کا ہاتھ ہے آج مسلمانوں کے تعلق سے مسلمانوں کے نام سے جو تعصب برتا جارہا ہے میں مثال کے طور پر کہونگا کہ حیدرآباد میں ایک مدرسہ ”مدرسہ جامعہ نوریہ النبویہ“ ہے وہاں تعلیم دیجاتی ہے ۔ وہاں کسی مخبر کی اطلاع کی بنا پر دھاوا کیا جاتا ہے ۔ پولیس کے کئی جوان انسپکٹرس وہاں دھاوا کرتے ہیں ۔ کہا یہ گیا تھا کہ وہاں آر۔ ایس و اسوییشن ہے ۔ اسی بنا پر دھاوا کیا گیا ۔ میں پوچھونگا کہ کیا سی ۔ آئی ۔ ڈی کا محکمہ اتنا کمزور ہوگیا ہے ۔ کیا وہ کسی اور ذریعہ سے تحقیقات نہیں کرسکتا تھا جو پولیس کے دھاوے کی ضرورت ہوئی ۔ اگر میں کہوں کہ کسی گردوارے میں ہتھیار ہیں تو کیا پولیس کا دھاوا کرکے انکو اسطرح ذلیل کرنے کی کوشش کریں گے ۔ جبکہ اس مدرسے کی تلاشی لیگئی تو وہاں سے ایک لکڑی کا ٹکڑا بھی برآمد نہیں ہوا ۔ کیا ایسی صورت میں اس غلط مخبری کرنے والے کو سزا دینے کی کوشش کیجائیگی ۔ ایک مرشد و مشائخ جو دینی تعلیم کی کوشش کرتے ہیں انکے ساتھ یہ سلوک کیا جاتا ہے ۔ جو ہمارے ایم ۔ ایل ۔ اے اور منسٹرس ہیں انکے خلاف بھی رشوت ستانی کی تحقیقات کیجئے ۔ ہر ممبر جب منتخب ہوکر آتا ہے تو انکی جائیداد کی لسٹ طلب کیجئے کہ انکی کہاں کہاں کتنی جائیداد ہے ۔ سنٹرل گورنمنٹ سے لیکر ہر اسٹیٹ گورنمنٹ میں رشوت ستانی کا بازار گرم ہے ۔

(گھنٹی بجائی گئی) ۔ ابھی آپ نے دس منٹ دینے کا وعدہ کیا تھا

دوسرے الکٹریسٹی کے تعلق سے میں عرض کرونگا کہ آندھرا پردیش کو آندھیرا پردیش کے نام سے موسوم کیا جاتا ہے ۔ میری کانسٹی ٹیونسی کا حال میں کہونگا کہ ۵ سال سے ایک کھمبا بھی نہیں جل رہا ہے ۔ الکٹریکل انجینیر صاحب کو خود کارپوریشن سے لکھا جاتا ہے تو ۴ سال سے کوئی ایکشن نہیں لیا گیا ۔ کہا جاتا ہے کہ کیبل فالٹ ہے ۔ عوام کی ضروریات زندگی متاثر ہورہے ہیں ۔ میونسپل اڈمنسٹریشن کے تعلق سے میں کہونگا کہ بلدیہ میں ہنگامے ہو رہے ہیں ۔ کام کرنے سے بلدیہ کا عملہ قاصر ہے ۔ کانگریس کے سشن میں بلدیہ کی گاڑیاں اور ملازمین جھنڈیاں اور پنڈال وغیرہ بنانے میں مصروف ہیں ۔ عوام کا پیسہ خرچ کیا گیا اور بلدیہ کی منظور شدہ سڑکوں کی تعمیر کو روک کر کانگریس کے سشن کے لئے عملہ مصروف کیا گیا ۔ میں اوقاف کے تعلق سے بھی کچھ عرض کرونگا ۔ مکہ مسجد ہندو اوقاف کی بجائے مسلم اوقاف کے تحت لیجائے ۔ عوام کے منتخب کردہ ارکان جو ہیں انکے زیر انتظام کیا جائے ۔

مرسلادوں کو مسمار کرکے روڈس تعمیر کی جارہی ہیں - بارہا نمائندگی کرنے کے باوجود کوئی انتظام نہیں کیا جا رہا ہے ۔ (گھنٹی بجائی گئی) سکریٹری -

శ్రీ దిడిగి సత్యనారాయణ, చేవెళ్ళ — అధ్యక్షా, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశ పెట్టిన బడ్జటు చూస్తే हलवे की दुकान पर मुरदा की फातेहा అన్నట్లు వున్నది అంటే ఒంగట్లో బెల్లం అయ్యా లింగానికి సమర్పయామి అన్నట్లు పన్నుల రెట్టింపు నూరుపాళ్లు, దుర్వినియోగం 110 పాళ్లు, అభివృద్ధి పది పాళ్లు వినాశం 110 పాళ్లు, సత్యం 5 పాళ్లు, అసత్యం 110 పాళ్లు అన్నట్లు వుంది పంచాయతీరాజ్ తీసుకుంటే నిధులు లేక ఎప్పుడో దివాళా తీసింది పొదుపు పేరుతో एक म्यान में दो तलवार ఒక ఒరలో రెండు కత్తులు అన్నట్లు జిల్లా అభివృద్ధి సంఘాలు ఏర్పాటుచేశారు ఖర్చు దుబారా చేశారు ఖర్చు రెట్టింపు చేశారు, అంతేగాని, పొదుపు ఏమిటో నాకు అర్థం కావడం లేదు పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామాలలో అభివృద్ధి బదులు కక్షలను రెట్టింపు చేశాయి. ప్రజలలో అశాంతిని పెంచివాయి గ్రామాభివృద్ధి ఏమీ చేయలేదు సహకార సంఘం చూస్తే लाठी जिसकी भैंस उसकी అన్నట్లు చేశారు.

ఎన్నికల పద్ధతి వుంది జిల్లా సహకార సంఘాలు—జిల్లా బ్యాంకుల ఎలక్షన్సులో పంచాయతీసమితిఎలక్షనులలో సర్పంచిలను ఎట్లా ఎత్తుకుపోతున్నారో అట్లాగే యీ సహకార సంఘాల ప్రతినిధులను కూడ ఎత్తుకు పోతున్నారు. లాండ్ మార్గేజి బ్యాంకుల ఎలక్షనులు, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీలు, స ఎం ఎస్ ఎలక్షనుల పద్ధతి చూస్తే కాంగ్రెస వారి మెంబరుషిప్ వలె వుంది ఎలక్షనులకు మూడురోజుల ముందు ఎవరు ఎక్కువ మెంబర్ షిప్ చేయిస్తే వారే డైరెక్టరు అదే పద్ధతి, న్యాయం చేకూర్చే మార్గం లేదా? ఆ ఎలక్షనులన్నీ తీసేసి నామినేషన్స్ చేయవచ్చుకదా, ఎలక్షను అనేది వుంటే న్యాయమనేది కూడ వుండాలి కదా విద్యుచ్ఛక్తి మనరాష్ట్రానికి అతి ప్రధానమైనది అది నేను చెప్పనక్కరలేదు, అందరికీ తెలిసినదే. దానికి కేటాయించిన డబ్బు చాల స్వల్పము.

ఎలక్షనుల సందర్భంలో ఆ గ్రామాలలో వేసిన ఎలక్ట్రిక్ పోల్స్ ప్రసరణకు బదులు ప్రచారం బాగా చేశాయి కొన్ని స్థంబాలు నడచివచ్చాయి, కొన్ని గ్రామాలలో నిద్రించి వున్నాయి. ఆ గ్రామాలగతి, ఆ స్థంబాల గతి అంతేనా? నేను ఒట్టిగా అనడంలేదు ప్రత్యక్షంగా ఆ స్థంభాలు పడివున్నాయి, కావాలంటే నేను చూపిస్తాను. కొన్ని గ్రామాలకు శాంక్షను అయి పురిటిలోనే వున్నాయి, కొన్ని గ్రామాలలో పది పర్సెంటు. 40 పర్సెంటు పని అయి అవి త్రిశంకుస్వర్గంలా అటు ఇటు కాకుండా పడివున్నాయి వాటిగతి ఏమిటి? రాజధాని పరిసర జిల్లాలకు విద్యుచ్ఛక్తి పటిష్టంచేస్తారని బడ్జటు ఉపన్యాసములో చెప్పారు అందుకు చాల సంతోషం चिराग तले अंधेरा కాని దీపాల క్రింద చీకటి అన్నట్లు రాజధాని పరిసర ప్రాంతాలలో కాచ్ మెంటు ఏరియాలో దీపాలు లేవు అక్కడకూడ విద్యుచ్ఛక్తి దీపాలు యివ్వాలని లోగడ విన్నవించుకున్నది మాత్రం వినిపించు కున్నట్లే కనబడటం లేదు కాచ్ మెంటు ఏరియాలోని గ్రామాలకు ఏ కండిషను కూడ-పన్నెండున్నర పర్సంటు కండిషను లనేవిలేకుండా తప్పనిసరిగా విద్యుచ్ఛక్తి

యివ్వాలని కోరుతున్నాను. ఉద్యోగుల సమస్య వున్నది. పునరపిజననం, పునరపి మరణం అన్నట్లు—జీతాలు సరిపోవడం లేదని గోలపెట్టగా పెట్టగా ఏ కొద్ది మొత్తమో హెచ్చింపు చేశామంటారు మరుసటిరోజే జీవితావసర వస్తువుల ధరలు అంతకంటె రెట్టింపు పెరుగుతాయి. ఈ సమస్యను ఒక కొడికి తెచ్చే ఆలోచన చేశారా? ఇండ్ల విషయం వుంది హౌసింగు బోర్డు వుంది ఆ యిళ్లు 5 సంవత్సరాల వరకు ఎల్ డి సి, యు డి సి ల కోసమే ప్రత్యేకంగా యిచ్చి, మిడిల్ గ్రూపు—నా వంటివారికి యివ్వకుండా చేస్తే ఆ సమస్య తీరదా? చిన్నచిన్న వారు ఇండ్ల అద్దెలు చెల్లించుకోలేక ఎంత బాధపడుతున్నారో ఆలోచించండి జీవితావసర వస్తువులకు సూపర్ బజారులు పెట్టారు గుడ్డలు అన్ని వస్తువులు సప్లయి చేస్తున్నారు వారికి క్రెడిట్ మీద యివ్వండి, నెలనెలా జీతాలలో తీసుకునేటట్లు చెయండి దీనిగురించి సరైన స్టెప్స్ తీసుకుంటే సమస్య ఎందుకు పరిష్కారం కాదు? మేము విమర్శించడం సహజం

हम को बोलने का हक है, तुम को इवेड करने का हक है

అట్లా అనుకుంటే మాత్రం దేశాన్ని అధోగతి పాలు చేస్తారని హెచ్చరిస్తున్నాను దయచేసి వారిపైన, వారిపిల్లలపైన, యీ దేశంపైన కాస్తో కూస్తో అభిమానం వుంచి దేశాన్ని బాగు చేయాలనే దృఢదంతో ఆలోచించి, ఏది శాశ్వతమో అది—ఇండ్లా, మేడలా, పదవులా అనేది ఆలోచించి చేయాలి దేశ సేవ ముఖ్యమా లేక ఏది ముఖ్యం? మానవ జన్మ ఎందుకు వచ్చిందనేది కూడ అలోచించి చేయాలి ఈ కొద్దిరోజులైనా శాశ్వతంగా పేరు తెచ్చేది, ఏ కొద్దికుంటైనా నిజంగా సేవచేశారని, పేరుప్రతిష్టలు వుండేటట్లు యీ దేశం బాగు చేయగలరని ప్రార్థిస్తూ యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ టి పాపారావు (నగరికటకం) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను చాల కష్టపడి తయారు చేసినప్పటికీకూడ యీ బడ్జెటు చాలవరకు అసంతృప్తికరంగానే వున్నది విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలక పూర్తిగా పంట నష్టం అయింది మెరక పంటలు, మాగాణి పంటలుకూడ పూర్తిగా నష్టపోయారు రెవిన్యూ మంత్రిగారు, రెవిన్యూబోర్డు మెంబరుగారు కూడ ఆ జిల్లాలలోవున్న పరిస్థితులు చూశారు కాని వారు చూచిన ఫలితం సూన్యం అయింది. అవి ఎట్లాగూ వెనుకబడిన జిల్లాలు కాబట్టి, ఆ జిల్లాలలో పంటలు పోయి నష్టపోతున్నారు కాబట్టి పెద్దలుకూడ ఆ ప్రాంతాలను చిన్నచూపు చూడటం ఆచారం అయిపోయింది అనుకుంటున్నాను క్రితం వంద సంవత్సరాలనుంచి మేము అదేపనిగా వంశధార గురించి ఆందోళన చేస్తున్నాము ఎంత మంది ఆందోళన చేసినప్పటికీకూడ ఒరిస్సాతో అగ్రిమెంటు కుదరలేదని, ఒరిస్సా ప్రభుత్వం అడ్డుపెట్టిందని అన్నారు తరువాత ఒరిస్సా ప్రభుత్వం ఒప్పుకుంది, ఒరిస్సా ప్రభుత్వం, మన ప్రభుత్వంకూడ ఒక అగ్రిమెంటుకు వచ్చింది, సెంట్రలు గవర్నమెంటుకు పంపించాము అన్నారు ప్లానింగు కమిషనుకూడ ఒప్పుకుంది అన్నారు—ప్లానింగు కమిషను ఒప్పుకోలేదు, పోచంపాడుకు దీనికి పోటీపెట్టింది

అన్నారు. పోచంపాడు తీసుకున్నాము, ఇది వెనక్క పుంచండి అన్నారు పోచంపాడు అయిపోయింది, దీనికంటె వెనకవున్న అనేక ప్రాజెక్టులు అయి పోయాయి, వంశధార రిజర్వాయరు స్కీము మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు అట్లాగేవుంది శ్రీకాకుళం జిల్లాకు కరువు వచ్చిందంటే వంశ ధార ప్రాజెక్టు కట్టనందువల్లనే ఈ ప్రాజెక్టు కట్టివుంటే మూడున్నర లక్షల ఎకరాలలో సస్యశ్యామలంగా పండలుపండి విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు సెల్ఫ్ సఫిషియంట్ కావడానికి అవకాశం వుండును ఇప్పటికయినా ప్రభుత్వం వారు ఒక నిర్ణయం తీసుకున్నట్లులేదు వంశధారను నేరెడు బారేజిని నాలుగవ ప్రణాళికలో తీసుకుంటామని పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధానాలనుబట్టి తెలుస్తోంది. మేము చేసిన పాపమా? శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నందున, దూరంగా పోసిన ఉన్నందున చిన్నచూపు చూడడం భావ్యమా అని అడుగు తున్నాను డబ్బులేదు అంటారు. కేంద్రం డబ్బు ఇవ్వలేదు అంటారు దేశ పరిస్థితి చాలా అధ్వాన్నంగా కనబడుతోంది ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది ఎందుకు ఇట్లా మారిందో నాకు అర్థకాకుండా ఉంది కావలసినంత డబ్బు పంచాయితీరాజ్ వ్యవస్థలలో waste అయిపోతోంది పి.ఎస్.ఎస్.స్కీము లను మీరు తీసుకుంటే రైతులు contribution రూపేణా కొంతడబ్బు ఇవ్వ డానికి సిద్ధంగా ఉన్నారు వంశధార ప్రాజెక్టును ప్రభుత్వం పెట్టుబడిపెట్టి తరు వాత instalments గా వసూలు చేసుకుంటే ఇవ్వడానికి, అందుకు కావలసిన agreement ఇవ్వడానికి కూడా రైతులు సిద్ధంగా ఉన్నారు ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా పైన అక్కడి రైతులమీద ప్రత్యేకశ్రద్ధ, ఎనికరం లాంటిది, చూపించి, ఈ స్కీము తప్పకుండా take up చేస్తారని ఆశిస్తున్నాను నరసన్నపేట upland area లోను, శ్రీకాకుళం మెరక ప్రాంతంలోను, చీపురుపల్లి తాలూకాలోను గత సంవత్సరం వర్షాలు లేకపోవడంవల్ల ఈ సంవత్సరం పరిస్థితికూడా ప్రభుత్వా నికి తెలుసును గొట్టపు బావులద్వారా గ్రామముల లోని నీటిని ప్రభుత్వమే పెట్టు బడిపెట్టి తీయించి రైతుల నుంచి instalments గా తీసుకుంటే చాలా ఉపయోగంగా ఉంటుంది, వారికి ఉపకారం చేసినవారు అవుతారు, వెంటనే రీఫైనాన్సు కార్పరేషన్ ద్వారా కాని రిజర్వు బ్యాంకు ద్వారా కాని పెట్టుబడి పెట్టించి గొట్టపు బావుల స్కీమును మైనర్ ఇరిగేషన్ పనులను వెంటనే చేయిస్తా రని ఆశిస్తున్నాను, అక్కడ పంటలు పోయాయి, రెవెన్యూ మినిస్టర్ గారు వచ్చారు చూచారు, అక్కడ రైతులు సహాయం వస్తుందని ఆశించారు, మీలో మీరు చూసుకోండి అని తగవులు పెట్టివచ్చారు, ఇటువంటి పరిస్థితులలో చిన్న స్కీములు వెంటనే ఫలితంలోనికి రావడానికి take up చేయడానికి శ్రీకాకుళం జిల్లాకు కోటిరూపాయలైనా మంజూరు చేస్తే కరువు కాటకాల నుండి కొంత వరకైనా బైటపడడానికి వీలుంటుంది, పేదప్రజానీకానికి కూలి దొరుకుతుంది, కొనుగోలు శక్తి సన్నగిల్లిన రైతులకు ఉపకారం చేసినవారు అవుతారు, తప్ప కుండా చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను, వ్యవసాయం విషయంలో గత సంవ త్సరం ఎరువుల సప్లై బాగా జరిగింది, అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక ప్రక్క retrenchment unemployment విజృంభిస్తూ వున్నది, వేరొక

ప్రక్క violent activities, వేరొక ప్రక్క ఆహార సమస్య, కరువు పరిస్థితి, ప్రభుత్వం తగిన క్రొత్త ఆలోచనతో క్రొత్త స్కీములు తీసుకొని ఏవిధంగా సమస్య పరిష్కారం అవుతుందో చూచుకోవాలి, పరిపాలనా యంత్రాంగం సడలి పోతుందికదా అనుకుంటే అట్లాగే నడచిపోతూవుంది, శ్రీకాకుళం జిల్లాకు వచ్చి నాలుగు అణాలు పంటకు పూర్తి రిమిషన్, అర్ధరూపాయి పంటకు అర రిమిషన్ అన్నారు, కాని చేతలలో రిమిషన్ accounts వ్రాయకుండా పది అణాలు, అర్ధరూపాయి అని పంట వ్రాస్తున్నారు. రివెన్యూ డిపార్టుమెంటు double work చేయవలసివస్తుంది, ఎక్కువ కష్టం ఉంటుందనో రైతులతో బేరసారాలు కుదర లేదనో ప్రభుత్వం ఒప్పుకున్నా ప్రయోజనం లేకుండా ఉంది, దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడు అని చెప్పినట్లున్నది, ప్రభుత్వం ఇటువంటి సందర్భాలలో ప్రత్యేక శ్రద్ధతీసుకుని ఆచరణలో జరిగేట్లు చూడాలని కోరుతున్నాను, ప్రజలు వేరు, ప్రభుత్వంవేరు అనకోకుండా ప్రభుత్వమే ప్రజలు ప్రజలే ప్రభుత్వం అనుకుని ప్రజల తాలూకు కష్టం ప్రభుత్వం పంచుకున్ననాడే popular ప్రభుత్వం అనిపించుకుంటుంది, మన ప్రభుత్వం అటువంటిదే, మన నాయకులు ప్రజాభిమానం గల popular నాయకులు తే ప్రజను శ్రేయోదాయక మార్గంలో తీసుక వెళతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి రత్నసభాపతి (రాజంపేట) —అధ్యక్షా, బడ్జెటు ఉపన్యాసముపై అయిదు రోజులు సుదీర్ఘమైన చర్చజరిగింది, కాంగ్రెసు పార్టీవారు, ప్రతి పక్షం వారు చేసిన ఉపన్యాసములన్నీ ఓపికగా విన్నతరువాత నాకు ఒక్క విషయం సంపూర్ణంగా అర్థమైనది ఈ నాటికి శాసన సభలో చేసిన ఉపన్యాసములు వ్యక్తంచేసిన అభిప్రాయాలు భావాలు ఈరోజున దేశంలో ఉన్న పరిస్థితికి ప్రతిబింబంగా కనిపిస్తున్నవని అనిపిస్తున్నది. లోగడ ఉన్న సాంప్రదాయతే కాకుండా ఈ రోజున ప్రతి పక్షం వారుకాని కాంగ్రెసు పార్టీవారుకాని ఒక్కవిషయంపై ఎక్కువ emphasise చేశారు, ఆర్థికదుస్థితి మన దేశంలో ఏ పరిస్థితులకు దారితీస్తున్నదనే విషయంపై అందరూ పరిశీలించారని అనిపిస్తోంది. ఆర్థిక దుస్థితి. దాని పరిణామాలు మనకు అర్థం అవుతున్నాయి ఈ విషయాలను ప్రభుత్వంవారు serious గా ఆలోచించి అర్థం చేసుకుని సక్రమమైన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను, ఆశమాత్రమే ఉన్నది ముఖ్యమంత్రి గారు బడ్జెటు ఉపన్యాసంలో ఆర్థిక పరిస్థితిపై ప్రస్తావనచేస్తూ గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం కొంచెం మెరుగుగా ఉన్నదని అన్నారు ప్లానింగ్ కమీషన్కు ముఖ్య సలహాదారుడైన మహాలనోబిస్ మొన్నమొన్ననే ఒక వ్యాసము వ్రాసారు చాలా పత్రికలలో ప్రచురణ అయినది, వారు వ్రాసిన విషయాలు. ఇక్కడ ఉపన్యాసంలోని విషయాలు చూస్తే, ఈ ఉపన్యాసంలో సరియైన విషయాలు, సత్యమైన విషయాలు తెలియజేయకుండా కొంత మభ్యపరుస్తున్నారనే అనుమానం కలుగుతుంది మహాలనోబిస్ ఏమి చెప్పారంటే 1967 వ సంవత్సరం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యాచాలా గడ్డు సంవత్సరం దాటగలిగినాము, అదికూడా దైవముపై ఆధారపడినది, మనం చేసిన కృషి ఏమిలేదు, రాబోయే సంవత్సరం కూడా ఇటువంటి గడ్డు సంవత్సరమే దారితెన్నులు కనబడ్డంలేదు, మనం ఏమిచేయాలో

సమస్యలు ఏ విధంగా పరిష్కారం చేయాలో అగమ్య గోచరంగా ఉందనిచెప్పారు. ఇదే విషయం మన Economic Bureau వారు జనవరిలో ప్రచురణ చేసిన bulletin ను జాగ్రత్తగా చూచినట్లయితే clear గా అర్థంఅవుతుంది. నేషనల్ ఇన్‌కమ్ గురించి ప్రస్తావనచేశారు. 1952 వ సంవత్సరం నుంచి 1965 సంవత్సరం వరకు లెక్కలు ఇచ్చారు. 1952లో మన నేషనల్ ఇన్‌కమ్ రాష్ట్రం ఎగ్రిగేట్ ఆస్థిపాస్తుల లెక్క చూస్తే 705 కోట్లు, అప్పటినుంచి 1965 సంవత్సరం వచ్చేసరికి 1329 కోట్లకు పెరిగింది. దానినిబట్టి అయితే ప్రపంచంగా ఆర్థిక పరిస్థితి అభివృద్ధి అయినట్లు కనబడుతుంది. 1952 కు 1965 కు మధ్య సంవత్సరాలున్నాయి. 1963 వ సంవత్సరంలో 1476 కోట్లకు మన ఆస్థిపాస్తులు పెరిగాయి అన్నారు, 1964లో 1437 కోట్ల రూపాయలు పెరిగింది, 1965 లో 1329 కోట్లకు తగ్గింది. ఇది చాలా విచిత్రంగా ఉన్నది. మనం ఎన్నోకోట్ల రూపాయిలు ఇతర దేశాల నుంచి తెచ్చాము. తీసుకవచ్చిన డబ్బును మన రాష్ట్రానికి కొంత కేటాయించారు. ఈ డబ్బు అంతా ఎక్కడకు పోయిందనే అనుమానం వస్తోంది. తరువాత per capita income గురించి గవర్నమెంటువారు యిచ్చినటువంటి లెక్కలు కూడా వున్నాయి. 1965 సంవత్సరానికి వచ్చేసరికి 343 రూపాయలు తలసరి ఆదాయము. 1963 వ సంవత్సరం 372 రూపాయలు. 1964 వ సంవత్సరం 394 రూపాయలు. 394 రూపాయిలు 1964 వ సంవత్సరంలో ఉంటే అది 1965 వ సంవత్సరం వచ్చేసరికి దిగజారిపోయింది. మన నైతిక విలువలు యెట్లా దిగజారిపోయాయో పర్కాపిటా యిన్కం కూడా 343 రూపాయలకు వచ్చింది. దీనినిబట్టి మనం యింకొకటి కూడా ఆలోచన చేసుకోవలసిన అవసరం కూడా వుంది. ఈ తలసరి ఆదాయం గాని మొత్తం యాగ్రిగేటు యిన్కంగాని యివి పెరగడానికి గాని తరగడానికి గాని దేనిపైన ఆధారపడి వుంటుంది? మనం ప్రతి సంవత్సరం యెంత ఖర్చు పెడుతున్నాం, కేపిటలు ఫార్మేషను అంటారు. మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి మన పెట్టుబడి యెంత పెడుతున్నాము, కేపిటలు ఫార్మేషను యెంత చేస్తున్నాము. దానికి పెట్టుబడి యెంత సహాయపడుతున్నది. ఈ రెండు విషయాలు దీర్ఘంగా ఆలోచన చేయాలి. 1964 వ సంవత్సరంలో అంటే మన జాతీయ ఆదాయము హయ్యెస్ట్ పీక్‌లో వున్నప్పుడు మన పెర్కాపిటా యిన్కం యెక్కువగా వున్నప్పుడు మన పెట్టుబడి 48.7 కోట్లు మాత్రమే పెట్టినాము. కాని ఆ సంవత్సరం నుంచి దిగుబడి అయినది. 1965 సంవత్సరంలో మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో ఆర్థిక సంపదను సమీకరించి యెక్కువ పెట్టాము. 56 కోట్ల 73 లక్షల రూపాయలు పెట్టుబడి పెంచాం. దేశంలో యితర వాటిలో పూల్ చేసి సమకూర్చి పెట్టినటువంటి కేపిటలు యిన్వెస్టుమెంటు. దీని తరువాత పైనాన్షియలు అసిస్టెన్సు ప్రభుత్వం యిచ్చింది. 1965 వ సంవత్సరంలో 26 కోట్ల 17 లక్షలు యిచ్చింది. తరువాత 56 కోట్లు యిచ్చింది. మొత్తం 82 కోట్ల చిల్లర అవుతుంది. 1969 వ సంవత్సరంలో 70 కోట్లు మాత్రమే ఖర్చయినది. విచిత్రమైన లెక్కలు. ఇవి చూచినప్పుడు ఒక కోమటి గాని సామాన్యుడు గాని పెట్టుబడి యెక్కువ పెట్టినప్పుడు ఆదాయం యెక్కువ

వస్తుందనుకుంటాడు  కాని యిక్కడ పెట్టుబడి యెక్కువ పెట్టిన సంతవ్సరం ఆదాయం చాలా తక్కువగా అనిపిస్తున్నది ఈ విధముగా మన ఆర్థిక పరిస్థితిలోనే ఒక విచిత్రం చూస్తే స్థూలంగా చూస్తే వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి  యే సంవత్సరం యెక్కువ పెట్టుబడి పెట్టినామో, ఖర్చు చేసినామో జాతీయ ఆదాయము. తలసరి ఆదాయము తగ్గిపోయింది. ఏ సంవత్సరం దేవుని పైన అదృష్టం పైన ఆధారపడినామో ఆ సంవత్సరం తలసరి ఆదాయం పెరిగింది ఆ తరువాత గానికి ముఖ్యమైన విషయం చూడండి, సేవింగ్సు చేశారు 1964 వ సంవత్సరం నుంచి దీర్ఘంగా ఆలోచన చేసి మన దేశం యెక్కువ అభివృద్ధి అవుతోంది, అధికంగా మనం ఆస్థిపాస్థులను పెంచుకుంటున్నాం. యీ రోజున సేవింగ్సు చేసుకున్నామంటే యెంత పాడు చేకూర్చుకున్నామంటే అంత మనం పెరుగుతూ ముందుకు సాగించడానికి వీలవుతుందనే ఉద్దేశ్యముతో శ్రీ పాలవెళ్ళి గారు చెప్పినట్లు పొదుపు ఉద్యమం మొదలు పెట్టినాము 1964 వ సంవత్సరంలో యెక్కువ జాతీయ ఆదాయం ఉన్నప్పుడు 15 కోట్ల 15 లక్షలు సేవింగ్సు చేయగలిగినాము  అక్కడి నుంచి సేవింగ్సు తగ్గిపోయాయి  1965—66 సంవత్సరంలో సేవింగ్సు లేదుకదా సేవింగ్సులో ఉన్నటువంటి పేరుతో 4 5 కోట్లు రూపాయలు యెక్కువ ఖర్చు అయినది  1967—68 సంవత్సరంలో 10 కోట్లకు పెరిగింది  కనుక యీ విధముగా యే ఉద్దేశాన్ని అమలు పెట్టదలచుకున్నారో యే ఆబ్జెక్టివ్ సాధించదలచుకున్నారో అది కాకుండా దానికి విరుద్ధమైన ఫలితాలు సాధించినట్లు కనిపిస్తున్నది. ఈ విధముగా లోపాలు తెలియచేసుకుని కారణం యేమిటని అడుగుతున్నాను  రెండవ పంచవర్ష ప్రణాళిక మొదలు పెట్టిన నాటినుంచి యితర దేశాలనుంచి సహాయం పొందుతున్నాము దాదాపు 8 వేల కోట్ల రూపాయలు మన దేశానికి వచ్చింది  కేంద్ర ప్రభుత్వం యితర దేశాల నుంచి తీసుకు వచ్చిన డబ్బు మన రాష్ట్రానికి కూడా కొంతవరకు వచ్చింది దానిని యే విధముగా వినియోగించినాము ? ఆ సందర్భంలోనే గత సంవత్సరం బడ్జెటు ఉపన్యాసంలో మాట్లాడుతూ నేను చెప్పాను. మదరాసు ప్రభుత్వం ఒక అసెస్మెంటు చేసినది  కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చిన డబ్బు యెట్లా ఉపయోగించారు అనేది విచారణ చేసి కేంద్ర ప్రభుత్వానికి ఒకటి చెప్పారు  ఇక్కడ మీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిపింది. ఇచ్చిన డబ్బు ఎక్కడ ప్రొడక్టివుగా ఉందో యెక్కడెక్కడ ఉపయోగించిన చోట లాభాలు వస్తున్నాయో లాభాల నుంచి అప్పులు తీర్చడానికి వడ్డీ కట్టడానికి వీలవుతుంది అన్‌ప్రొడక్టివ్‌గా ఉన్న డబ్బును ప్రాజెక్టులనుంచి యీ రోజు యివ్వవలసి వస్తే మాకు భారం అవుతుంది. యివ్వలేని పరిస్థితిలో ఉన్నాము, ఇప్పటికే టాక్సేషను యెక్కువ అయినది  అందువల్ల యివ్వడానికి వీలులేదని కేంద్ర ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం చెప్పింది  అదే పరిస్థితిలో మనం యీ రోజున ఉన్నాము మన ఆర్థిక పరిస్థితిని, మనం ఖర్చు పెట్టిన డబ్బును సృష్టించుకున్న ప్రాజెక్టులను ఒకసారి పర్యవేక్షణ చేస్తే యితర దేశాల నుంచి వచ్చిన డబ్బును గాని కేంద్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బు గాని పన్నుల ద్వారా వేసుకున్న కేపిటల్ యెక్స్‌పెండిచర్ గాని యెక్కడెక్కడ చేసినామో ఉత్పత్తిని పరిశీలించి చూస్తే యెక్కడా కూడా ప్రొడక్టివ్ యెక్స్‌పెండిచర్ చేయలేదు. చేసిన ప్రాజెక్టులకు

రావలసిన లాభాలు రాలేదు అందువల్ల యెక్కడెక్కడయితే 100 భాగాలు ఉండేది 400 భాగాలు పెర్కాపిటా యిన్కం పెరిగిందో యెక్కడెక్కడ ప్రాజెక్టులక్రింద లాభాలు పొందిన వారి మీద పన్నులభారం తక్కువ పడింది యెవరికి లాభం లేకుండా పోయిందో యే ప్రాంతం వెనుకబడి ఉందో ఆ ప్రాంతం శాశ్వతంగా వెనుకబడిపోయేటట్లు యెక్కువ పన్నులు వేస్తున్నారు ఇది చాలా తీవ్రమైన విషయం ఈ విషయం గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అందుకు మద్రాసు ప్రభుత్వం చేసిన సూచనను స్థూలంగా ఆలోచన చేయవలసి ఉన్నది ఈ రోజు మనం ఖర్చు చేసిన ప్రభుత్వ ధనం అంతా కూడా తెలియజేశాను యెక్కడెక్కడ ప్రొడక్టివ్‌గా ఉందో అక్కడ కొంత వరకు డబ్బు వసూలు చేసుకోవచ్చు కాని యెక్కడెక్కడ యీ ధనాన్ని నయాపైస ఉపయోగం లేదో యెక్కడ లాభదాయకంగా కనిపించలేదో అక్కడ యీ డబ్బును వసూలు చేయడం అనేది మట్టుకు చాలా తీవ్రంగా ప్రతిఘటించవలసి ఉంది అందుకని క్రిందటి పర్యాయం చెప్పాను రీజియనల్ యింబ్యాలెన్స్ గురించి చెప్పాను ఈ రోజు కరువు ప్రాంతాలు శాశ్వతంగా వెనుకబడిన ప్రాంతాలు అట్లాగే ఉన్నాయి ఆ విధముగానే ఉంటే రాజకీయంగా ప్రమాద పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను. ఆ విషయం గురించి తరువాత రావచ్చుననుకుంటాను తరువాత ముఖ్యమంత్రిగారు ప్రధానంగా అగ్రికల్చరును గురించి ప్రస్తావన చేశారు ఈ సంవత్సరం 62 లక్షల టన్నుల ధాన్యం రాగలుగుతుంది దానికి ప్రభుత్వం చేసినటువంటి కృషి యేమిటో తెలియదు. కాని కేవలం వర్షాలు పడడంవల్ల దేవుని పైన ఆధారపడి పెరిగిందన్నారు కాని 1964 వ సంవత్సరంలో వ్యవసాయక ఉత్పత్తి 74 లక్షల టన్నులు అయినదని వారే తెలియజేశారు కాని ప్రభుత్వం మీరికి వారికి తను ద్వారా మనవి చేసుకుంటున్నాను, అధ్యక్షా అయ్యా, ఇదివరకు పెట్టుబడిలో ఆ విషయంలో వివరాలు చెప్పాను. దాదాపు 1962 సంవత్సరం నుంచి యింతవరకు కూడా మూడవ పంచవర్ష ప్రణాళిక 1966 వ సంవత్సరంలో అయిపోయినప్పటికి కూడా ఇండస్ట్రీ కంటే వ్యవసాయానికి యెక్కువ ప్రాధాన్యత యిస్తున్నాము. ఎక్కువగా పెట్టుబడి పెడుతున్నాము అన్ని రంగాలకంటే కూడా వ్యవసాయంలో, పవరుకంటే కూడా నీటి పారుదల వనరులకంటే కూడా మనం యెక్కువగా ప్రాధాన్యం యీ రోజు ఫెర్టిలైజర్సుకు యిస్తున్నాము ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి యితర దేశాలనుంచి ఫెర్టిలైజర్సు తెప్పించి యిస్తున్నాము. ఇంత చేసినప్పుడు, యింత యిన్‌పుట్స్ ప్రాజెక్టుస పైన పవరు పైన ఖర్చు పెట్టి 32-34 లక్షల యెకరాలను సాగులోనికి తీసుకు వచ్చినప్పుడు మన ఉత్పత్తి యెందుకు తగ్గిపోయిందనే విచారణ చేసినారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఏ విధముగా చూసుకొన్నా ఈ argument illogical గా వుందని మనవి చేస్తున్నాను ఇంత డబ్బును ఖర్చుపెట్టి దిగుమతి చేసినప్పటికి యీ ఎరువులు సక్రమముగా వినియోగ పడుతున్నదా లేదా అనేది ఎప్పుడైన విచారణ చేశారా అని అడుగుతున్నాను తరదేశాలతో సంప్రతింపులుజరిపి దాదాపు 8 లక్షలటన్నులు ఫెర్టిలైజర్సు

ఆంధ్రదేశానికి gift గానో, అప్పుగానో హాలండునుంచి, జపానునుంచి తెప్పించినట్లు తెలుస్తున్నది గోవిందరావుగారు చెప్పినట్లు పైగారు పోర్టుకంచు ఇన్నిలక్షల టన్నులు దిగుమతి అయినవి మద్రాసు హార్బరునుంచి మనకు సప్లై చేయడానికి ప్రయత్నముచేశారు మా ప్రాంతాలకు మద్రాసుదగ్గర కనుక మద్రాసు హార్బరునుంచి దిగుమతిచేశారు ఒక పొరపాటు చేశారు ఇది సెంట్రల్ బ్యాంకుకు సంబంధించినదికాదు సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీకి సంబధించినదికాదు Free supply గా కొన్ని associations ని సృష్టించి, ప్రభుత్వమువారు వారి రాజకీయ బంధువర్గానికి సప్లై చేసుకోడానికి చేశారని ఖచ్చితముగా సవాలు చేస్తున్నాను దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానము చెప్పాలి మా కడపజిల్లాలో ఒక్కొక్క association కి 2 వేలటన్నులు ఫెర్టిలైజర్సు సప్లై చేశారు ఈ associations మద్రాసుకు పోయినవి వారికి యిచ్చిన లైసెన్సలు వారికి చూపించారు అక్కడ మనకు ఒక liaison Officer వున్నారు· మద్రాసు హార్బరునుంచి దిగుమతిచేసుకొన్న ఒక్కటన్ను ఫెర్టిలైజరుకూడ కడపకు చేరలేదు. ఎన్ని వేలటన్నులు యిచ్చారో అంతా మద్రాసులోనే అమ్ముడుపోయింది ఎన్నిరకాల లాభాలో చెబుతున్నాను గమనించండి అధ్యక్షా, ప్రభుత్వము బస్తా రూ 44 లు ధరనిర్ణయిస్తే దానిపైన ఎంత లాభము వచ్చినా మద్రాసులోనే అమ్ముకున్నారు ఒక్కబస్తాకూడ కడపకు రాలేదు నెల్లూరుకురాలేదు చిత్తూరుకురాలేదు ఈ సప్లైటు మద్రాసు హార్బరులో దిగుమతి అయ్యే రోజుకు మద్రాసురాష్ట్రములో free supply వారికిలేదు. వారికి వరిపైరులు ఎక్కువగా వుంటూవచ్చినవి. వారికి ఫెర్టిలైజర్సు అవసరము ఎక్కువగా వున్నది ఆరోజుకు కడపజిల్లాలో కోతలు అయిపోయినవి ఇక్కడ demand తక్కువ మద్రాసులో demand ఎక్కువ. రూ 44 ల బస్తా 70, 80 రూపాయలకు అమ్మినట్లువుంది మద్రాసునుంచి కడపకు తీసుకునివస్తే మధ్యలో check post వున్నవి జిల్లావ్యవసాయాధికారి కడపకు చేరుకున్నట్లు వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలి, Liaison Officer ఒకసర్టిఫికెటు ఇవ్వాలి అన్నిఉన్నవి కాని సప్లైటు కడపజిల్లాకు రాలేదని మనవిచేస్తున్నాను ప్రభుత్వము ఎంత సప్లై చేసినా కాగితాలమీదనే నిలచిపోయింది ఎన్నిప్రయత్నాలు చేసినా అధికోత్పత్తికి ఉపయోగపడ్డములేదు. గతబడ్జెటు సమావేశములో specific allegations చేశాను. కోఆపరేటివ్ సంస్థలు ఈవిధంగా దుర్వినియోగముచేసినవని allegations చేశాను ఇలాచేస్తే ఏవిధంగా అధికోత్పత్తి అవుతుంది. ఇండస్ట్రీస్ గురించి చెప్పారు ఒకటి మాత్రము వాస్తవము. దేశములోవున్న industrial potential మొత్తము evaludte చేస్తే మన రాష్ట్రములో వున్న అభివృద్ధి 3·5% అన్నారు ఇది చాలా అరాచకమైన పరిస్థితిలో వున్నది. మన రాష్ట్రము కేవలము వ్యవసాయ రాష్ట్రము. ప్రపంచములో యే దేశమయినా కాని అభివృద్ధి కావాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి కాని వ్యవసాయముమీద ఆధారపడితే అభివృద్ధి కాదని మనకు తెలుసు. మొదటనుంచి ఒక పొరపాటు

చేస్తున్నాము Agriculture production పెరిగిందిఅంటే, దానివల్ల వచ్చే డబ్బును మన రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి కావడానికి సరియైన పరిస్థితులలో ఏర్పాటు చేస్తున్నామా అనేది పరిశ్రమకు ప్రధానమైన విషయాలు రెండున్నవి 1 Capital Investment 2 Raw material ముఖ్యమైన ఈ రెండు విషయాలను మరచిపోతున్నాము అనిపిస్తున్నది మనము ఇంజనీరింగ్ ఇండస్ట్రీకి ప్రాధాన్యత ఇస్తున్నాము Agriculture లో produce అయ్యే raw material ను ఉపయోగించుకొనే పరిశ్రమలను మనము పెట్టడములేదు మన capital aggregate national income లో వుందేమోకాని percapita income ఆలోచించినపుడు అర్థమవుతుంది మొత్తము aggregate income లో agriculture నుంచి వచ్చేది 60 % 1952 నుంచి ఈ సంవత్సరమువరకు లెఖ్ఖ తీసిచూస్తే ఈ వ్యవస్థలో ఏమీ మార్పు కన్పించదు దేశము మొత్తముమీద తీసుకొంటే, 48 % agriculture నుంచి వచ్చినట్లు వున్నది. అలాంటప్పుడు agriculture లో ఉత్పత్తిఅయిన raw material ను పరిశ్రమలు అభివృద్ధి చేయుడానికి ఎంతవరకు ఉపయోగపడుతోందనేది ఆలోచన చేయవలసివుంది ఒక్క లణుకు తాలూకాలో 28 కోట్ల రూపాయలు money lenders నుంచి circulate అవుతున్నదని రిజర్వు బ్యాంకువారు జరిపిన సర్వేలో తేలినది దానిని ఆధారముగా పెట్టుకొని మన ఆర్థిక వ్యవస్థను విమర్శ చేశారు. పెద్ద పెద్ద భూస్వాములు వ్యవసాయములో వచ్చిన డబ్బునంతనూ money lending కి ఉపయోగిస్తున్నారు కాని ఆ డబ్బును పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ఉపయోగించడములేదు ఈ విధానములో లోపము ఎక్కడ వున్నదో ఆలోచన చేయాలి land tenure system కి, industrialisation కి, social stability కి సంబంధము వున్నది. ఈ రోజున land tenure system ని scientific గా సాధించడానికి ప్రయత్నము చేస్తేగాని అన్ని రంగాలలో సమగ్రమైన అభివృద్ధి రాదనేది వున్నది. దీన్నికూడ ఆలోచన చేయాలి.

ఇక law and order పరిస్థితి గురించి ముఖ్యమంత్రిగారు బడ్జెటు ఉపన్యాసములో ప్రస్తావన చేశారు రోజు రోజుకు పరిస్థితి దిగజారిపోతున్నది మొత్తము జనాభాలో ఒక సెక్షనుకు బాధ కల్గినపుడు, ఒక grievance వున్నప్పుడు అది సరిచేయకపోతే శాంతియుతముగా demonstration, agitation చేయడము జరుగుతున్నది స్వాతంత్ర్యము వచ్చినది మొదలు యీ రోజువరకు దాదాపు 2 059 agitations జరిగినట్లు లెక్కలు వున్నవి జూన్‌లో దాదాపు 300 చిల్లర పైపెచ్చు ఆంధ్ర దేశంలో జరిగినట్లు లెక్కలు వున్నాయి. 149 agitations జరిగాయి. పోలీసు కాల్పులవల్లనైతే నేమీ మరోక విధంగానైతే నేమీ (లెక్కలు లేవు అధ్యక్షా) మనుష్యులు చావడం జరిగింది. ప్రత్యేకించి యీ సంవత్సరం జనరల్ ఎలెక్షన్స్ మొదలుకొని లెక్కలు చూస్తే విపరీతంగా ప్రభుత్వ ఆస్తులకు గాని ప్రజల ఆస్తులకుగాని నష్టం జరిగింది అనే విషయం చాలా బాధాకరంగావుంటుంది వీటన్నింటికన్న ముఖ్యమైనది student agitations ఏదైనా ఒక సమస్య ఏర్పడినప్పుడు ఎంతో

వయస్సు లేని పిల్లలుకూడా యీ agitation లో పాల్గొనడం చూస్తే వారంతా యీ ప్రభుత్వంపై revolt చేస్తున్నారు అనిపిస్తుంది యిది కేవలం భాషా సమస్యకు సంబంధించింది మాత్రమే కాదు. కేవలం రాజకీయ సిద్ధాంతానికి సంబంధించింది అవునా కాదా అని ప్రశ్నిస్తున్నాను ఒక్కొక్క వ్యక్తి యొక్క దృష్టినిబట్టి ఒక్కొక్క సమస్యకు పరిష్కార మార్గాలు చూస్తున్నాము అధ్యక్షా దీనికి సంఘంలోవున్న వ్యత్యాసాలు ప్రధానమైన కారణంగా కనిపిస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాత వైఖరి చాలకారణం అవుతున్నది. స్వతంత్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెసుపార్టీ అధికారంలో వుంది వారు చేసే కార్యకలాపాలలో సమస్యా పరిష్కారానికి శాశ్వతమైన మార్గాలు ఏవీ చూడడం లేదు. ఏ సమస్యను తీసుకున్నా వారివారి దృక్పథం ప్రకారము వారికి కావలసిన విధంగా ఆలోచించి పరిష్కార మార్గము చేస్తున్నారు గాని Beyond their nose, they are not looking at the trouble That is the whole trouble యీ రోజున మనం Assembly లో పాసుచేసిన resolution చాలా విచిత్రంగావుంది ఒక burden నెత్తిన పెట్టుకొని distribution of that burden కు పరిష్కారమార్గం చూడడంలేదు Whether it is ambalance in economic development, regional development, distribution of fertilizers distribution of patronage, distribution of everything it is only a burden that is being carried on from year to year and it is only falling on the unfortunate backward class, whether educationally or economically or otherwise అందువల్ల యీ unrest అనేది ఏదో ఒక వర్గంపై ఎక్కువ భారం బరువు పడడంవల్ల వచ్చిందనేది స్పష్టంగా కనిపిస్తోందని మనవిచేస్తున్నాను దీనిని ఒక సమగ్రమైన దృష్టితో మన ప్రభుత్వం ఆలోచిస్తేనే గాని లేకపోతే ప్రమాదం అయిన పరిస్థితులకు దారితీస్తుంది. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికితేవాలని అనుకుంటున్నాను ఈ students agitation జరిగినప్పుడు కడపలో ఒక సంఘటన జరిగింది అనంతపురంలో ఒక సంఘటన జరిగింది పిల్లలంతా దాదాపు 1500 లేక 2000 మంది శాంతియుతంగా కడపలో demonstration చేస్తూ procession తీసుకొనిపోతున్నారు. ప్రతి యింటికి ఒక నినాదం వ్రాశారు బాకాలు పెట్టుకొని ఊదినారు. అంతకంటే ఏమీ జరగలేదు నేను అన్నాను అధ్యక్షా గాని అనవసరంగా కారణంలేనిది పోలీసువారికి ఉద్రేకం రావడం ఒక Reserve Canstable తన rifle తీసుకొని పిల్లల పట్ల గురి చూపించి కాల్చడానికి ప్రయత్నం చేశాడు అక్కడవున్న మా అందరిలో చాల మందికి ఆయస్సుయింకావుంది అనుకుంటాను ఆ trigger కదలకపోవడంవల్ల చాలా మంది బ్రతికిపోయారు లేకపోతే కనీసం 20 లేక 30 మంది చావడానికి అవకాశము వుంది అటువంటి విచిత్రమైన పరిస్థితి జరిగింది. యీ విషయం నేను కలెక్టరుగారికి తెలియజేశాను. Enquiry జరిగింది. యీ సంఘటన ప్రభుత్వ దృష్టిలోకి వచ్చిందో లేదో నాకు తెలియదు అసలు విషయాలు అదృశ్యం అయిపోతున్నాయి పోలీసు అధికారులలో ఈ రోజున ఒక విచిత్రమైన దృక్పథం బయలుదేరింది కేసులలో వారు కక్షలు వహించి పగ తీర్చుకోవాలనే తాపత్రయం నగ్నంగా కనుపిస్తోంది అనంతపురంలో 'సారథి' అనే పేపరు ఒకటి వుంది. నేను ఆ paper లో చూశాను.

( *Mr Speaker in the Chair* )

సంగిరెడ్డిగారిని కూడా అడిగాను అధ్యక్షా యిది చాలా ముఖ్యమైన విషయము. మన రాష్ట్రానికి న్యాయాధిపతి అయిన Chief Justice గారు అనంతపురం వెళ్లారు ఆయన టి బి లో బస చేశారు సౌమ్యం అయిన సాంప్రదాయం ఏమంటె ఎవరైనా పెద్ద ఉద్యోగివచ్చినప్పుడు పోలీసు వారు guards ను పెట్టుతారు గాని అక్కడ కోర్టుకు సంభందించిన గుమస్తాలు తప్ప యింకెవ్వరూ లేరు, దీనికి వెనకాల ఒక చరిత్ర వుంది అధ్యక్షా, కేవలం incident కాదు పోలీసు వారు కొన్ని కేసులలో తమకు యిష్టం వచ్చిన Judgement యివ్వమని కోరడమూ, ఆజడ్జిగారు Judgement announcement చేసెముందు Judgement పూర్తి అయ్యేవరకు మీకు interview యిచ్చే అవకాశం లేదని పోలీసు వారికి చెప్పడం దానిని పురస్కరించుకొని Chief Justice గారు ఆ గ్రామానికి వస్తే జరిగిన మర్యాదాయిది యీ విషయాన్ని ఆ సారధి పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు దానిని విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేయడంవల్ల Police department ఉద్యోగుల మనస్తత్వంలో ఎటువంటి వస్తుందో గమనించాలని కోరుతున్నాను యిక తిరుపతిలో జరిగిన ఘోరమైన విషయం అందరికి తెలుసును. యీ విధంగా యీ పోలీసు ఉద్యోగస్తుల వైఖరి వలననూ యింకా యీనాడు ఉన్న రాజకీయ ఆర్థిక సంక్షోభం వల్లనూ ప్రజలలో అసంతృప్తి పెరిగి agitations చేయడం జరుగుతోంది అందువల్ల ప్రభుత్వం తీసుకోవలసిన ప్రప్రధమమైనచర్య ఏమిటో మీకు మనవిచేస్తాను ఏ విధమైన చర్య తీసుకొనక పోయినందువల్ల పరిస్థితులు ఏదరికు వస్తాయో మీకు మనవిచేశాను ఏ ప్రభుత్వంలో నైనా Law and Order అనేది కేవలం పోలీసు వారి వల్ల పరిష్కారం అయ్యే విషయం కాదు. రైతులలోగానీ, కార్మికులలోగానీ చిన్న చిన్న ఉద్యోగస్తులలోగాని రోజురోజుకు వారి బాధలు పెరుగుతున్నాయి కోర్కెలు పెరుగుతున్నాయి. మనకు యితర దేశాలనుంచి సహాయం తగ్గిపోతున్నది. పన్నులు పెరిగిపోతున్నాయి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం తగ్గిపోతున్నదని ప్రభుత్వం వారు మనకు తెలియజేస్తున్నారు. యిదే సందర్భంలో మొన్ననే వి. వి రాజు గారిచ్చిన Statement మరీ భయాందోళనలు కలుగజేస్తోంది 57 కోట్ల రూపాయలు మనం Central Government నుంచి ఆశిస్తున్నాము అందులో 20 కోట్ల రాకపోవచ్చును. కేవలం 36 కోట్లు మాత్రం వస్తుందని అంటున్నారు. ఈ పరిస్థితి మరీ ఘోరంగా కనిపిస్తుంది పోయిన సంవత్సరం అంతగా డబ్బు కేటాయించిన గడ్డు సంవత్సరం అయింది. ఈ సంవత్సరం యీ తక్కువ ధనం కేటాయింపు వల్లపరిస్థితి మరీ ప్రమాదంలో పడే సూచన వుంది యిందులో 20 కోట్ల రూపాయలు cut అంటె యిక మిగిలేది ఏమిటని అడుగుతున్నాను అసలు మన రాష్ట్రం యొక్క social and political stability ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చింది ఇటు వంటి పరిస్థితులలో యీ రాష్ట్రానికి మార్గం ఏది అనేది Chief Minister గారు తమ reply లో వివరించగలరని నేను అనుకుంటున్నాను. అధ్యక్షా యిప్పుడే నాకు వార్త వచ్చింది, తిరుపతి ఒక విద్యార్థి భాషా సమస్యపై అన్ని రాజకీయ పక్షాలనాయకులతో సంప్రదించి ఈ సమస్య పరిష్కార మార్గము వెతకవలసివుంటుందని మన ప్రధాన మంత్రిగారు ఒక ఒక సూచన చేసినట్లుగా

పత్రికలలో వార్తలు వచ్చినాయి గనుక మన ముఖ్యమంత్రిగారు ఆ విద్యార్థి యొక్క దీక్ష విరమింపజేసెందుకు తగు చర్య గైకొంటారని, యీ సమస్యపై ఒక సంతృప్తికరమైన సలహాయిస్తారని నేను ఆశిస్తు యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అందిస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, యీ బడ్జెటు పైన General discussion లో ఎప్పుడు లేనంత శ్రద్ధగా అధిక సంఖ్యలో గౌరవ సభ్యులు పాల్గొని మాట్లాడడం జరిగింది, We hit the Century Sir 101 మంది నన్ను తీసివేస్తే యీ చర్చలో పాల్గొన్నారు అనేక మంది గౌరవ సభ్యులు స్థానిక యిబ్బందులను గురించి అవసరాలను గురించి చెప్పారు తప్పకుండా చెప్పవలసిన అవసరంవుంది చెప్పారు కూడాను పార్టీ నాయకులు కూడా అనేక అవసరాలను గురించి ముఖ్య విషయాలను గురించికూడా చెప్పుతూ వారి సహజ ధోరణిలో వారి వారి దృక్పథాలనుబట్టి మాట్లాడారు కానీ ఒక impression ఏమి కలుగుతోందంటే (నేను ఒకరికి చెప్పుతున్నాననే మాటకాదు) మనం ఇన్ని సంవత్సరాలుగా యీ దేశంలో పెరుగుతున్నా మనం చేసే విమర్శలు (అన్నీకావు అనుకోండి) ఒక్కొక్కప్పుడు పురాతన ధోరణిలోనే వుంటున్నాయి అందుకే యీ విమర్శలు మన general discussion జరిగే చర్చలను ప్రజలు పత్రికలలో చూసేటప్పుడు లేదా పోతే చదువుకొన్నప్పుడుగాని అభివృద్ధి అవుతున్న మన దేశ సాంప్రదాయానికి స్థాయిని reflect అవుతూ వుండాలని నేను కోరుతున్నాను మనం national problems grapple చేసేటప్పుడు ఒక national outlookతో మనం grapple చేయాలేగాని తాత్కాలికమైనటువంటి స్వప్రయోజనాలకు మేముగాని యింకెవరుగానీ చేయకూడదు దేశం అభివృద్ధి దృష్ట్యా నేను దీనిని మనవి చేస్తున్నాను సరే చాలా విషయాలు చెప్పారు, చాలా సౌమ్యంగా కొన్ని వాస్తవ విషయాలు చెప్పారు వాటిని గమనంలో పెట్టుకొని మనం ప్రయత్నం చేయాలి అనేది నిస్సందేహమైన మాటగాని మొత్తంపైన దేశముయొక్క ఐక్యత గురించిగాని సమగ్రతను గురించిగానీ, అభివృద్ధిని గురించిగానీ ఏవైనా కొంచము భిన్నమైన అభిప్రాయాలు వున్నప్పుడు వాటిని సరిచేసుకొని national issues పైన ఒక general nature of approach తో పోవలసిన అవసరం ఎంతయినా వుందని నేను వినయపూర్వకంగా చెప్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెసు ప్రభుత్వమేగానీ యింకే ప్రభుత్వంగానీ విమర్శ చేయవచ్చును. వారు వీరిని విమర్శించ వచ్చును, తప్పులున్నప్పుడు తప్పకుండా విమర్శ చేసుకోవాలి. దిద్దుకోవాలిగాని మొత్తంపైన మనం ఏమిచేసినప్పటికినీ ఒక democratic పద్ధతిని చెడగొట్టకుండా ఒక democratic way of living ను చెడగొట్టకుండా చేయవలసిన అవసరం వుందని నేను మనవిచేస్తున్నాను అధ్యక్షా తమ దయవల్ల యిప్పటికి మన శాసనసభలో చర్చలు సౌమ్యంగానే జరుగుతున్నాయి విమర్శలు తీవ్రంగా ఉన్నప్పటికినీ తప్పు ఏమి లేదు దానికి నేను సంతోష పడుతున్నాను. ఎవరినో ఉద్దేశించి అనలేదు నేను అందరికి వ్యక్తం చేస్తున్నాను అప్పుడప్పుడు కోపం రావడంకూడా సహజము. అయితే ఆ కారణంచేత ఉద్యోగస్తులను యీ సభా వేదికపైకి తెచ్చి criticise చేస్తే

they are helpless అధ్యక్షా అటువంటిదిక్కడ చేయరాదని మనవి చేస్తున్నాను ఈ మధ్యనే ఒకటి రెండు మాటలు వచ్చాయి చాలా బాధాకరంగా వున్నది కొన్ని పేర్లుచెప్పి ఉన్నతోద్యోగులపైన చెప్పడం బాగాలేదు అధ్యక్షా ఇప్పుడు Chief Secretary గారిని గురించి అనుభవముతైన exprienced సభ్యులుగోవింద రావు గారు మాట్లాడారు అప్పుడప్పుడు ఈశ్వరీబాయిగారు లేచి ప్రశ్నవేస్తూ వుంటారు గాని నేను ఒకటి మాత్రం చెప్పుతున్నాను. Chief Secretary గారు చాలా efficient గా function చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను మనవి చేస్తున్నాను Administration ను అనేక రకాలుగా pullup చేయడానికి వారు, వారి యొక్క సహచరులు పోనూ, మరియు Heads of departments తోను తెలుసుకొని మరియు వ్యక్తిగతంగా cabinetలోని మంత్రులతో సంప్రదించి ప్రయత్నం చేస్తున్నారని నేను నిర్మొహమాటంగా చెప్పవలసిన అవసరం వుంది రత్నసభాపతిగారు కొన్ని విషయాలు బాగానే చెప్పారు గాని మధ్యమధ్య తగాదాలు పెంచడానికి ఒక ప్రయత్నం జరుగుతున్నది అది మంచిది కాదు మీకు తెలుసును అనుకుంటాను దేవుని దయవల్ల యీ రాష్ట్రంలో Executive కు Judiciary కు మధ్య ఏ మాత్రం సంఘర్షణలేదు. యిది చాలా సంతోషించదగిన విషయము Judiciary వారు మేము చేసినవి తప్పు అనవచ్చును శాసనాలను తప్పు అనవచ్చు ఒప్పుఅనవచ్చును అది వారికివున్న right దానిని మనం ఎవరమూ question చేయడానికి వీలులేదు గాని వారు చెప్పినమాటలలో వున్నటువంటి sting బాగాలేదండి. ప్రధానన్యాయమూర్తికే కాదు ఏన్యాయమూర్తులైనా సరేకదా సభాపతిగారుగాని లేదా మంత్రులు గానీ. ఎవరికి తగ్గగౌరవము వారికి రావాలని మనవి చేస్తున్నాను. వచ్చితీరాలి వారిమర్యాదలలో వారికి తగిన సత్కారం తప్పకుండా జరగాలి. నిజంగా కడపలో ఏది అయినా జరిగిఉంటే. విచారించి, అది జరిగిందని తెలిస్తేతప్పకుండా చర్య తీసుకొంటాం అధ్యక్షా ఇది అందరికి తెలియనిదికాదు ఈ నడుస్తున్న సంవత్సరంలో మనం చాలా ఇబ్బందులకు గురి అయ్యాం దీనికి అనేక రకాలు ఉన్నాయి స్థూలంగా చెప్పవలసివస్తే 4, 5 కారణాలు ఉన్నాయి 65—66, 66—67 లో మనం ఏమి ఖర్చుచేశాం దాదాపు 65—66 లో 105 కోట్లు ఖర్చు చేశాం. దాని ప్రక్క సంవత్సరంలో 95—98 కోట్లు ఖర్చు చేశాం అది సక్రమమైన ఖర్చే కాని మరతాహాతకు మించి ఖర్చు అనేది నిర్వివాదం IV Finance Commission గారు D A విషయంలో మైసూరు మద్రాసు, కేరళతోను ఇచ్చినట్లుగా మన ఉద్యోగులు విషయంలో వారు cover చేయలేదు. అందువల్ల 15 కోట్లు అదనంగా ఖర్చు అయింది. అలాగే Land Revenue assessment పోవటం వలన, మనం ఏమీ collect చేయకపోవటం వలన, 10, 15 కోట్లు Land Revenue రూపంలో స్థంభించి పోయింది దీనికితోడు మనం Fertilizer ఏవిఅయితే తెచ్చుకొని మనదగ్గర stock పెట్టుకొంటామో, వాటిక్రింద 12కోట్లు అట్లాగే ఉండిపోయాయి. ఇవన్నీకూడా accumulated effects , చిన్నఅంశాలు కొన్ని ఉండవచ్చు లేవనికాదు కొన్ని ఇబ్బందులు జరగటంవలన కొన్ని చర్యలు

తీసుకోవటం జరిగింది. Retrenchment కాదనుకోండి కొన్ని ఖర్చులు తగ్గించటం strict control at treasuries పెట్టటం జరిగింది Chief Engineer అయినా ఎవ్వరైనాగాని ఇంత పరిమితిలోనే operate చేయవలసింది, ఇంతకంటే ఎక్కువగా Draw చేయడానికి వీలులేదనే చర్యలు తీసుకోవటం, కొంతవరకు మనం మామూలు పరిస్థితిలో వద్దాం Basic గా ఆలోచించినట్లయితే మన Financial Structure బాగానే ఉంది ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కాని తాత్కాలిక పరిస్థితులు సృష్ట్యా కొన్ని ఇబ్బందులను గురికావలసి వచ్చింది. దీనిలోంచి బైటపడ వలసిన అవసరం ఉంది, మీ అందరి దయ వల్ల కొద్దిరోజులలో బైటపడగలం అధ్యక్షా! ఈ సందర్భంలో అనే విషయాలు చెప్పబడినాయి. ముఖ్యంగా నాగిరెడ్డి గారు తదితర గౌరవ సభ్యులు, ఇటు ప్రక్క నుంచి గాని, ఈ loans repayment విషయం చెప్పినారు అదిగాకమే Financial Secretary గారు లెక్క చెబుతున్నారు అసలు వడ్డీతో కలిపి, ఇప్పటికి 68 కోట్లు Repay చేశాం అసలు 45 వడ్డి 23 పైసల పై చిల్లర ఉంది ఒకవేళ మనకు Central Assistance 57 కోట్లు వస్తుందని అనుకొన్నప్పటికీ, 11 కోట్లు లోటు ఉంది. దీనికి మనం agitate అవుతున్నాం ఇంకా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా agitate అవుతున్నాయి దీని విషయంలో ముఖ్యంగా IV Finance Commission వారికి అన్ని రాష్ట్రాల వారికి చెప్పిన విషయం మీకు తెలుసు అదంతా ఇప్పుడు చదవడానికి వ్యవధి లేదు Planning Commission ని నేను అడుగుతున్నాను ఎన్ని దేశాలనుంచి మీరు అప్పు తీసుకువచ్చారు ఎన్ని గ్రాంటుల రూపంలో తీసుకువచ్చారు ఎన్ని Loans రూపంలో తీసుకువచ్చారు ఏ Loan కు ఎంత వడ్డి ఈ Loans కు వడ్డీ ఎట్లా చెల్లిస్తున్నారో Sector wise గా చెప్పవలసిందని అడిగాం, ఇది రాష్ట్రాలకు ఎట్లా ఇస్తున్నారు Long gestation Periods ఉన్నటువంటి irrigation Project కు loans ఎట్లా ఇస్తున్నారు. Quick yields వచ్చే Electricity Programmes కు ఎట్లా ఇస్తున్నారు Social Welfare Programme like, Education. Police House Buildings వగైరా, వగైరా వాటికి ఎట్లా ఇస్తున్నారు అని అడిగినాము. ఈ అభిప్రాయాలన్ని *Prima Face* గా మనవిచేస్తున్నాను Details గా దగ్గర లేవు. Planning Commission వారిని అడిగాను. ఒక అభిప్రాయం మాత్రం సర్వత్రా వుంది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే Loans, గ్రాంటులు, వాళ్లు ఇచ్చేటటువంటి Repayments కంటె, ఈ రాష్ట్రాల దగ్గర నుంచే చేసేది ఎక్కువ అనేది నా ఖచ్చితమైన అభిప్రాయం. ఇదంతా వారు రేపు Figures ఇచ్చిన తర్వాత తేలవలసిన విషయం ఇంకో విషయం నాకు తెలిసింది 68—69 వ సంవత్సరంలో అన్ని రాష్ట్రాలకు కలిసి Central Assistance 590 కోట్లు అయితే. అన్ని రాష్ట్రాలు కలసి, Central Government కి repay చేసేది 720 కోట్లు అధ్యక్షా! నేను ఆవేశపడి చెప్పటం మంచిది కాదు ప్రయోజనం లేదు. వచ్చే నెల, నెలన్నర కాలంలో ప్రాథమిక చర్చలు జరుగుతాయి ఆ తర్వాత Finance Commission వస్తుంది. అప్పుడు, దేశం మొత్తం మీద మన రాష్ట్రం యొక్క స్వరూపం, ఇప్పుడు

ఉన్నటువంటి పద్ధతి. ఇది ఎట్లా Repayment జరగాలి ఇవన్నీ ఖచ్చితంగా, మన రాష్ట్రం తరఫున, మనకు ఉన్నటువంటి ఖచ్చితమైన అభిప్రాయాలను చెప్ప గలననే విశ్వాసంనాకు ఉందని మనవిచేస్తున్నాను అధ్యక్షా. ఇంక నేను ఈరోజున regional imbalances సంగతి చెప్పవలసిన అవసరం లేదు అసలు నేను 2 3 సంవత్సరాల క్రితమే మనవిచేశాను దేశంలో ఏదైనా, ఎప్పుడైనా ప్రమాదకర మైనటువంటి పరిస్థితి వస్తుందని అంటె, ఏదో తాత్కాలికమైనటువంటి language issue లేకపోతే ఇంకొక emotional issue కాదు, అసలు reginal imbalances in economic development of the country will be the main feature నేను కేంద్ర ప్రభుత్వానికి 2, 3 సంవత్సరాల నుంచి నొక్కిచెప్పుతున్నాను వెనుక మాదిరికాదు, వెనుకేదో ప్రణాళికలు వేశారు కాదనికాను ఎట్లున్న దంటె, Services ఎవరికి ప్రాబల్యం ఉంటె వారు కొట్టుకొని పోయేటటువంటి పద్ధతి ఏర్పడింది దీనికి ఎంత శీఘ్రంగా full stop పెడితే, అంతమంచిది అని నేను ఈ రోజున కూడా మనవిచేస్తున్నాను. కొన్ని జరిగినాయి అనుకోండి state sector లో ఉన్నటువంటి Electricity కొన్ని రాష్ట్రాలలో వారే డబ్బు పెట్టి ఉత్పత్తి చేశారు వాళ్లకే వినియోగానికి ఇచ్చారు ఏమి All India గ్రిడ్ కొన్ని రాష్ట్రాలలో electricity surplus అని ఏడుస్తూఉంటె, వాటి ప్రక్కన ఉన్న రాష్ట్రాలలో, ఆ రాష్ట్రములో ఇచ్చేటటువంటి ధరకే ఆ రాష్ట్రలకు ఇవ్వకుండా అదిపెడతాము, ఇదిపెడతాము అని అంటూవుంటె, కడుపు మండి పోతుంది ఏమైనా, నేను అనుకొంటాను, ఇవన్నీ సాధ్యమైనంతవరకు మొత్తము imbalances ఒక plan లో correct చేసుకొనే అవకాశము ఉండకపోతె, ఇది క్రమేపి 1, 2 ప్రణాళికలలో ఈ imbalances correct చేయక పోయినట్లయితే, ఏదో తీవ్రంగా ఆ రాష్ట్రాలలో ఉన్నటువంటి ప్రజలు ఆందోళన చెందిన తరువాత అనడంలో అతిశయోక్తి ఏమీలేదు. అసలు ఒక confidence రావాలి first, that every State, every people, in every area are treated properly or reasonably ఇప్పుడు మన రాష్ట్రమే ఉన్నదనుకోండి నిజమే, కొన్ని ముందుకు పోయిన ప్రాంతాలు వున్నాయి కొన్ని వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి మనకు ఉన్నటువంటి కాస్తో కూస్తోనే కొంచెము ఏదో ప్రాధాన్యత ఇవ్వాలని, కొంచెము correct చేసుకోవాలని అను కుంటున్నాము నిజంగా మనకు కోరిక లేక కాదు దానికి కావలసినటువంటి ధనము వగైరా లేనందువలన, మనము కొంచెము ఇబ్బంది పడుతున్నాము. Atleast ఒక anxiety ఉంది ఏదో చేయాలనే కుతూహలంఉంది ఏదో కొంతవరకు ఖర్చుపెట్టి అయిన pull up చేయాలని అభిలాష ఉన్నది కొంత ఈ సంవత్సరం చేయవచ్చు, కొంత వచ్చే సంవత్సరం చేయవచ్చు 10 సంవత్స రాలలో చేయవచ్చు ఈ anxiety ని చూపించి దానిని correct చేయడానికి steps తీసుకోకపోతే మరి ప్రజలు ఆందోళన పడతారు అన్న. లేక వేరు వేరు అభిప్రాయాలు మనస్సులో పెట్టుకొన్నారు అన్నప్పుడు, మరి ప్రభుత్వానికి అన డానికి అవకాశంలేదు అందుకని, అధ్యక్షా, మనము చెప్పేటటువంటి మాటలు, వృధా పోవు అని కొంతవరకు ఆశ ఉన్నది అధ్యక్షా, అక్కడ కొన్ని సూచనలు చేసినారు. ముఖ్యంగా అందరు చెప్పినట్లు, మనము ఆనాడనుంచి చెప్పుతున్నట్లు,

ఎప్పుడైతే పెద్ద పెద్ద ప్రాజెక్టులు నాగార్జునసాగర లాంటివి, పోచంపాడులాంటివి పెద్ద పెద్ద ప్రాజెక్టులు రాష్ట్రప్రభుత్వము నిర్వహించాలంటె ఆ కార్యక్రమం మనము నిర్వహించవచ్చు కాని పెట్టుబడులుకూడా మనము చేసుకోవాలంటె కష్టము ఎంత పెద్ద ప్రాజెక్టు అయినా, 10 సంవత్సరాలలో పూర్తి చేయగలిగేది 20 సంవత్సరాలు అవుతుంది దానివలన ఎంత నష్టమో, బజారున పెరుగెత్త పోయేటటువంటివానికికూడా అర్థం అయ్యేటటువంటి విషయం నేను మీకు ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదు మనము చెప్పతూనె ఉన్నాము అందుకనే నేను Planning Commission ను కూడా అడిగినాను బాక్రా నంగల్ కు ఎంత పెట్టినారు, ఎప్పుడు ఇచ్చినారు, ఏ sector లో ఇచ్చినారు, దామోదర్ Valley Corporation ఎట్లా కట్టినారు, ఎట్లా వచ్చింది అని అడిగినాము అనుకోండి, ఆ information కూడా వస్తుంది కాని గుడ్డిలో మెల్లగా 1964-65 సంవత్సరంనుంచి దాదాపుగా addition assistance గా 22 కోట్లు రూపాయలు పై చిల్లర నాగార్జునసాగర్ కు కొన్నికోట్ల రూపాయలు తుంగభద్ర High level కు ఇవ్వబట్టి, కొన్ని లక్షల ఎకరాలైనా సరే yield కావడానికి అవకాశం ఏర్పడింది అంతవరకు thanks, అది మేము చెప్పతూనె ఉన్నా, కేంద్రప్రభుత్వము, Central Water Power Commission Irrigation Ministry అయ్యా ఒక నాగార్జునసాగర్ మాత్రమే కాదు, ఇట్లాంటివి దేశములో 5, 6 ఉన్నాయి. దీనికి states ఏమైనకు వచ్చి ఇంకా 25కోట్లు 30 కోట్లు ఈమాదిరిగా పెట్టేటట్లు ఉంటె, some millions of acres will come under irrigation అని వారు press చేస్తున్నారు అనుకోండి నాకు కూడా ఆశ ఉన్నది ఈ సంవత్సరం లోపల నాగార్జునసాగర్ కు కూడాను, additional assistance దొరకగలదనే విశ్వాసం ఉన్నది, అధ్యక్షా Revenue గురించి data తీయించినాను, ఇది వరకు ఉన్నటువంటి A G చేత, నిజమే, ఇటువంటి పెద్ద projects వల్ల benefits ఉన్నాయి ప్రజలకు benefit ఉన్నాయి. ప్రభుత్వ దృష్టికి, వారి ఆదాయం దృష్టితో, వారికి 2 per cent వడ్డికూడా పడదు నిజమే ప్రజలకు, అక్కడఉన్న రైతాంగానికి ఉపయోగం అనుకోండి దేశంలో సంపద, ఉత్పత్తి ఎక్కువ కావాలి అనుకొంటె, ఆ దృష్ట్యా మంచిదే కాని కేవలం రాష్ట్రప్రభుత్వముయొక్క ఆదాయాలు దృష్టితో చూస్తే 2 per cent కూడా pay చేయదు

శ్రీ టి నాగిరెడ్డి — గిట్టుబాటు అయ్యేది 2 పర్సంటే కావచ్చు but indirectగా it will be a little more

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అంటె మీరు చెప్పేది, పంటలు ఎక్కువైతె, sales tax ఎక్కువ వస్తే, income tax ఎక్కువ వస్తే, అది వస్తె గిస్తే, indirect గా అంటె, అది వేరే విషయం అది నేను కాదనడంలేదు అదీ కొంత ఉన్నది obvious కాని direct గా in the shape of land revenue or in the shape of some thing వచ్చేది చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను అయినప్పటికీ, దేశంలో సంపద పెరుగుతుంది దానివల్ల నిజంగా మీరు చూచినట్లయితే ఈ first stage of Nagarjunasagar గనుక తొందరగా

పూర్తిచేస్తే, దాని production in the course of two years will be almost equal to the out lay you make at Nagarjunasagar నిజమే కాని రాష్ట్ర ప్రభుత్వమే ఈ పెట్టుబడులు పెట్టుకోవాలి అనుకొన్నప్పుడు, అది అసాధ్య మవుతుంది దానివల్ల ఇంత sectors లో ఉండవి చాలా suffer అవుతాయి ఒక్కమాటకూడా అప్పుడప్పుడు వస్తుంది ఆంధ్రరాష్ట్రానికి నీటి వనరులు ఎక్కువ ఉండడంవలన, దేవుని దయ, మంచి సంపద అనుకోండి. మనకు ఇప్పుడు irrigation oriented ప్రణాళిక అయిపోతుంది, Electricity పైన మన ప్రాధాన్యత తక్కువ అయిపోయింది, Industries పైన మన ప్రాధాన్యత తక్కువైంది, మన కేటాయింపులుగాని, పెట్టుబడులుగాని తక్కువ అయి పోయింది అనేటటువంటి ఒక వాదన ఉన్నది నిజంగా దీనిలోకూడా చాలా అర్థం ఉన్నది ఏమి ఉన్నా, వాటికొరకు చర్యలు తీసుకోవలసిందే, ఇంకా ఎక్కువ శ్రద్ధతో ఎక్కువ కేటాయింపులు చేయవలసిందే కాని fundamentalగా agriculture, irrigation కూడా మనము గనుక మరచిపోతే, లేక దానిని neglect చేస్తే, అది ఎంత ప్రమాదమో చెప్పడానికి వీలులేదు At no time, Sir, with all our anxiety for quick industrial develop-ment, with all our anxiety for electricity development etc , we should notcease We should go on, we must go on we shoud never lose sight of better agricultural production అధ్యక్షా, ఇంకా కొన్ని విషయాలు క్లుప్తంగా మనవి చేస్తున్నాను అసలు మన శాసనసభ, ప్రజాస్వామిక సంస్థలు, జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు, ఇవన్నీకూడా ఉండాలని మనమందరం అనుకొన్నవాళ్ళమే అది మంచిదే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ దృక్పథంలో మార్పు ఏ మాత్రం కూడాలేదు పంచాయితీ సమితులుగాని, జిల్లాపరిషత్తులుగాని, పంచాయితీలు గాని, ఏవైతే స్థానిక సంస్థలు ఉన్నాయో, వాటిని బలహీనపరచాలి నిర్వీర్య మైనటువంటి సంస్థలు ఏర్పరచాలి అనేటటువంటి అభిప్రాయం లేదని ఖచ్చితంగా నేను మనవి చేస్తున్నాను ఏదో తాత్కాలిక మైన ఇబ్బందులవల్ల, సెస్సులు పోవటంవల్ల, మనకున్న ఆర్థిక పరిస్థితిలో వీటికి కేటాయింపులు తక్కువ అయినందువల్ల వాటి కార్యక్రమం కొంత దెబ్బతిన్నది, అనేది అందరికి తెలిసినదే. స్థూలంగా మనం ఆలోచించి నట్లయితే— ఆ సంస్థలు ఉండాలి అవి ప్రజాస్వామిక పద్ధతులను పరిరక్షించ టానికి ఉపయోగపడేటటువంటి సంస్థలు స్థానికంగా ఉన్నటువంటి ప్రజలయొక్క అవసరాలు చిన్నచిన్నవి చేసుకోటానికి ఉండవలసినటువంటి సంస్థలు We are in the process of decentralization, Sir, while at the same time in certain matters there need to be some centralization also for effective functioning ఇపుడు గౌ సభ్యులు యీ ఎం టి. రాజుగారు సిఫార్సులను కొంచెం అపార్థం చేసుకొన్నట్లుగా వారు చేసిన ఉపన్యాసాల ద్వారా నాకు బోధ పడింది డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ బోర్డ్స్ అనేవి—they are not intended to replace any of these local institutions, they are intended only with a specific purpose పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్ లయొక్క ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, కమ్యూనికేషన్స్ ప్రోగ్రామ్ సోషల్ వెల్ ఫేర్ ప్రోగ్రామ్, ఇతర ప్రోగ్రామ్స్ ఏవైతే ఉన్నాయో—they are left untouched మన ఎగ్రికల్చర్ కు

సంబంధించి దానితో ఉన్నటువంటి ఇరిగేషన్, కోపరేషన్, క్రెడిట్ వగైరాలు—ఇవి ఎందుకు బాగా పికప్ కావటంలేదు ? అసలు వాటి ఎవాల్యుయేషన్ ఏమిటి ? వెంటనే తొందరగా వాటిక్రింద బెనిఫిట్స్ రావటానికి, వాటిని తొందరగా ఫంక్షన్ చేయించటానికి ఏర్పరచిన సంస్థయే తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇండస్ట్రీస్ అని కూడ కలిపారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అని కూడ ఉన్నది ఇపుడు ఉన్న పరిస్థితిలో మనకు అంత ప్రాధాన్యత లేదు కాబట్టి ఆ మాట చెప్పలేదు అది కూడ ఉన్నది They should also see to setting up small industries in several areas ఏవో ఒకటి అధికారము తీస్తున్నామని, వారి గౌరవము, వారి హోదాను తగ్గిస్తున్నామని అనుకోవటం పొరపాటు. జిల్లా కలెక్టర్, అక్కడ ఉన్నటువంటి ఒక డిప్యూటీ కలెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్—వారు ఒక విలేజ్, ఒక పంచాయితీ సమితి ఏరియాను సర్వే చేయించి—మూడు మాసాలకు ఒకసారి యీ కలెక్టర్, యీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్, యీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ అవసరమైతే-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరిండెంటింగ్ ఇంజనీర్—వీరు పంచాయితీసమితిలోకి వెళ్లి, పంచాయితీసమితి అధ్యక్షుడు అధ్యక్షత వహించినపుడు వీరు అక్కడ కూర్చుని—ఇదిగో, యీ సమితియొక్క సర్వే చేశాము, దీని కార్యక్రమం ఇది, దీని ఇంప్లిమెంటేషన్ ఇది—అని ఆ ప్రకారం ఆ సమితిముందు పెట్టి, వారిచేత ఆమోదింపజేసి ఆ కార్యక్రమాన్ని అమలుచేసే పద్ధతి తప్ప ఒకరి అధికారాలు తీసే పద్ధతి ఇది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న — సభానాయకులు సెలవిచ్చినంతవరకు — ఇపుడు ఉన్నటువంటి జిల్లా పరిషత్‌లు, పంచాయితీ సమితులు యీ వ్యవసాయాభివృద్ధిని పరిశ్రమాభివృద్ధిని సాధించలేదని భావించేకదా ఈ విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తున్నది

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — బాగానే, కొంతవరకు సాధించినవి.

శ్రీ జి. లచ్చన్న — తమరు చెప్పింది అర్థం చేసుకోందామని తాపత్రయ పడుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మీ తాపత్రయం నాకు తెలుసు. మీ దృక్పథం నాకు తెలుసు మీ పార్టీవారు చెప్పే విషయం నాకు తెలుసును You may have your opinions about several institutions, that is a different matter. Opinion apart, మనం అసలు ఎందుకు యీ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టాము ? మన పర్పస్ ఏమిటి ? Main purpose is to see that works are expedited to see that we achieve results in agriculture, in irrigation, etc etc After all, ours is a pragmatic approach, we want results, we want action, we want necessary production, that is the fundamental thing అనే కదా పెట్టుకొన్నది. అంతే ఎవరో తప్పు చేశారని కాదు. వీరు కార్యక్రమం చేస్తున్నప్పటికీ కోఆర్డినేట్ చేసి తొందరగా పని జరిగేటట్లు

మనం చూసుకొని, దాని బెనిఫిట్స్ కూడ ఎంతవరకు వచ్చింది, ఎంతవరకు రాలేదు అనేది మనకు తెలిసిఉంటే ఎవాల్యుయేషన్ కూడ మనకు ఉంటే — ఇపుడు మైనర్ ఇరిగేషన్‌కు కొన్ని కోట్ల రూలు ప్రతి సంవత్సరం శాంక్షన్ చేస్తున్నాము. కొంత ఎగ్రికల్చర్‌కు జరుగుతున్నది హైఈల్డ్ ప్రోగ్రామ్ అంటున్నాము, సీడ్స్ అంటున్నాము ఇవన్నీ చేస్తున్నాము. ఇవన్నీ జరగటంలేదని కాదు ఇవన్నీ జరుగుతున్నాయి జరుగుతున్నప్పుడు దీని ఎవాల్యుయేషన్ ఎంత ఉన్నది, ఎక్కడ బాటిల్ నెక్స్ ఉన్నవి ? సాల్వ్ చేయటానికి అవకాశం ఉందా ? రైతులకు ఎక్కువ సహాయపడటానికి ఎక్కడ వీలున్నది-అనేటటువంటిది మనం చూసే పద్ధతి తప్ప ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను మీరు ఆ మాదిరిగా అర్థం చేసుకోవాలి మాద్రి ప్రాగ్‌మేటిక్ ఎప్రోచ్. దానికి అనుగుణంగా ఇది తప్పకుండా ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేయగలమనే విశ్వాసం నాకు ఉంది Let us see, let us evaluate, this House will have an opportunity after a year to see what has been achieved, what has not been achieved అందుకని ఇంది కాంపేక్ట్ బాడీగా ఉండాలి. ఏదో జిల్లాపరిషత్ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ దానికి సంబంధించిన ఇద్దరు ముగ్గురు ఉంటే సరిపోతుందా-అని మనం 50 మందిని తీసుకువచ్చినట్లయితే మళ్ళీ ఇంకో సంస్థను క్రియేట్ చేసినట్లు అవుతుందితప్ప దానివల్ల సత్‌ఫలితాలు ఏర్పడవు ఈ సంస్థలను బైపాస్ చెయ్యాలనే అభిప్రాయం ఎక్కడా లేదు అవి ఉండి తీరాలి. వాటిని ఇంకా ముందురోజుల్లో బలవత్తరమైన సంస్థలుగా రూపొందించాలి. ఈ డెవలప్‌మెంట్ బోర్డ్స్—ఒక వ్రుప్, దాని 2, 3 ఏం లు జాగ్రత్తగా చేసినట్లయితే బహుశా అటువంటివి ఉర్పాటు అవసరం లేకుండాపోవచ్చును. కనుక మీరు ఆ దృక్పథంతో చూడవలసినదిగా నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. వాటికి ఫైనాన్స్ రిసోర్సెస్ ఏమిటి ? మనకు ఫైనాన్స్ రిసోర్సెస్ ఉన్నవి ఎగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది లాండ్‌మార్టిగేజు బ్యాంకు ఉన్నవి కొంతవరకు ఉన్నదకదా, అయితే మీరు కోరినంతడబ్బు లేకపోవచ్చును.

శ్రీ జి లచ్చన్న — ఈ డిస్ట్రిక్టు డెవలపుమెంటుబోర్డ్సు ఫంక్షను చేయించటములో అదనంగా ఏమాత్రము ఖర్చు అవుతుందో చెప్పగలరా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఏమాత్రము ఖర్చుకాదు

శ్రీ జి. లచ్చన్న — ఒక నయాపైసకూడ అదనంగా ఖర్చుకాదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అయితే ఒకనయాపైస ఖర్చు అవుతుందేమో After all, we are not paying the Collector anything extra, Deputy Director of Agriculture is already there, Deputy Registrar of Co-operative Societies is already there కాబట్టి ఎడిషనల్ ఎక్సుపెండిచర్ కాను దీనివల్ల ఎవరికో ఏదో బెనిఫిటు క్రియేటు చేస్తామని కాదు లచ్చన్నగారు బ్యాంక్‌వర్డ్‌క్లాసెసు సంగతి, సుప్రీముకోర్టు సంగతి చెప్పారు. సుప్రీముకోర్టుకు వెళ్లాము ఎడ్మిటు చేశారు. రొద్దిరోజుల్లో, కొద్దిమాసాల్లో వారు చెక్ చేస్తారు. చెక్ చేసినతరువాత వారియొక్క తీర్పు వస్తుంది.

అంతవరకు వేచియుండటము అవసరమని మనవిచేస్తున్నాను మేము మంచిపని చేస్తే అపార్థము చేస్తూఉంటారు చేయకపోతే చేయలేదని అంటున్నారు.

శ్రీ జి లచ్చన్న —సుప్రీముకోర్టుకు వెళ్లలేదని కాదు వెళ్లారు, సంతోషమే, ఈలోగా మీయొక్క ఆధీనములో ఉన్నంతవరకు ఏదైనా సహాయము చేయటానికి కమిటీవేసి పరిశీలించాలని కోరిక

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —దానికికూడ కొన్నిఇబ్బందులు ఉన్నాయి మనం ఒక కమిటీవేశాము మళ్లీ ఈ backwardness లో పోతున్నాము అంటే Supreme Court case అసలు weak గా ఉన్నదనే అభిప్రాయము వస్తుంది It is a matter of a few months Let us wait and then and let us see if the Supreme Court Judgment goes in our favour very well and good, if it does not go in our favour, then we will think of what you have suggested and we will certainly do the needful I can tell you we are very much interested in doing our best to see what help can be given to the backward citizens Old age pensions సంగతికూడ చెప్పినారు మీకు తెలియనిదికాదు 108 లక్షలరూపాయలు budget లో కేటాయింపబడ్డట్టి, అందరుచూచే ఉంటారు. యిదివరలో అనేకసార్లు ప్రశ్నోత్తరాల సమయములో నేనుచెప్పాను నా స్నేహితులు చెప్పినారు Misuse చేయడము జరిగింది Test enquiry గా test investigation పెట్టినాము ఎంతవరకు misuse అవుతున్నదనేది దానిలో తేలింది అందుకని యిప్పుడు Collectors కు అధికారము యిచ్చినాము Deputy Collectors గాని, Sub-Collectors గాని sanction చేయడానికి వారికి complete powers ఉన్నాయి District Collector is the final authority. మనకోరిక నెరవేరాలి Misuse అయ్యేటట్లుఅయితే ఏమి అయిపోతుంది ? మనం ఒక పరిమితిలో డబ్బు ఇవ్వగలము ఒకకోటి, కోటి 20 లక్షలు అట్లా ఇవ్వగలము రూ 10 కోట్లు యిచ్చే పరిస్థితి మనకులేదు ఇచ్చేసహకారం సరైనవారికి deserving people కు reach కావాలనేదికోరిక డబ్బు save చేయాలని ఎవరికీ లేదు మనం ఒక ఎమిలియొరేటీవు మెజర్ తీసుకొనప్పుడు దానికి ఖచ్చితంగా మనస్సులో యింతఖర్చు అవుతుందని తీసుకొన్నాము intentional గా తీసుకున్నాము ఈ డబ్బు deserving poeople కు reach కావాలి Undeserving people లేకపోతే patronage వల్ల distribution of benefits గా ఉండకుండా ఉండాలని వారు చేస్తున్నారు Temporary గా ప్రతికలెక్టరుచేతిలో కొంతడబ్బు పెట్టినాము పాతవిఅన్నీ సరిచేసుకొనేంతవరకు no future commitments కలెక్టర్లకు చెప్పడం జరిగింది ఎవరికైతే deserving ఉన్నదో వారకి ఇచ్చితీరాలి అని చెప్పినాము కొన్నివిషయాలు నేను యిక్కడ మనవిచేయుడములేదు. Demands వస్తాయి. ఆ demands లో ప్రత్యేకమైన విషయాలువస్తాయి కాబట్టి గౌరవసభ్యులు చెప్పవచ్చు Drought సంగతి ఎవరో remark చేసినారు మద్రాసులో యిళ్లుతగులపెడితే ఒకకోటి వచ్చినది మీరు ఏమో తెచ్చుకోలేదు వగైరా

వగైరా అని ఎవరో అన్నారు Drought కు యిండ్లు తగలబడడానికి ఏమి సంబంధము లేదు Drought is a different thing altogether

శ్రీ జి. లచ్చన్న — వాస్తవమే ఇళ్లుతగలబడినవారికి మన ప్రభుత్వము వారు G O ప్రకారము ఇస్తామన్న సహాయము యివ్వకుండా కలెక్టర్లు డబ్బులేదన్న సంగతి ప్రభుత్వదృష్టికి తీసుకురావడం అయింది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దానిలో డబ్బు ఉండడం ఉండకపోవడం అనే question లేదు ఇదివరకు ఏదైతే అనుకొన్నామో—ముప్ఫయో, నలభైయ్యో ఎంతో ఉన్నది

శ్రీ జి. లచ్చన్న — మామూలుగా 30 రూపాయలు, కలెక్టరుగారు భావిస్తే మరొక 20 రూపాయలు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఇది ఉండితీరవలసిందే దీనిలో డబ్బు ఉండడం, ఉండకపోవడం లేదు, ఆఖరికి లచ్చన్నగారి జీతం అయినా ఆపు తాముగాని అది ఆపము

శ్రీ జి లచ్చన్న — అది ఆగిందని మనవిచేస్తున్నాను వారు పొరపాటు పడుతున్నారు. రెవెన్యూ మంత్రిగారిని కనుక్కోండి. 6 నెలలు అయి payment కూడ యివ్వకుండా ఆగి ఉన్న సంగతి నేను మనవిచేస్తున్నాను.

Sri K Brahmananda Reddy — Very good

శ్రీ జి లచ్చన్న:— ఆగడమా ! Very good

Sri K Brahmananda Reddy — No No,

Sri G Latchanna ,— What is it ? మాకు వెనకటికి ఒకరు ఉండే వారు, పెద్ద నాయకులే అయ్యా, మీ అమ్మగారు చచ్చిపోయారు అంటే Very good అంటూ ఉండేవారు అలాగే మీరు ఆగింది అంటే Very good అంటున్నారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — నిజమే. 90 ఏళ్ళ ముసలమ్మ చచ్చిపోతే Very good కాక మరేమిటి ?

శ్రీ జి లచ్చన్న — అమ్మలందరు 90 ఏళ్ళవాళ్ళు కాదుగదా ! కొంచెం తక్కువ వయస్సువారు ఉంటారుగదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నా time తక్కువగా ఉన్నది.

శ్రీ జి లచ్చన్న — ఆగడమా Very good లేకపోతే యివ్వకపోవడమా Very good ఎందు చేత Very good అన్నారు ? ఏమిటి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మీరు న్యాయంగానే చెప్పినారు అన్యాయంగా ఎందుకు చెపుతారు ? మీరు చెప్పిన విషయం తప్పకుండా గమనించి వెంటనే ఎక్కడైతే యిటువంటి దానిలో యివ్వలేదో యిచ్చితీరుతారు అని నేను మనవిచేస్తున్నాను

Sri G Latchanna — Thanks, Sir

Sri K Brahmananda Reddy ,— Very good (Laughter) గౌరవ సభ్యులు కొంచెం calm గా ఉండాలి Boarding grants విషయం చెప్పినారు. మీకు తెలియనిదికాదు ఇప్పుడే దాదాపు 120 లక్షల రూపాయలు మనకు ఖర్చు అవుతున్నది 65-66 సంవత్సరంలో 17 రూపాయలు ఉంటే 20 రూపాయలు చేశాము ఈ ధరలలో అది సరిపోతుందని నేను వాదన చేయడంలేదు కాని ఏదైతే కోరినారో ఒక సారి 10 రూపాయలు హెచ్చు చేసేటప్పటికి 60 లక్షలపైన బడుతుంది ఈ సంవత్సరం మనం భరించే పరిస్థితిలో ఉన్నామా ? ముందు సంవత్సరం 10 కాకపోయినా 4, 5 ఏదో మన పరిస్థితులను ఆలోచించుకొని ఎక్కువ చేసుకుందాము. ముందురోజులలో ఆలోచించుకుందామని చెపుతున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి — కరువురోజులలో 20 రూపాయలు ఏమి సరిపోతుంది ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఈరోజులలో బాగానే సరిపోతుందని — నేను చెప్పలేదు. Government Boarding Homes, యింకా కొన్ని చోట్ల చిన్న చిన్న విషయాలలో అనేక యిబ్బందులు పడుతున్నారు అని చెప్పడం జరిగింది చాలమంది విద్యార్థులు యిక్కడ హైదరాబాద్‌లో ఉన్నవారు నన్ను చూచినారు. ఫైనాన్స్ సెక్రటరీగారిని అప్పుడే పిలిపించి చెప్పాను వారికి వసతులు sanitary arrangements గాని, యితర arrangements గాని కొన్నిలక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికినీ వెంటనే చేయించి పెట్టవలసిందని మనవి చేసినాను House sites చాల ముఖ్యమైన విషయం కొన్ని జిల్లాలలో అంత ప్రాముఖ్యత చెందకపోయినా, కొన్ని జిల్లాలలో, నాకుతెలుసు. చాల ప్రాముఖ్యత చెందిన విషయం. ఈ సంవత్సరం 13 లక్షలు అయితే వచ్చే సంవత్సరం 40 లక్షలవరకు , మూడురెట్లు వరకు పెంచబడ్డ సంగతి మీకు తెలుసును హరిజన శాసనసభ్యులు చాలమంది చెప్పినారు, యింకా ఏదైనా అదనంగా చేయడానికి అవకాశం ఉంటే చేసిపెట్టవలసిందని తప్పకుండా అక్టోబరు ఆ ప్రాంతంలో ఏదైన కొంచెం అధికం చేయడానికి అవకాశం ఉంటే ఆ విషయంలో ఏర్పాటు చేస్తాము అని మనవిచేస్తున్నాను Drought relief నకు 65-66 సంవత్సరంలో 2½ కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వంనుంచి వచ్చినది కొంత loan గాను, కొంత grant గాను ఈ సంవత్సరం అనుభవిస్తున్న drought, విశాఖపట్టణం, శ్రీకాకుళంలో కొన్ని ప్రాంతాలు అనంతపురం ప్రాంతం. కుప్పం, గుంటూరు మెట్టప్రాంతాలు. నెల్లూరు మెట్టప్రాంతాలు, నల్లగొండలో కొన్ని ప్రాంతాలు. అక్కడక్కడ ఉన్నటువంటివి వీటికి కేంద్రప్రభుత్వాన్ని సహాయం కోరినాము ఇదివరకే రెవెన్యూ మంత్రిగారు కేంద్రప్రభుత్వానికి ఉత్తరం వ్రాసినాము దాని తరపున వారి adviser సాథేగారు వచ్చినారు చర్చ చేసినారు మళ్ళీ వాళ్ళు తనిఖీకి యింకో 15 రోజులలో వస్తున్నారు ఇవన్నీ జరిగేలోపు ముందు, As an advance ఒక కోటిరూపాయలైనా యివ్వవలసిందని కేంద్రప్రభుత్వానికి కూడ వ్రాసినాము తగు చర్యలు తీసుకొని కార్యక్రమాలను జరపడానికి ప్రయత్నం చేస్తామని నేను మనవిచేస్తున్నాను,

Land Mortgage Banks, land valuation ఎక్కువ చేయలేదు అన్నారు. ఎక్కువ చేసినారు In the Andhra area thousand rupees, Rs 800 for red soil land తెలంగాణా area లో Rs 800 for black cotton soil areas, Rs 600 for chalka lands అని చేసినారు. కాబట్టి Land Valuation కూడ తగువిధంగా రైతుకు ప్రోత్సాహం కలిగేటట్లుగా కొంతడబ్బు Land Mortgage Banks ద్వారా తెచ్చుకోడానికి అవకాశం కలుగజేశారని మనవి చేస్తున్నాను ట్యూబ్‌వెల్స్ స్కీముకు సంబంధించి కూడా యిప్పుడు యిన్వెస్టిగేషన్ జరుగుతూ వున్నది— ముఖ్యంగా సెంట్రల్ డిస్ట్రిక్ట్సులో తరువాత గౌరవసభ్యులు నెల్లూరు జిల్లాలో కూడా చేయమని చెప్పారు ఈ యిన్వెస్టిగేషన్ పూర్తిఅయిన తరువాత దాని విషయం ఆలోచిస్తాం. 'హాస్పిటల్ ఎక్స్‌పెండిచర్‌లో కట్ చేశారు' అన్నారు అది పొరబాటు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —బీహార్ కరువు సందర్భంగా అక్కడ డ్రిల్లింగ్ మెషీన్స్‌తో పని నడపడం జరిగింది అక్కడనుండి మనకు కూడా వాటిని తెప్పించి యీ పనిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మొదట యిస్తామన్నారు, తరువాత మాకు అవసరం వుంటుంది అంటున్నారు. ఇట్లాకొన్ని యిబ్బందులు ఏర్పడుతున్నవి నేను యివాళ పెడుతున్నాను యు పి నుండి నాలుగు తెప్పిస్తున్నాం బీహార్ నుండి కూడా ప్రయత్నం చేయబోతున్నాం నేను ఫుడ్ మినిస్టర్ గారితో కూడా మాట్లాడాలనుకుంటున్నాను. హాస్పిటల్ ఎక్స్‌పెండిచర్‌లో మందులకు సంబంధించి టెన్‌పర్సెంట్ కట్ చేశారు అన్నారు అది సరి కాదు. టెన్ పర్సెంట్ కట్ లేదు, There is no 10 per cent cut తరువాత, పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఒకటి కావాలి అన్నారు. ఎస్టిమేట్స్ కమిటీ మనకు వున్నది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వున్నది వీటిలో ఒక సబ్‌కమిటీ వెళ్ళి విచారణ చేస్తే మాకు అభ్యంతరం లేదు. A sub-committee of the Estimates Committee or a sub-committee of the P A Committee can certainly go into it, I have no objection, Or, if you otherwise feel that I would appoint a committee to go into it, I have no objection, if you want a Legislature Committee, just like Estimates Committee or P A C that must come in the rules. I have no objection, if you don't wait for the rules and ask me just now to appoint a committee, I have no objection, in either case I have no objection

అధ్యక్షా, ఇంకొక విషయం కూడా చెప్పారు. ఇక్కడ స్కూల్ ఫీజ్ విషయమై కొంత ఎజిటేషన్ వచ్చింది దురదృష్టం యాంటి హిందీ ఎజిటేషన్ కొంత వచ్చింది. దానితో కొంతమంది విద్యార్థులు బడికి పోలేదన్న సందర్భంలో యిక్కడ ఎగ్జామినేషన్స్ పోస్ట్‌పోన్ చేయాలనే విషయమై డి పి ఐ గారితో మాట్లాడాను, అలాగే మనకు కమిషనర్ ఫర్ ఎగ్జామినేషన్స్ వున్నారు.

S S L C, H. S C and Multi-purpose the examinations will begin on April 15th.

ఇప్పుడైనా విద్యార్థులు బాగా, సక్రమంగా చదువుకుని మంచి సంఖ్యలో పాస్ కావడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాము

శ్రీ జి లచ్చన్న.—హిందీ కంపల్సరి విషయంలో మైసూరు నిజలింగప్ప గారి విధానాన్ని తమరు పరిశీలించి అనుసరిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —ప్రధాన మంత్రిగారు ఆనాళ్ళ పత్రికలలో చెప్పినది చదివేవుంటారనుకుంటాను ప్రెసిడెంట్స్ అడ్రెస్‌కు రిప్లయ్ ఇవాళ రేడియోలో కూడా వినేవుంటారు. కామరాజ్ గారు, అన్నాదొరై గారు, యింకా యితర పెద్దలు యీ విషయమై ఆలోచిస్తున్నారు నేను కూడా నా అర్హతను బట్టి కలుగజేసుకుని ఆలోచిస్తాను, ఆ విధంగా ఒక కాన్సెన్స్ డెవలప్ చేసి దాని ప్రకారంగా పోదాం. మనం తొందరపడి ఏపని చేయడమూ మంచిది కాదు It does not help any solution

శ్రీ డి వెంకటేశం —కంపల్సరీ వేస్తున్నారా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — ఇంతవరకూ ఏదయితే పద్ధతి వున్నదో అదే యిప్పుడూ వుంటుంది.

శ్రీ టి నాగిరెడ్డి —అంతా యీ విషయమై ఆలోచిస్తున్నారు అన్నారు. ఆలోచన పూర్తి అయ్యేంతవరకూ తాత్కాలికంగా దీనిని సస్పెండ్ చేయవచ్చును గదా

Sri K Brahmananda Reddy —How does it help? Whatever is there remains, వారు చెబుతూ వుంటారుగదా, స్టేటస్‌కో మెయిన్‌టెయిన్ చేయాలని

Sri T Nagi Reddy —The status quo is only in relation to a decision for the present till that decision is made and applied to all the people at least, if it is to be applied later on దానిని తాత్కాలికంగా సస్పెండ్ చేయవచ్చునుగదా.

Sri K Brahmananda Reddy —Whatever is existing on that date will continue until

Sri T NagiReddi —Does it exist in all States?

Sri K Brahmananda Reddy —I am not concerned with all the States and what is existing there, how do I know what is existing in our State on date will continue until a change takes place in future

శ్రీ జి లచ్చన్న —ఎగ్జిస్టింగ్ విషయం కాదని మేము మనవి జేయడం లేదు మైసూరులో కూడా కంపల్సరీ విధానమే అములులోవున్నది వారు హిందీ విషయంలో ఆందోళన పడవద్దని కాంగ్రెసు ప్రెసిడెంటుగావున్న నిజలింగప్ప గారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. అక్కడ వున్నది కాంగ్రెసు ప్రభుత్వమే, యిక్కడ వున్నదీ కాంగ్రెసు ప్రభుత్వమే వారు చెప్పినట్లుగా మనము కూడా యిక్కడ ఒక నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —నిజలింగప్ప గారు ఏమి చెప్పారో, ఏమి వ్రాశారో దానిపై యిక్కడ నన్ను యిప్పుడు అడిగితే ఎట్లా?

శ్రీ జి లచ్చన్న — మేము పొరబాటు పడచ్చుకాని, మీకు అసలు విషయ మేమిటో తెలుస్తుందిగదా.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి — నాకేమీ కమ్యూనికేషన్ రాలేదు.

శ్రీ టి నాగిరెడ్డి — వారు అక్కడకు వెళ్ళినప్పుడు అక్కడ చర్చించి వుంటారు గదా.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి .– అప్పుడు యీ విషయమై ఆయన నాతో ఏమీ చెప్పలేదు.

శ్రీ జి. లచ్చన్న —వీరు అడిగి తెలుకుని వుంటారని మేము భావిస్తున్నాం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —హిందీ యాజిటేషన్‌వలన కొంత చదవకపోవడం జరిగింది కాబట్టి యీ సంవత్సరం

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—తరువాత, నేను పొరబాటుగా కేరళ అని చెప్పాను, అది పొరబాటు, బీహార్ అనడానికి బదులు కేరళ అనడం జరిగింది I am very sorry I have already written to the Finance Minister of Kerala తరువాత, అగ్రో-ఇండస్ట్రియల్ కార్పొరేషన్ విషయంవున్నది చాలాసంతోషకరమైనది. నేను మొన్న బడ్జెట్ స్పీచ్‌లో ఇప్పుడు పెయిడ్ అప్ 60 లక్షలు అని చెప్పాను కాదు, we are making it up to Rs 2 0 crores, our share will be about Rs 102 lakhs and the Government of India share will be about 97 to 98 lakhs. The authorised capital will be Rs 3 0 crores I am expecting that it will give a great fillip

అధ్యక్షా, తరువాత, తెలంగాణా సర్‌ప్లసెస్ గురించి గౌరవసభ్యులు చెప్పారు. సంతోషకరమైన విషయం, మొత్తం యిప్పటికి, యీ సంవత్సరం వచ్చే సంవత్సరం కూడా కలుపుకుంటే— 68—69 కూడా కలుపుకుంటే, 22 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టాము. మూడో ప్రణాళికలో సర్ ప్లసెస్ గురించి, ఎంత వున్నది, ఎంతలేదు, అనే విషయాలు గౌరవసభ్యులు, తెలంగాణారీజినల్ కమిటీ చైర్మన్ చొక్కారావుగారు, సబ్ కమిటీ సభ్యులు వాసుదేవరావుగారు, రాజమల్లుగారు స్నేహితులు వచ్చి మాట్లాడారు మూడవ ప్లానులో 30 కోట్ల చిల్లర వుంటుందని మేము ఒప్పుకోవడం జరిగింది ఈ 30 కోట్లు నాలుగవ ప్లాను తయారుచేసేటప్పుడు అదనంగా ప్లానులో చేర్చి తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వంవున్నదని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి —ఈ సంవత్సరానికి ఏమీ లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చెప్పానుకదా ఈ సంవత్సరానికి 2.8 కోట్లు అని చెప్పాను. ఎలక్ట్రిసిటీకి మామూలుగా వచ్చేదానికంటె అడిషనల్‌గా యీ సంవత్సరం ఒక కోటి, యింకా ఇతరవాటికి 1.8 కోట్లు ఖర్చు చేస్తామని నేను బడ్జటు స్పీచ్‌లోనే చెప్పాను ఆ ఖర్చుతోనే వెనుకవున్న బకాయి దాదాపు

పూర్తి అయిపోతుంది 22 కోట్లు పెట్టవలసింది--దానితో 22 కోట్లు పెట్టి వుంటాము మూడవ ప్లానులోవున్న సర్‌ప్లసెస్ నాల్గవ ప్రణాళిక తయారు చేసేటప్పుడు అందులో జమ పడేటట్లుచేసే ప్రయత్నం చెస్తున్నాము

శ్రీ టి నాగిరెడ్డి —వచ్చే సంవత్సరానికి నాలుగవ ప్లాను తయారవు తుందా ? తప్పకుండా వస్తుందని వారికి అంత నమ్మకం వుందా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —తయారవుతుంది, తయారు కాక ఏమవుతుంది? ఒక వేళ అదికాదనుకోండి, కిడెంచి మేతెంచాలనుకున్నప్పుడు— నేచురల్‌గా అందులో 4-5 కోట్లు అదనంగా పెట్టవలసివుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —సర్‌ప్లస్ అమౌంట్ — ఒక ఫిగర్‌కు అరైవ్ అయ్యాము అంటున్నారు అది రేపు డిస్కషనులోగా మాకు వచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆ, ఇస్తాను ఇంక, రిట్రెంచిమెంటు అని చెబుతూ ఉద్యోగాలు ఎక్కువ ఇస్తున్నాము అని లచ్చన్నగారన్నారు ఎక్కువ వేయడం లేదు వారు పత్రిక చూచినట్లయితే యిద్దరు సెక్రటరీలను, 14 మంది డెప్యూటీ సెక్రటరీలను వగైరాలను తగ్గించాము

శ్రీ జి. లచ్చన్న —నేను జనరలుగా ఎక్కువ వేశారని చెప్పడంకాదు సెక్రటరీల సంఖ్య పెంచారు ఒక ఇండస్ట్రీస్ సెక్రటేరిటును మూడుగా split చేశారు ఎక్స్‌పోర్టు సెక్రటరీ, తరువాత గవర్నమెంటు ప్రింటింగు ప్రెస్‌కు మరొకటి— రెండు చేశారు ఇది పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలో మాకు జమ వచ్చింది

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అప్పుడేమయిందంటే— ఒక సీనియరు ఆఫీసరును—ఇది అడ్జస్టమెంటు చేయడానికి కాని డబ్బు ఎక్కువ కాదు. ఉన్న వారిసే

శ్రీ జి లచ్చన్న —జాయింటు సెక్రటరీ సెక్రటరీ అయితే ఆ పాత జీతమే ఇస్తారా? ఎమాల్యుమెంట్స్ ఎక్కువ వుంటాయా, లేదా? వట్టి బరువేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అడిషనల్‌గా ఏమీ లేదు ఒక సెక్రటరీ సెక్రటేరియట్‌లో బయటకుపోయే ఇంకొకరికంటె జూనియరుగా వున్నప్పుడు ఆయనకు సెక్రటేరియట్— స్టేటస్ ఇచ్చాము, to send the files direct to the Minister ఇప్పుడవన్నీ పోయాయి

శ్రీ జి లచ్చన్న —వారికి సెపరేట్ స్టాఫ్ ప్రొవైడ్ చేయలేదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆఫీసు ఇదివరకు వున్నదే, ఇదివరకు స్టాఫే, ఇప్పుడు అదికూడ పోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య -ఇంజనీర్సును తీసేశాము అంటున్నారు భీమునిపట్టణములో కో ఆపరేటివ్ జూనియర్ ఇంజనీరు—కొత్తగా 68 లో అప్పాయింట్ చేశారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —శ్రీకాకుళం జిల్లాలో ఇంజనీరును అంటే ఎట్లా ? వారు నా తరువాత వచ్చి చెప్పితే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇంజనీర్సును తీసేసి 68 జాన్యువరిలో మళ్లా కొత్తగా అప్పాయింట్ మెంటు చేశారు. పేరు చెప్పమంటేకూడ చెబుతాను, ఇప్పుడుకూడ నా దగ్గర వుంది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.—పేరుతోసహా లక్షణంగా చెప్పండి. ఇప్పుడు చెప్పండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అన్నంరాజు సూర్యనారాయణ. కందుకూరు గవర్నమెంటు అప్పాయింట్ చేసి కో ఆపరేటివ్ డిపార్టుమెంటులో వేశారు ఆయన పాస్ అయినది 67 లో

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి – కో ఆపరేటివ్ డిపార్టుమెంటు ఏమిటి? ఇంజనీరు ఎమిటి ? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నాకూ అర్థం కావడంలేదు పాలసీ ఎట్లా పొరపాటు జరిగిందో చెబుతాను.

Sri K Brahmananda Reddy —ఇట్ కెనాట్ బి, లెటజ్ సి సంగతి సందర్భం చెప్పకుండా, కో-ఆపరేటివ్ జూనియరు ఇంజనీరు—68 అంటే ఎట్లా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పేర్లతో సహా చెబుతుంటే కూడ అట్లా అంటే ఎట్లా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నాకు యివ్వండి, సర్

శ్రీ టి. నాగిరెడ్డి —రిట్రెంచిమెంటుకు సంబంధించి పంచాయతిరాజ్ డిపార్టుమెంటులో వున్న కొంత మంది సూపర్ వైజర్సును 9–2–1968 లో రిట్రెంచి చేశారు Is there going to be any retrenchment by the end of March? I hear that another batch of 81 supervisors is going to be retrenched by the end of March?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —లెట్ మి టెల్ యు, నో ఇది యింకొక సారి చర్చ చేస్తారు, ఇరిగేషను డిమాండు వుంది ; అని నేను సమాధానం ఇప్పుడు చెప్పలేదు. ఎట్లా చర్చించబోతున్నారు, డిమాండులో వచ్చినప్పుడు సమగ్రంగా చెబుదామని ఆలోచించుకున్నాను. Now you have raised this question. I can tell you there is not going to be any further retrenchment. Are you satisfied?

Sri T. Nagi Reddy —For the present.

శ్రీమతి జె ఈశ్వరీబాయి — అడిషినల్ ఆఫీసర్స్ అని — I G P వుంటే కూడ అడిషినల్ I G P అంటారు కమిషనరు వుంటే అడిషినల్ కమిషనర్ అంటారు ఇదంతా ఏమిటి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మాకు రెండూ లేవు వారు పాతకాలం సంగతి చెబుతున్నారు, ఇప్పుడు ఏమీ లేవు We have no additional I G P he is Special Officer

శ్రీ టి నాగిరెడ్డి —అడిషినల్ I G P అని పత్రికలలో చదివాము, ఆ పోస్టు ఏమయినట్లు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —స్పెషల్ ఆఫీసర్.

శ్రీ టి. నాగిరెడ్డి —అయితే వున్నదన్నమాట మేము లేదని అనుకుంటున్నాము ఇంతవరకు —

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మీ అందరికీ మనవి చేశాను ఇదివరకు Enquiry is pending, until that is settled soon, he will have to continue ఇటువంటివన్నీ పోలీసు డిమాండులో చెప్పమనండి, అన్నీ ఇప్పుడేనా? తరువాత, టీచర్సు విషయంలో కూడ గౌరవ సభ్యులు ఆందోళన చెందడం. సభ్యులు యిక్కడ ఉపన్యాసాలు చేశారు, మాకు—గదిలో నాకు, విద్యామంత్రి గారికి, ఇతర మంత్రులకు— వారు యాజిటేట్ అయి చెప్పడం కూడ జరిగింది జీతాలిచ్చే పద్ధతిని స్ట్రీమ్‌లైన్ చేశాము. మంత్రిగారు ఇదివరకు కూడ ఒక స్టేటుమెంటు చేశారు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో ఒక్క పంచాయతి సమితికి యీ డబ్బు వాడుకోడానికి వీలు లేకుండా స్పెషల్ ఫండుగా పంచాయతి సమితిలోగాని, జిల్లా పరిషత్తులోగాని క్రియేట్ చేయబోతున్నాము. That money will be at the disposal of the District Educational Officer, he will see that regular payments are made దానికి ఇంక ఏమీ ట్రబుల్ రాదు. ఆందోళన చెందవలసిన పని లేదు టీచర్సు కూడ ఆందోళన చెందకూడదని మనవి చేస్తున్నాను

శ్రీ డి వెంకటేశం — అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు జిల్లా పరిషత్తు సెక్రటరీదా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ·—అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు ఎవరికి వున్నా — ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు సంగతి చెప్పడం లేదు, వారికి సక్రమంగా జీతాలు పోవడానికి — మోడ్ ఆఫ్ పేమెంటు నేను చెబుతున్నాను అది స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము ప్రభుత్వం యివ్వలేదు, డి ఇ ఓ. అడ్జస్ట్ చేయలేదు, పంచాయతి సమితి జనరల్ ఫండ్సుకు వాడుకుంది—ఇవన్నీ లేకుండా

శ్రీ జి లచ్చన్న .—ఈనాటికైనా కనీసం పాత బకాయి జీతాలు అందరికీ ముట్టినట్లు మేము భావించవచ్చా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ·—కంప్లీట్ స్టేటుమెంటు రెండు రోజులలోనే మంత్రిగారు చెబుతారు కదా, నాకు వచ్చిన సమాచారం బట్టి అప్పటికి

79 సమితులనుంచి ఇన్ ఫర్మేషను రాలేదు అంటున్నారు యు కేన్ చెకిట్ ఫ్రం మి. ఆనాడు కంప్లీట్ స్టేటుమెంటు వస్తే సరేసరి అనుకోండి, ఒకవేళ రాకపోయినప్పటికీ బకాయిలు అంటూ రెగ్యులర్ పేమెంట్స్ జరగవనే అభిప్రాయపడడానికి అవకాశం లేకుండా చేశాము.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి —డి ఇ ఒ యుటిలైజేషను సర్టిఫికేట్సు పంపించకనే ఇదంతా ఇతరవాటికి వాడుకోవడం కాదు నెలల తరబడి ఆలస్యం అయిన సందర్భాలు వున్నాయి వాటి విషయంలోకూడ శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అలాగే, ఇక రాజకీయాలు విషయం, మేము కాంగ్రెసువారు ఏమో చేసుకుంటే Leader of the Opposition, Leader of the Left Communist Party పెద్ద ఉపన్యాసం చేసారు అసలు మా విషయాలు మేము అనకనుందే బజారుకు వస్తాయి, మేమూ అట్లాగే ఉండాలి అనుకుంటున్నాము. మా సంస్థ ఎప్పుడూ ప్రజల కన్నులలో మెలగుతూండాలి అనుకుంటాము చీకటిలో పెట్టుకునే పద్ధతి మాకు లేదు, ఏమైనా కానివ్వండి — మంచి అయినా, చెడుఅయినా, చెడుకూడా ఉండవచ్చు, లేకంటే ఎట్లా —మంచిది అయినా చెడుఅయినా ప్రజల దృష్టిలో పడవలసిందే, ప్రజల చెవులలో పడవలసిందే, ప్రజల కంటిలో పడవలసిందే, అదే మంచిది—ఒకప్పుడు ఇబ్బంది అనుకున్నప్పటికి. చీకట్లో గ్రుద్దులాడుకోవడం మాకు వద్దు, స్వతంత్ర పార్టీవారు సభలు జరుపుకున్నారు Left Communist Party వారు బ్రహ్మాండంగా కేరళ రాష్ట్రంలో జరిపారు Right Communist ఏ ఊరులో జరుపుతున్నారు మేము అడగలేదు, మాకే వచ్చింది ఈ 'చావు' మాకు సహాయం చేసే దేశాలు లేవు, మాకు పేదలు, రైతులు 10, 25, 100 వస్తే తీసుకువచ్చి తంటాలు పడుతున్నాము. ఇప్పుడు ఈ దేశంలో ఉన్న అన్ని political parties లోకి పేద సంస్థ కాంగ్రెసు

శ్రీ టి. నాగిరెడ్డి —అది మాత్రం బ్రహ్మాండంగా ఉన్నది

శ్రీ పి సుబ్బయ్య —ఇతర రాజకీయ పార్టీలకు ఇతర దేశాల నుంచి డబ్బు వస్తున్నట్లు కాంగ్రెసు పార్టీకి రానట్లు ముఖ్యమంత్రిగారు చెప్పడం భావ్యం లేదు అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి అధికార దుర్వినియోగం చేసి ప్రజల నుంచి డబ్బు వసూలు చేసారని మేము అంటూంటే left communist పార్టీ వారు, స్వతంత్ర పార్టీవారు conference జరుపుకోలేదా అంటున్నారు పార్టీ అభిమానులు ఇచ్చిన డబ్బుతో వారు జరుపుకున్నారు

శ్రీ జి లచ్చన్న —ఇతర పార్టీలకు ఇతర దేశాలనుంచి డబ్బు వస్తోంది అన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెసు పార్టీయే అధికారంలో ఉన్నది. ఏ పార్టీలకైనా ఇతర దేశాలనుంచి డబ్బు వస్తే ఆ విషయం ప్రజల ముందుపెట్ట వచ్చును కదా, ఆ విధంగా ప్రజల ముందుపెట్టి enquiry చేయించాలని స్వతంత్ర

పార్టీనాయకుడు మసానీ పార్లమెంటులో ప్రపోజల్ పెట్టారు ముఖ్యమంత్రి గారైనా ప్రధానమంత్రిగారికి నవ్వుచెప్పి ఉన్నయథార్థాన్ని బైట పెడితే మంచిది నేను గాలిలో మాట్లాడుతున్నానని అన్నారు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆకాశంలోనికి పోయి మాట్లాడుతున్నారను కోవాలా. పాతాళంలోనికి వెళ్ళి మాట్లాడుతున్నారను కోవాలా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మీకు మాటలతో సంతృప్తి కలిగితే నాకు ఇబ్బంది లేదు, మేము కొన్ని విషయాలలో గ్రుడ్డిగా లేమని మేము అనుకోవడం లేదు. ఏమైనా —

శ్రీ జి. లచ్చన్న —ఇప్పుడే చెప్పారుకదా బజారులో గ్రుద్దులాడుకొంటామని, చీకట్లో ఉంచమని, దానిని చీకట్లో ఎందుకు పెడతారు, బైట ఎందుకు పెట్టరు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అది ఒక గాథ. ఏది ఏమైనా కొన్ని విషయాలు చెబుతాను. మేము ఏ arrangements అయితే చేసుకున్నామో వాటికి డిపార్టుమెంటు వారు చేసిన అన్ని service కు అణాపైసలతో డబ్బు ఇచ్చాము

శ్రీ టి నాగిరెడ్డి —ఎంత ఇచ్చారో చెబుతారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఓపిక లేదే – చెబుతున్నాను. కదా, స్టేడియం వద్ద A I C C పెండాల్ వద్ద P. W D roads and buildings వారు సహాయం చేశారు దానికి వారు బిల్లు పంపారు రూ 27,850 లు అయినది ఇచ్చాము

శ్రీ జి లచ్చన్న .—వారి జీతాలు కలిసి ఉంటాయా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —సెంటేజి చార్జీలు రూ 500 లు దాని క్రింద ఉన్నాయి టి ఏలు కూడా ఇచ్చాము మేము అణాలు కూడా అట్టే పెట్టుకో లేదు టెలిఫోనులకు రూ 11,250 లు ఇచ్చుకున్నాము ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి రూ. 17,500 లు ఇచ్చుకున్నాము గవర్నమెంటు Guest Houses లో మంత్రులుగా ఉన్నవారిని treat చేయవలసిన బాధ్యత మనపై ఉన్నది ప్రతి ప్రభుత్వానికి ఉంది ఇతరులను ఎవరినైనా guest గా పెట్టుకొన్నట్లయితే, వారు కామరాజునాడారు గారైనా. నందాగారైనా అణాపైసలతో వారి bills pay చేసాము, ఆ విధంగా రూ 6,158 లు pay చేసాం, Transport కు Government vehicles వాడినప్పుడు దానికి రూ 2,000 లు ఇచ్చాము Loudspeaker arrangements మేమే చేసుకున్నాము రూ 7 000 లు ఇచ్చాము. ఖాదీ కొనుక్కున్నాము రూ 85 వేలు ఇచ్చుకున్నాము నేను మనవి చేసేది ఏమిటంటే —

శ్రీ టి నాగిరెడ్డి :—చదివింది అంతా బాగానే ఉంది. old M L A Quarters దగ్గర రోడ్డు ఆరుగంటలలో పూర్తి అయిపోయిందే—దానికి ఎవరు pay చేసారు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Old M. L A Quarters లో మా guests ఎవరూ లేరు మీ సౌకర్యార్థమే చేసాము.

శ్రీ టి నాగిరెడ్డి :—మా కోసం ఆరు గంటలలో చేసారన్న మాట

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అక్కడ మా పార్టీ వారెవరూ లేరు There is not even one guest నాగిరెడ్డిగారి స్నేహితులెవరైనా ఉన్నారేమో మాకు తెలియదు

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆ రోజునే repair చేయాలనే బుద్ధి ఎందుకు కలిగిందో !

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—ఆ కారణం వల్లనైనా బాగుపడితే సంతోషించకూడదా !

శ్రీమతి జె ఈశ్వరీబాయి :— కాంగ్రెసు సెషన్ ప్రతి సంవత్సరం ఇక్కడనే జరిపితే బాగుంటుందేమో - పల్లెటూళ్ళలోనైనా, Heavy taxes pay చేస్తున్నా పది సంవత్సరాలైనా రోడ్లు బాగుపడడంలేదు. లైట్లులేవు, ఈ విధంగానైనా ఏమైనా చేస్తారేమో.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈ సారి మనకు వస్తే ఎల్లారెడ్డి తాలూకాలో పెట్టే ప్రయత్నం చేద్దాము.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— అధికారులు చందాలు వసూలు చేసారు. నల్గొండ జిల్లాలో జిల్లాపరిషత్తు ఇంజనీర్లు కంట్రాక్టర్ల నుంచి వసూలు చేసారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—ఎప్పుడూ మేము అట్లా వసూలు చేయము. మాకు స్నేహితులు. అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు అభిమానంపై ఇచ్చేవారున్నారు

శ్రీ ఎ వాసుదేవరావు :— రాఘవరెడ్డిగారు చెప్పింది యథార్థం కాదు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :—సాక్ష్యం ఇప్పిస్తాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—వారు చెప్పింది ఎప్పుడు యథార్థమైనది కనుక మీ ప్రాంతంలో దేనికైనా సాక్ష్యం వచ్చేట్లు ఉన్నది

శ్రీమతి ఈశ్వరీబాయి :—గవర్నమెంటు వెహికిల్సుకు రెండు వేలు ఏ పద్ధతిలో ఇచ్చారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—ఇచ్చాము.

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రి గారు చెప్పిన వివరాలు బాగానే ఉన్నాయి. ఇదే విధంగా మరొక రాజకీయ పార్టీ సభలు జరుపుకుంటే P W D వారు ఎలక్ట్రిసిటీవారు, ఫతేమైదాన్ క్లబ్ వారు మేము political వ్యవహారాలలోనికి రాము అని చెప్పకుండా సహకరించడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—పరిస్థితులనుబట్టి, సంగతులను బట్టి ఉంటుంది Prime Minister పోయినప్పుడు సంగతి ఏమిటి, బ్రహ్మానందరెడ్డి వెడితే సంగతి ఏమిటి—ఇటువంటివి ఆలోచించుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న :—కాంగ్రెసు మహాసభకు P W D ని మిగత డిపార్టుమెంటులను రాత్రింబగళ్లు వినియోగించుకున్నామని అంగీకరిస్తున్నారు, మరొక

రాజకీయ పార్టీ మహాసభ జరుపుకుంటే ఆ విధంగా సహకారం చేస్తారా అని అడిగాను, Prime Minister వస్తే బ్రహ్మాండంగా బందోబస్తు చేయవచ్చును కాని అన్ని రాజకీయ పార్టీలకు ఈ విధంగా ప్రభుత్వ డిపార్టుమెంటులు సహకరిస్తాయా అని నా మనవి

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —పోలీసు బందోబస్తు ఏ సభలు జరిగినా చేస్తారు.

శ్రీ జి. లచ్చన్న —అడిగిన దానికి సమాధానం లేకుండా డొంకతిరుగుడుగా చెప్పి ఏమి లాభం ? ఇతర రాజకీయ మహాసభలకు కూడా ఇదేవిధంగా మూడు రోజులలో ఏర్పాట్లు చేస్తారా అడుగుతున్నాను మీ బందోబస్తులు లేక పోయినా మేము చేసుకోగలము లేక పోయినా మేము బ్రతుకగలము.

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —మీరు బ్రతకలేరని కాదు. తప్పకుండా బ్రతుకగలరు. పోలీసువారి విధులు ఏమిటంటే—ఎక్కడైనా గుంపుచేరితే అక్కడ బందోబస్తు చేయడం వారివిధి, కమ్యూనిస్టులైనా, స్వతంత్ర పార్టీవారైనా, ఏ పార్టీ వారైనా.

శ్రీ జి. లచ్చన్న —పోలీసు బందోబస్తు గురించి నేను అడిగానా? అన్నం అంటే సున్నం అని సమాధానం చెబితే ఎట్లా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —మీకు ఆ విధమైన సౌకర్యం P W D నుంచి మిగతా వారి గురించి కావాలంటే సెంటేజితో సహా డబ్బు కట్టుకుంటామంటే అపుడు చెప్పండి—ఆలోచించవచ్చు

శ్రీ జి లచ్చన్న —పాలసీ కాదన్నమాట, సమయానుకూలంగా అపుడు చేస్తారన్నమాట, అదే కదా అర్థం.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —అని నేను అన్నానా ?

శ్రీ జి లచ్చన్న —పెద్ద భార్య పతివ్రత అంటే రెండవ భార్య సంగతి వేరే చెప్పాలా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —నిజమే మనది అదృష్టమే అనండి, యీ రాష్ట్రంలోనే కాదు దేశం మొత్తంపైన కూడా యెన్నికలు సక్రమంగా, బాగా జరుపుకున్నాము ప్రశాంతమైన పరిస్థితులోనే జరుపుకొన్నాము చిల్లరమల్లర, చిన్న చిన్న ఘర్షణలు వచ్చినా ఆవేశాలతో వచ్చినా ప్రశాంతమైన పరిస్థితులలోనే జరిగిపోయాయి. సంతోషమైన మాట కాని దాని తరువాత దురదృష్టవశాత్తు కొన్ని అంశాలపైన అయితేనేం, లేకపోతే దేశంమొత్తంపైన ఒక ఎట్మాస్ఫియర్ అయితేనేం కొంచెం వయొలెంటు రూపం దాల్చింది ఏ సమస్యను కూడా చిన్న సమస్యను పెద్ద సమస్యగా యీ విధముగా బజారులోకి ఈడ్చే పద్ధతిలో రావడం, యిది నిజంగా దేశానికి దుఃఖకరమైన విషయం. దీనిలో మన అందరి బాధ్యత, రాజకీయ పక్షాల యొక్క బాధ్యత చాలా హెచ్చుగా ఉందని మనవిచేస్తున్నాను. ఇటువంటివి వచ్చినప్పుడు యిటువంటివి యింతవరకు దేశానికి ప్రమాదకరం కాకుండా మన పీస్ అండ్ ట్రాంక్విలిటీకి భంగం లేకుండా మనం చేసుకోవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వపార్టీ, యే సంస్థ అయినా సరే యితర పార్టీలు

ద్రోహం చేయాలి, సహాయంచేయాలి కాని అధ్యక్షా! అనేకచోట్ల చూస్తున్నాం. దీనికి మొదట చెప్పినట్లు, తాత్కాలికంగా ఆవేశాలకు లోనై దూరదృష్టిలేకనో, దీనివల్ల స్వప్రయోజనం మిన్ను విరిగి పైన పడుతుంది అనే భావంతో అంతా యేదో వచ్చివచ్చుతుందని ఆశతో చూస్తూండడం దురదృష్టకరం ఇది కాదనడానికి వీలులేదు ప్రతి చిన్న విషయంలో కూడా రాజకీయ పార్టీలు కొన్ని జోక్యం చేసుకోవడం మరి విచారకరం. ఏమయినా నిజమే స్టూడెంట్సు కావచ్చు, లేబరు కావచ్చు, న్యాయంగానే వారి మనస్సులో యేదో బాధపడుతూ ఉండవచ్చు కాదని అనను. బాధపడవచ్చును. సముదాయించుకుని చెప్పుకోవడం, రావలసిన మార్పులకు ప్రయత్నం చేయడం అది ప్రజాస్వామిక జీవితానికి సబబు అయిన మాటకాని యింకొక విధముగా కాదు అందుకని నేను యిందులో యెక్కువ చర్చకుపోను. లేకపోతే ఒకరిపైన అభాండాలు వేయాలనిగాని కాదు ఎవరైనా అందరికి తెలుసును ఒకరుచేస్తే యింకొకరు తక్కువ యేమీలేదు. చేయదలచుకున్నట్టే మనస్తత్వంలో చేసే పద్ధతిలో కొంతవరకు వేరే ఉంది. దీనిని మనం చాలా జాగ్రత్తగా ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో అధ్యక్షా, పార్వతీపురం కానీయండి. యింకొకచోట కానీయండి. మనం ఆ సమస్యలను పరిష్కరించేటటువంటి పద్ధతిలో ఆలోచించాలి తప్ప కేవలం రెచ్చగొట్టి యేదో లా అండ్ ఆర్డర్ స్పాయిల్ చేసి విపరీతమైన పరిస్థితులకు దారి తీసే దానివల్ల యేదో ప్రయోజనాలు వస్తాయంటే అంత సులభంగా యీ దేశంలో రావు అనే అభిప్రాయం నాకు కలిగింది. 1957 వ సంవత్సరం నుంచి, 1956లో రాష్ట్రం యేర్పడిన నాటినుంచి కాస్తో కూస్తో యెంత డబ్బు ఉన్నప్పటికి మనం యేదయినా యిరిగేషను పైన, ఎలక్ట్రిసిటిపైన యింకొక కార్యక్రమంపైన ఖర్చుపెట్టాలనే దృక్పథంతో పోతున్నాం కాని పోలీసు శాఖకు యే మాత్రం యింతవరకు పెంచలేదు 1957 లో యేమి ఉందో అరశాతం తగ్గిందో అరశాతం వచ్చిందోగాని చాలవరకు యేమాత్రం పెంపుదల చేసుకోలేదు. కాని పట్టణాలు పెరుగుతున్నాయి మరి అక్కడక్కడ కొన్ని పాకెట్సులో అశాంత పరిస్థితులు యేర్పడ్డాయని మనస్సులో దృష్టిలో పెట్టుకొని పోలీసుశాఖను కట్టుదిట్టం చేసుకొనే యేర్పాటు చేయవలసిన అవసరం ఉంది దీనిని మరి ప్రభుత్వం సంకల్పించినటువంటి విషయం యేమి ఉన్నప్పటికి నేను వినయపూర్వకంగా మనవిచేసేది యీ రాష్ట్రంలో అశాంత పరిస్థితులను అరికట్టే యే సమస్యలైనప్పటికి మనం చర్చించుకుని సాధ్యమైనంతవరకు దానికి పరిష్కార మార్గం మనం కనుక్కొని ఆ విధముగా మనం పోవలసినదే తప్ప యిటువంటి పద్ధతిలో కనుక చేసేటటువంటిది ఉంటే లేనిపోని యిబ్బందులకు రాష్ట్రం గురిఅవుతుంది. ఇది కాకూడదని నా కోరిక, నా ఆశ, నా మనవి కూడా అందరికి. ఆ మాదిరిగా చేసుకొని పోయినప్పుడు యేదయినా తాత్కాలికంగా యిబ్బందిలోంచి బయటపడగలం. ఇంకా రాష్ట్రం పురోగమించడానికి అవకాశాలుగలవని అందుకు మనం యావత్శక్తిని, యుక్తిని, అందరి బలాన్ని సమీకరించి తోడ్పడవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను

Sri K Govinda Rao —On a point of personal explanation, Sir

Mr. Speaker —When demands are moved, you can speak I am not going to allow any discussion or to put any question He has completed his reply

Sri K Govinda Rao — Sir, on a point of personal explanation In the matter of selection to such a important post as that of the Chief Secretary, what I meant was that if we were to choose between honesty and efficiency, we have to choose the former That is all that I meant, and I hope the Chief Minister will agree with it

## ANNOUNCEMENT

*re* CHANGE IN THE ORDER OF BUSINESS

Mr Speaker — I am to announce to the House that voting on the following two Demands will be taken up on 22-3-1968 instead of on 2-3-1968 as originally announced

1 Demand No XXX Irrigation

2 Demand No XXXII Public Works

I am also to announce that the voting on Demand No XXVI Labour and Employment will be taken up on 2-3-1968 instead of on 22-3-1968 as originally announced

The House is adjourned to meet at 3-00 p m on Tuesday, the 27th February, 1968

(The House then adjourned till three of the clock on Tuesday, the 27th February 68 )